ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

గురువారము, మార్చి 27, 2008

**12** వ శా. స. XIII స. వాల్యూం -- **VI** నంబరు -- **1**

శక సంవత్సరము - **1930,** చైత్రం - **7**

**THURSDAY, THE 27TH MARCH, 2008**

**12 L.A. XIII S. VOL-- VI No. - 1**

**7 - Chaitra, 1930 - S.E.**

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - **500 004.**


**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| ఉప సభాపతి | ః | డా. (శ్రీమతి) జి. కుతూహలమ్మ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ గురునాధ రెడ్డి |
| | | శ్రీ బి. వేదవ్యాస్ |
| | | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| | | శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి |
| | | శ్రీ డి.నరేంద్రకుమార్ |
| | | శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | ః | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| ప్రత్యేక కార్యదర్శి | ః | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | ః | శ్రీ ఎన్. అంజయ్య |
| | | శ్రీ డి.శివరావు |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ ఎం. పాండురంగాచార్య |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ కె.ఎ.నర్సింహరాజు |
| | | శ్రీ డి. నర్సింహులు |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ పి. సత్యనారాయణ |
| | | శ్రీ కె. సుభాష్ చంద్రబోసు |
| | | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రామిరెడ్డి |
| | | శ్రీ ఎస్. జయరాం |
| | | శ్రీ కె. జగన్నాధరావు |
| | | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీమతి ఎ.సాయిలక్ష్మి |
| | | శ్రీమతి ఎస్.ఎ.జ్యోతి |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| | | శ్రీ జి.ఎల్. నర్సింహారావు |
| | | శ్రీమతి వి.ప్రభ |
| | | శ్రీమతి వై. వెంకటరమణమ్మ |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీమతి టి. సుశీల |

-------------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)
(పదమూడవ సమావేశము : ముప్పది ఒకటవరోజు)
గురు వారము, మార్చి 27, 2008
సభ ఉ. గం. 8.30 లకు ప్రారంభమైనది
( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

# విషయ సూచిక


1. సభా కార్యక్రమము

 వాయిదా తీర్మానముల గురించి

2. ప్రకటన

 (కమిటీ హాలు నెం.1 దగ్గర బాల్య వివాహాలను గురించి యునైటెడ్ నేషన్స్ వారు ఏర్పాటు చేయు ఎగ్జిబిషన్ గురించి)

3. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

4. నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు(అనుబంధము-1)

5. కమిటీ నివేదికల సమర్పణ

6. సభా సమక్షములో ఉంచిన పత్రములు

7. ప్రకటన

 1. ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిలలో 25-3-08 నాడు పాసైన బిల్స్ గురించి

 2. 27-3-09 తేదీ నాడు రవీంద్ర భారతిలో జరుగు సాంస్కృతిక కార్యక్రమాలను గురించి

8. 2008-09 సంవత్సరానికి ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థనపై

 18వ మరియు ఆఖరి రోజు ఓటింగు

| | | | |
|---|---|---|---|
| అభ్యర్థన నెం. 1 | (1) | – | రాష్ట్ర శాసన మండలి |
| అభ్యర్థన నెం. IX | (9) | – | ద్రవ్య పాలన, ప్రణాళిక, సర్వేలు, గణాంకాలు |
| అభ్యర్థన నెం. II | (2) | – | గవర్నరు, మంత్రి మండలి |
| అభ్యర్థన నెం. IV | (4) | – | సాధారణ పరిపాలన, ఎన్నికలు |
| అభ్యర్థన నెం. III | (3) | – | న్యాయ పాలన |
| అభ్యర్థన నెం. XIX | (19) | – | సమాచార, పౌర సంబంధాలు |

 (ప్రతిపాదించబడినవి) (అనుబంధము-2)

9. జీరో అవర్

10. ప్రభుత్వ తీర్మానము

 1999, పట్టణ భూ (గరిష్ఠ పరిమితి మరియు క్రమబద్ధ) రద్దు చట్టాన్ని గురించి

 (ఆమోదించబడినది)

11. 2008-09 సంవత్సరానికి ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెటు) పై- చర్చ

| | | | |
|---|---|---|---|
| అభ్యర్థన నెం. XI | (11) | – | రోడ్లు, భవనాలు, ఓడరేవులు |
| అభ్యర్థన నెం. XXXIII | (33) | – | భారీ, మధ్యతరహా నీటి పారుదల |
| అభ్యర్థన నెం. XXXIV | (34) | – | చిన్నతరహా నీటి పారుదల |
| అభ్యర్థన నెం. XXXV | (35) | – | ఇంధనం |
| అభ్యర్థన నెం. XXVII | (27) | – | వ్యవసాయం |
| అభ్యర్థన నెం. XXVIII | (28) | – | పశు సంవర్ధనం, మత్స్యాగారం |
| అభ్యర్థన నెం. XXX | (30) | – | సహకారం |
| అభ్యర్థన నెం. XXXVIII | (38) | – | పౌరసరఫరాల నిర్వహణ |
| అభ్యర్థన నెం. XII | (12) | – | పాఠశాల విద్య |

| | | | |
|---|---|---|---|
| అభ్యర్థన నెం. **XIII** | **(13)** | – | ఉన్నత విద్య |
| అభ్యర్థన నెం. **XIV** | **(14)** | – | సాంకేతిక విద్య |
| అభ్యర్థన నెం. **XV** | **(15)** | – | క్రీడలు, యువజన సేవలు |
| అభ్యర్థన నెం. **XVI** | **(16)** | – | వైద్యం, ఆరోగ్యం |
| అభ్యర్థన నెం. **XVII** | **(17)** | – | పురపాలక, పట్టణాభివృద్ధి |
| అభ్యర్థన నెం. **XXXI** | **(31)** | – | పంచాయితీరాజ్ |
| అభ్యర్థన నెం. **XXXII** | **(32)** | – | గ్రామీణాభివృద్ధి |
| అభ్యర్థన నెం. **V** | **(5)** | – | రెవిన్యూ, రిజిస్ట్రేషను, సహాయం |
| అభ్యర్థన నెం. **VI** | **(6)** | – | ఆబ్కారీ పాలన |
| అభ్యర్థన నెం. **VII** | **(7)** | – | వాణిజ్య పన్నుల నిర్వహణ |
| అభ్యర్థన నెం. **VIII** | **(8)** | – | రవాణా నిర్వహణ |
| అభ్యర్థన నెం. **X** | **(10)** | – | హోం పాలన |
| అభ్యర్థన నెం. **XX** | **(20 )** | – | కార్మిక, ఉపాధి కల్పన |
| అభ్యర్థన నెం. **XXVI** | **(26)** | – | దేవాదాయ సంస్థల నిర్వహణ |
| అభ్యర్థన నెం. **XXIX** | **(29)** | – | అడవులు, శాస్త్ర, సాంకేతిక విజ్ఞానం, పర్యావరణం |
| అభ్యర్థన నెం. **XXXVI** | **(36)** | – | పరిశ్రమలు, వాణిజ్యం |
| అభ్యర్థన నెం. **XXXVII** | **(37)** | – | పర్యాటక, కళలు, సంస్కృతి |
| అభ్యర్థన నెం. **XXXIX** | **(39)** | – | ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, కమ్యూనికేషన్లు |
| అభ్యర్థన నెం. **XL** | **(40)** | – | ప్రభుత్వరంగ సంస్థలు |
| అభ్యర్థన నెం. **1** | **(1)** | – | రాష్ట్ర శాసన మండలి |
| అభ్యర్థన నెం. **IX** | **(9)** | – | ద్రవ్య పాలన, ప్రణాళిక, సర్వేలు, గణాంకాలు |
| అభ్యర్థన నెం. **II** | **(2)** | – | గవర్నరు, మంత్రి మండలి |
| అభ్యర్థన నెం. **IV** | **(4)** | – | సాధారణ పరిపాలన, ఎన్నికలు |
| అభ్యర్థన నెం. **III** | **(3)** | – | న్యాయ పాలన |
| అభ్యర్థన నెం. **XIX** | **(19)** | – | సమాచార, పౌర సంబంధాలు |

(ఆమోదించబడినవి)(అనుబంధము-3)

**12. 2007-2008** సంవత్సరానికి వ్యయ అనుబంధ అంచనాలు

----------

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల గురించి

MR SPEAKER: Adjournment motions have been received today. The first adjournment motion given notice of by Smt Padala Aruna Garu and others regarding alleged collection from liquor companies leading to huge corruption and non-implementation of prohibition in the State is disallowed.

The second adjournment motion given notice of by Sri Nomula Narsimhaiah Garu and others regarding the alleged lathi charge by the police on poor people who are peacefully agitating before the District Collectorates for allocation of budget to the SCs and Ts as per the nodal agency sub-plan is disallowed.

The third adjournment motion given notice of by Sri Chada Venkat Reddy Garu and others regarding sanctioning of pattas to all the eligible poor people who occupied lands during 'Bhu Poratam' and to withdraw all the illegal cases unconditionally on the leaders and to release a white paper on the surplus lands is disallowed.

The fourth adjournment motion given notice of by Sri G. Kishan Reddy Garu regarding the alleged non payment of compensation to private persons from whom lands have been acquired for construction of projects, various industries and SEZs and non-implementation of special package announced by the Government and also non-providing of rehabilitation facilities to the people who lost their lands under the projects is disallowed.

The fifth adjournment motion given notice of by Sri Komireddi Ramulu Garu regarding the need to increase the wages of Beedi workers and to sanction houses and scholarships to their children is disallowed.

The sixth and last adjournment motion given notice of by Sri Gummadi Narsaiah Garu regarding transferring of un-reserved lands which are cultivated by the Girijans for Singareni open cast mines instead of allotted Government forest lands in Khammam, Karimnagar, Adilabad and Warangal Districts and also Bhuttaigudem area in West Godavari Distict causing very injustice to the ryots is also is disallowed.

Before we go further, let me have an announcement.

## ప్రకటన

## (కమిటీ హాలు నెం.1 దగ్గర బాల్య వివాహాలను గురించి యునైటెడ్ నేషన్స్ వారు ఏర్పాటు చేయు ఎగ్జిబిషన్ గురించి)

I am to announce to the House that as part of the Knowledge Partnership with A.P. Legislature, the United Nations is organizing exhibition on 'Child Marriages' near Committee Hall No.1 of A.P. Legislative Assembly at 11.30 A.M. today i.e. 27th March, 2008 during tea break and the Hon'ble Speaker, A.P. Legisltive Assembly will be inaugurating the said exhibition. It will be followed by short film on child marriages. All the members are required to attend the Exhibition. .యునైటెడ్ నేషన్స్ ఆంధ్రప్రదేశ్ శాసన సభకు ఉన్న పార్థనర్ షిప్ సంబంధం ప్రకారం ఈ చైల్డ్ మ్యారేజెస్ పైన వారు ఒక ఫోటో ఎగ్జిబిషన్‌ను, ఒక ఫిల్మ్‌ను చూపిస్తున్నారు. టీ బ్రేక్‌లో దయచేసి అందరు దానిని అటెండ్ చేయాలని It is the announcement. I have received five adjournment motions of different subjects. You can elaborte on

adjournments అడ్జర్నమెంట్ మోషన్స్‌ను ఒక నిమిషంలో మాట్లాడేది ఏమి వుంటుంది నరిసింహయ్యగారు? మీరు చేయవలసిన పనిని నేను చేశాను. I have mentioned it and I have disallowed it. See again deviation .డివియేషన్స్‌ను నా పరిధిలో ఎంత flexibility వుందో, అంత వరకు లాగాను. beyond that, it is not advisable. Kindly understand, I can stretch to a limit and I cannot go beyond that. There is no unanimity and they are all different adjournment motions. You can avail the opportunities. There is no need for a statement because of the fact, tomorrow, we have appropriation bill. Appropriation bill is wide ranging. Every policy of the Government, if you want, you can scrutinize it.

డా. నాగం జనార్ధనరెడ్డి (నాగర్ కర్నూల్): ఒక స్టేట్‌మెంట్ ఇవ్వమనండీ.

(అంతరాయం)

శ్రీ నోముల నర్సింహయ్య (నక్రెకల్) : పెద్దలు రోశయ్య గారిని ఒక స్టేట్‌మెంట్ ఇవ్వమనండి.

మిస్టర్ స్పీకర్: మీకు పూర్తిగా ఈ రోజు, రేపు కావాల్సిన అంశాలు చర్చించడానికి అవకాశం వుంది. ఈ రోజు డిమాండ్స్ చాలా వున్నాయి. రేపు అయితే అప్రాపియేషన్ కూడా మీకు వుంది. అప్రాపియేషన్ బిల్లు Absolutely it is appropriate time and procedure in subject, which you deem fit. వెంకటరెడ్డిగారు, జనార్ధన్‌రెడ్డి గారు, నర్సింహయ్యగారు నేను మీరు యిచ్చిన అడ్జర్నమెంట్ మోషన్‌కు వెళ్లడం లేదు. అది కరెక్టా అది కాదా అని I am not questioning you. I am only trying to facilitate its discussion through a proper channel, which is appropriation bill. దాంట్లో మీకు మాట్లాడానికి You have a scope. Kindly avail that opportunity. ఈ రోజు కూడా చూడండి We have very big agenda today also. Kindly cooperate. Nodal agencies, lands etc are policy issues, which can be definitely taken up in appropriation bill. Kindly cooperate.

(interruption from Smt Padala Aruna and TDP Members)

Madam Aruna Garu, on the demands, you can speak..... No, it is not allowed like this. It is not good. Kindly understand. You have not denied the opportunity. You have all the available opportunity listed in the agenda.

Ultimately the purpose This is only my anxiety. Tomorrow's appropriation is all yours. Only two days have left. Last 2 days, you leave it to Speaker, I will see that all these issues come-up. If you do not cooperate, then there is nothing I can do.

(అంతరాయం)

అరుణా మేడమ్ మీకు తెలుసు. ఈ రోజు డిమాండ్స్ వున్నాయి. మీరు ఇచ్చిన నోటీస్ ఏదైతే వుందో,దానిని ఈ రోజు మాట్లాడాలంటే మీరు డిమాండ్స్‌లో మాట్లాడండి.

(అంతరాయం)

నర్సింహయ్య గారు నాప్రయత్నం అంతా మీలో ఐక్యత తీసుకొని రావడానికి, ఇంకా ఈ రోజు లేదు కదా, అది, 5 డిఫరెంట్ అడ్జర్నమెంట్ మోషన్స్ వున్నాయి. అవి మాట్లాడే అవకాశాలు మీకు వున్నాయి. ఈ రోజు గాని, రేపు గాని So you are not denied the opportunity. You have all the available opportunities

listed in the agenda. ఎజెండాలోని అవకాశాలు మీరు ఉపయోగించుకుంటే, అనేక అంశాలు మీరు టేకప్ చేయవచ్చు. ultimately మీరు ఒక నిమిషం, రెండు నిమిషాలు మాట్లాడితే, ఇది అయ్యేది కాదు కదా, మీ ఉద్దేశం, దానిపై మీరు వివరంగా మాట్లాడాలి. దానిపై ప్రభుత్వ సమాధానం రావాలి. అయితేనే మీరు ఇచ్చినటువంటి అడ్జర్నమెంట్ మోషన్స్‌కు న్యాయం జరుగుతుంది. అది ఏదో మాట్లాడి, మేము రికార్డుకు వెళుతామనేది, అది మీ purpose కూడా serve కాదు. But that is only my anxiety., unfortunately things are not going that way. ఇప్పుడు మీరు ప్రభుత్వాన్ని స్పందింపచేయడానికి మీకు అవకాశం వుంది. ఈ రోజు డిమాండ్స్, రేపు అడ్జర్నమెంట్ మోషన్స్. మీరు చివరి రెండు రోజులు స్పీకర్‌కు వదిలేయండి. I will see that all these issues come up మీరు సహకరించండి. మీరు ఏవేవి అడుగుతారో, దానిని కరెక్టుగా స్ట్రక్చర్ చేసి రూల్స్ ప్రకారం మీకు అవకాశం కల్పిస్తాను. I am not blaming anybody for that. You leave it to me.

ఉ.8.40

మీరు పూర్తిగా చెయిర్‌పై వదిలేస్తే అన్ని అవకాశాలు వస్తాయి. మీరు నా చేతికి అజెండా ఇచ్చారు. దానిని పూర్తి చేసే బాధ్యత నాపై వదిలేయండి. నాతో సహకరించండి. Every thing will be spoken. Every subject will be given an opportunity. Otherwise it is 10 'O clock. We have to close. Kindly cooperate. You see, I cannot go beyond certain limits.

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి, సీపీఐ, సీపీఐ (ఎమ్) పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

**( మద్య నిషేధంపై విధానం ప్రకటించండి మహిళలకు ఇచ్చిన మాట నిలపండి " " మద్య నిషేధం హామీ మరచారు మద్యం బెల్టు షాపులను పెంచారు" "మద్యం పెంపొందించారు మహిళలను వంచించారు" "త్రాగేందుకు మంచి నీరు కరువు గ్రామాల్లో మద్యానికి లేదు సెలవు " " రేషన్ షాపులు లేవు కానీ మద్యం షాపులు ఎక్కువగా ఉన్నాయి" అనే ప్లకార్డులను తెలుగుదేశం సభ్యులు ప్రదర్శించారు.)**

ఈ రోజు ప్రశ్నోత్తరాలలో చాలా ముఖ్యమైనవి ఉన్నాయి. మీరు సహకరిస్తే ప్రశ్నలన్నీ పూర్తి చేయగలుగుతాం. We have lost almost 15 minutes. Kindly cooperate now. That's enough.

( తిరిగి తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి, సీపీఐ, సీపీఐ (ఎమ్) పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

మీరు ఒక్కొక్క నిముషం మాట్లాడతామంటున్నారు కదా, జీరో అవర్‌లో మాట్లాడండి. You cannot expect the House just to take note of it and then, you want the Government to react. The Government cannot react. మీరు అడిగే అంశాలకు ఒక్క నిముషంలో చర్చలు జరిగి న్యాయం జరగదు. మీరు మీ ఆవేదనను ఈ విధంగా వ్యక్తం చేశారని అడ్జర్న్‌మెంట్ మోషన్ చదివి వినిపించాను. దానిని చదివి వినపించడానికి ఏ విధమైన అవకాశాలు ఉన్నాయో మీకు చెప్పాను. ఈ రోజే మీరు మాట్లాడడానికి అవకాశం ఉంది.

(తిరిగి తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి, సీపీఐ, సీపీఐ (ఎమ్) పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

నోముల నర్సింహయ్య గారూ, మీరు నిన్న మాట్లాడుతూ సభలో మీకు న్యాయం జరుగుతుందని చెప్పారు. He is happy. Whatever he is raising, there is some kind of response. He has gone on record. వారి ఆవేదనను నేను డిస్ప్యూట్ చేయడం లేదు. ఈ రోజే డిమాండ్స్ ఉంటాయి. దానిలో మీరు మాట్లాడండి. మీరు ఈ రోజు మాట్లాడకపోతే గిలిటెన్ అయిపోతాయి.

శ్రీమతి పడాల అరుణ(గజపతినగరం)ః అధ్యక్షా, మాకు ఒక్క డిమాండ్ కూడా రాలేదు. మీరు మహిళలపై చిన్న చూపు చూపుతున్నారు.

మిస్టర్ స్పీకర్ః నా బ్రేక్‌ఫాస్ట్ అంతా మొదటి పదిహేను నిముషాలలోనే అయిపోయింది. I think, my break-fast is over now. I am ready for lunch.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## రైతులకు ఋణ మాఫీ పథకం

ప్రశ్న నెం. 271 (9403 – పి)

సర్వశ్రీ పి.కేశవ్(ఉరవకొండ), సర్వశ్రీ నాగం జనార్ధన రెడ్డి(నాగర్ కర్నూల్), సర్వశ్రీ డి.నరేంద్రకుమార్(పొన్నూరు), సర్వశ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు(నందిగామ), సర్వశ్రీ కె.హరీశ్వర్ రెడ్డి(పరిగి), సర్వశ్రీ ఇ.దయాకర్ రావు(వర్ధన్నపేట) – గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన రుణ మాఫీ పథకం ద్వారా రాష్ట్రంలో ప్రయోజనం పొందే రైతుల సంఖ్య ఎంత,

ఆ) జిల్లాల వారీగా వివరాలు తెలియజేస్తారా,

ఇ) ఈ పథకాన్ని 31-12-2006 తేదీ వరకు వున్న డిఫాల్టర్లకు మాత్రమే పరిమితం చేసినందున 2007 సంవత్సరంలో రుణాలు తీసుకున్న రైతులకు ప్రయోజనం ఉండదనే విషయం వాస్తవమేనా,

ఈ) రైతులు ఆత్మహత్యలు చేసుకోవడానికి కారణమైన (1) ప్రయివేటు రుణాలను (2) సహకార రుణాలను మాఫీ చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నదా,

ఉ) అయితే, ఆ వివరాలేమిటి?

**వ్యవసాయ శాఖా మంత్రి (శ్రీ ఎస్.రఘువీరారెడ్డి)ః**

అ) సుమారు 77.87 లక్షల మంది రైతులు.

ఆ) బ్యాంకర్లు జిల్లా వారీ వివరాలను మదింపు చేస్తున్నారు.

ఇ) 31-3-2007 తేదీ వరకు పంపిణీ చేసిన, 31-12-2007 తేదీ నాటికి బకాయి ఉన్న, 29-2-2008 తేదీ వరకు తిరిగి చెల్లించని రైతులు ప్రయోజనం పొందారు.

ఈ) 1. లేదండీ.

2. 31-3-2007 తేదీ వరకు పంపిణీ చేసిన, 31-12-2007 తేదీ నాటికి బ కాయి వున్న 29-2-2008 వరకు చెల్లించని రుణాలను మాఫీ చేయడమవుతుంది.

ఉ) వర్తించే రైతుల సంఖ్య – సుమారు 37.40 లక్షలు

సుమారుగా మాఫీ అయ్యే మొత్తం – రూ.5027.44 కోట్లు

శ్రీ పి.కేశవ్‌ః అధ్యక్షా, రైతుల రుణాలు చాలా ప్రధానమైన అంశం. దీని మీద ప్రభుత్వానికి మరికొంత స్పష్టత వస్తుందనే ఆలోచనతో ఈ ప్రశ్నను వేశాము. అయితే పత్రికలలో ఏమి చదువుతున్నాం? చిదంబరంగారు బడ్జెట్ స్పీచ్‌లో రెండు ముక్కలే సమాధానంగా చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేస్తు న్నారు. ఒకవైపు బ్యాంకర్లు జిల్లాల వారీగా రుణాల మదింపు చేస్తున్నారని చెపుతున్నారు. మరొకవైపు దాదాపు 77 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరుతుందని అంటున్నారు. ఒకవైపు మదింపు కార్యక్రమం కొనసాగుతూ ఉండగానే, 77 లక్షల మంది రైతులు అనే అంచనాలు ప్రభుత్వానికి ఎక్కడి నుండి వచ్చాయి? ఆ వివరాలను జిల్లాల వారీగా మేము అడిగితే వాటిని సభలో ప్రవేశపెట్టే ప్రయత్నం మంత్రిగారు చేసినట్లు కనిపించడం లేదు. తెలుగుదేశం పార్టీ రుణాల అంశాన్ని చాలా ప్రధానంగా ఎంచుకున్నది. ఎందుకంటే, రైతాంగం పడుతున్న కష్టాలకు మూలం రుణాలని మనకందరికీ తెలుసు. అందులో ప్రైవేటు రుణాలు 73 శాతం ఉంటున్నాయి. ప్రభుత్వ రుణాలు 27 శాతం మాత్రమే ఉంటున్నాయి. ఈ 27 శాతం రుణాలను పొందిన వారిలో కేవలం పది శాతం మాత్రమే చిన్న, సన్నకారు రైతులు ఉన్నారు.

గతంలో తెలుగుదేశం పార్టీ కేంద్రప్రభుత్వంపై రుణాలన్నింటినీ మాఫీ చేయాలని పెద్ద ఎత్తున వత్తిడి తీసుకువచ్చింది. కేంద్రప్రభుత్వం బడ్జెట్‌లో దానికి సంబంధించి ఎటువంటి కేటాయింపులు లేవు. రాష్ట్రప్రభుత్వం అలాంటి ప్రయత్నం చే స్తోందా అంటే లేదని వారు స్పష్టంగా చెప్పారు. అలా చెపుతూనే మంత్రిగారు స్వీట్స్ పంచుకొని, డాన్సులు చేసుకున్నారు. దానికి వారు ఏమి సమాధానం చెపుతారు? ప్రధానంగా రైతు రుణాలను ఎంచుకొనడం కోసం మీరు కేంద్రప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించినప్పుడు తేది. 31.03.2007 అని మీరు పెట్టారు. జూన్,జూలై నెలలో మాత్రమే రైతులు రుణాలు తీసుకుంటారు. ఈ తేదీని మోసపూరితమైన విధానంతో పెట్టారని మేము స్పష్టంగా చెపుతున్నాము. ఈ రోజుల్లో బ్యాంకుల్లో రుణాలు ఎలా మాఫీ అవుతున్నాయంటే, 2007 సంవత్సరంలో బ్యాంకుల రుణాలను ఎంక్వైరీ చేస్తే, ఇండస్ట్రియలిస్ట్స్‌కి 2006-07 సంవత్సరంలోనే 26,000 కోట్ల రూపాయలను రద్దు చేశారు. బ్యాంకులకు దేశం మొత్తం మీద కలిపి గత 20 సంవత్సరాల తర్వాత రద్దు చేస్తున్నది రు.60,000 కోట్లు మాత్రమే. రుణాల మాఫీకి ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు ఏమైనా చేస్తున్నారా అని రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. ఇన్‌పుట్ సబ్సిడీ అని పత్రికలలో ఇస్తున్నారు. వాటిని మీరు ప్రతిపాదిస్తున్నారా? ఈ ప్రతపాదనలు రుణాలు కట్టని వారికి అంటున్నారు. రుణాలు కట్టిన వారికి కూడా రుణాల మాఫీ ఇవ్వవలసి ఉంది. దానికి ప్రభుత్వం వద్ద ఏమైనా ప్రత్యామ్నాయ ఆలోచనలు ఉన్నాయా అని నేను అడుగుతున్నాను.

శ్రీ డి.నరేంద్రకుమార్‌ః అధ్యక్షా, మంత్రిగారు రుణాల మాఫీ పథకం సుమారు 77 లక్షల మందికి వర్తిస్తుందని చెపుతున్నారు. కేంద్రప్రభుత్వం యొక్క మార్గదర్శక సూత్రాలు సభలో ఎందుకు పెట్టలేదు. కేంద్రప్రభుత్వం నుండి మీకు ఆదేశాలు ఉన్నాయా, లేదా? ఉంటే ఏ గైడ్‌లైన్స్‌ని కేంద్రప్రభుత్వం నిర్దేశించింది? ఆ గైడ్‌లైన్స్‌ను మీరు వివిధ శాఖలకు పంపించారా? పంపిస్తే వారి వద్ద ఉన్న సమాచారం ఏమిటి? మంత్రిగారు చాలా తెలివైన వారు. ఒక వైపేమో 77 లక్షల మంది రైతులకు వర్తింపచేస్తున్నాం అంటున్నారు. మరొకవైపు జిల్లాలలో మదింపు చేస్తున్నామని చెపుతున్నారు. మీరు 77 లక్షల మందిని ఏవిధంగా అంచనా వేశారో సభ ముందు పెట్టాలి. ఆ వివరాలను సభ ముందు పెట్టకపోవడానికి కారణాలు ఏమిటి? సహకార రంగంలో 37 లక్షల మందికి రుణాల మాఫీ వర్తింపచేస్తామని మంత్రిగారు చెప్పారు. సహకార రంగంలోనే రు.5,00,000 కోట్లు రుణాల మాఫీ అవుతున్నాయని చెపుతున్నారు. సహకార రంగంలో ఎన్ని రుణాలను ఇస్తున్నారో చెప్పమని మంత్రిగారిని కోరుతున్నాను. నా దగ్గర ఉన్న సమాచారం మేరకు రు.8,000 కోట్లకు మించి

సహకార రుణాలు రాష్ట్రంలో ఇవ్వడం లేదు.   సహకార బ్యాంకు ఛైర్మన్ ప్రభుత్వానికి ఈ మధ్యనే ఒక రిప్రజెంటేషన్ ఇచ్చారు.  ఈ రుణాల మాఫీ 50 శాతం మంది రైతులకే వర్తిస్తోంది.

**ఉ.8.50**

రూ.3400 కోట్ల మేరకు ఇంకా లబ్ది పొందవలసిన వారు ఉన్నారు. కేంద్ర ప్రభుత్వం ఏదయితే చెప్పినట్లుగా సక్రమంగా ఋణాలు కట్టని చిన్న, సన్నకారు రైతులు ఎవరయితే ఉన్నారో, వారు చెల్లించవలసినవే రూ.3400 కోట్లు ఉన్నాయి, ఆ యొక్క ఋణాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి మీ సహకార బ్యాంకు ఛైర్మన్ రిప్రజెంటేషన్ ఇచ్చిన మాట వాస్తవం కాదా?   ఆయన రూ.3400 కోట్లు రావడం లేదని ఇస్తే, మీరు ఇక్కడ 5 వేల కోట్లు చూపిస్తే, ఏ విధంగా ఇది వాస్తవమని నేను మంత్రిగారిని అడుగుతున్నాను.

నేను ఒక్కటే చెపుతున్నాను.  ప్రభుత్వం కేవలం అంకెల గారడీ చేస్తోంది.  నేను రాష్ట్ర ప్రభుత్వాన్ని స్పష్టంగా అడుగుతున్నాను. కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చిన మార్గదర్శక సూత్రాల్ని ఇక్కడ పెట్టండి.  వారు ఇచ్చిన ఆదేశాలేమిటి?  మీరు బ్యాంకులకు ఎటువంటి ఆదేశాలిచ్చారు? ఆ వివరాలు ఇక్కడ పెట్టకుండా, మేమేదో బ్రహ్మాండంగా 77 లక్షలు మంది రైతులకు ఇన్ని వేల కోట్లు అని......

(మైక్ కట్ చేయబడింది)

MR.SPEAKER: You have raised supplementary questions.  Let him reply.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు మాట్లాడుతూ ఋణాల మాఫీకి సంబంధించి గైడ్‌లైన్స్ ఏమున్నాయి అని అడిగారు. ఇంకా భారత ప్రభుత్వం నుండి గైడ్‌లైన్స్ రావలసి ఉంది...

(సిగ్గుచేటు అంటూ తెలుగుదేశం పార్టీకి చెందిన సభ్యులు అన్నారు)

ఇంకా బ్యాంకులకు గాని, లేకపోతే రాష్ట్ర ప్రభుత్వానికి గాని కేంద్ర ప్రభుత్వం నుండి గైడ్‌లైన్స్ అందవలసి ఉంది. ఇంత వరకు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి తమ బడ్జెట్ ప్రసంగంలో ఎవరెవరికి వర్తిస్తుంది అని సూచించారో , దాన్ని ఆధారంగా చేసుకుని మన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సంఘం (SLBC) ఇచ్చిన వివరాలను సభ ముందు ఉంచాను. అయితే ఇవి యాక్యురేట్ అని కూడా నేను చెప్పడం లేదు. కొంత ప్లస్ కావొచ్చు, కొంత మైనస్ కావొచ్చు.  సమాధానంలో కూడా చాల క్లియర్‌గా చెప్పాను. These are only appropriate figures--may be the number of farmers or may be the amounts-- అప్రాక్స్‌మేట్ అని మాత్రమే చెప్పడం జరిగింది అధ్యక్షా.  అధ్యక్షా, మన రాష్ట్రంలో 1 కోటి 20 లక్షల 44 వేల రైతు కుటుంబాలున్నాయి.  అందులో అప్పు పొందిన వారి సంఖ్య చూసినట్లయితే, 1 కోటి 15 లక్షల 32 వేల బ్యాంక్ అకౌంట్స్ ఉన్నాయి.  అంటే క్రెడిట్ లోన్స్, టర్మ్ లోన్స్, allied activities కి సంబంధించినవి అన్నీ కలుపుకుంటే అంటే కోటి 20 లక్షల రైతు కుటుంబాలుంటే, 1 కోటి 15 లక్షల అకౌంట్స్ ఉన్నాయి.  అందులో అగ్రికల్చరల్ లోన్ అకౌంట్స్, క్రెడిట్ అకౌంట్స్ కూడా చేరి ఉన్నాయి.  అంటే వీటిలో ఒకే రైతు రెండు, మూడు కూడా పొందిన వారు ఉండొచ్చు. ఆ విధంగా వివరాలన్నీ ఉన్నాయి.  అందులో మనం ఒకసారి చూసినట్లయితే, స్మాల్ అండ్ మార్జినల్ రైతులు అంటే 5 ఎకరాల లోపు ఉన్న రైతుల సంఖ్య 83.4 శాతం ఉంటే, పెద్ద రైతులేమో 16.6 శాతం ఉన్నారు.  భారత ప్రభుత్వం ఒక చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నదని మనం ఒప్పుకోక తప్పదు.  60 వేల కోట్ల రూ.ల విలువ గల

ఋణాల్ని మాఫీ చేసింది. అంతా, ఇంతా కాదు. రైతుల అప్పుల్ని మాఫీ చేయడమో, లేకపోతే వారి భారాన్ని తగ్గించడమో ఒక పెద్ద ప్రయత్నం. రైతు ఎంత నిజాయితీపరుడంటే, ఏదైనా ఒక చిన్న సహాయం చేస్తే, వాళ్లకు కృతజ్ఞతలు చెప్పడం, సహాయం చేసిన వారిని గుర్తుంచుకోవడం రైతుల్లో ఉంటే సహజ గుణం. 60 వేల కోట్ల రూ.లు . We are happy about that. Yes.

శ్రీ పి. కేశవ్ : రాష్ట్రం గురించి చెప్పండి....

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : కేంద్ర ప్రభుత్వం రు.60 వేల కోట్లు అని అనౌన్స్ చేస్తే, మన రాష్ట్రానికి సంబంధించి దాదాపు 77 లక్షల మంది రైతులకు ఈ రోజు 12 వేల కోట్ల రూపాయల...

(అధికారపక్షం నుండి హర్షాతిరేకం)

12 వేల కోట్ల రూ.ల పైబడి ఈ రోజు మాఫీ చేయడం జరిగింది. అందులో స్మాల్ అండ్ మార్జినల్ రైతులు పొందేది రూ.11,961 కోట్లు అనుకుంటున్నాము. పెద్ద రైతులకు దాదాపు రూ. 600 కోట్లు అనుకుంటున్నాము. అవన్నీ ఈవేళ మాఫీ అయ్యే అవకాశం ఉంది. ఒకటి మనం గుర్తుంచుకోవాలి. భారతదేశమంతటా రూ. 60 వేల కోట్లు అయితే, మన రాష్ట్రంలోనే రూ.12 వేల కోట్లు పైబడి వస్తోంది అంటే, అది ఆషామాషీగా మనకు రావడం లేదు. ఈ రాష్ట్ర ప్రభుత్వం చేసిన గొప్ప ప్రయత్నం వల్లే అది వస్తోంది. భారతదేశంలో 12 కోట్ల మంది రైతులుంటే, అప్పు పొందిన వాళ్ల సంఖ్య 4 కోట్లు. అంటే 30-35 శాతానికి మించి లేదు. కాని మన రాష్ట్రంలో ఇందాకే నేను చెప్పాను, 1 కోటి 20 లక్షల మంది రైతు కుటుంబాలుంటే, 1 కోటి 15 లక్షల బ్యాంక్ అకౌంట్స్ ఉన్నాయి. కాని రైతుల్ని తీసుకుంటే, 95 లక్షల మంది రైతులు అప్పులు పొందిన వారు ఈ రాష్ట్రంలో ఉన్నారు. అప్పు పొందని వారు కేవలం 20 లక్షల మంది మిగిలారు. అంటే బ్యాంకుల్లో అప్పులు పొందిన వారి శాతం 80 నుండి 85 శాతం మించి ఉంది. అదొక్కటి. రెండవది, రాజశేఖర్‌రెడ్డిగారు ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆత్మహత్యలు చేసుకున్న రైతుల వివరాల గురించి కేంద్ర ప్రభుత్వానికి పారదర్శకంగా చెప్పారు, అవును ఇదిగో ఇంత మంది రైతులు ఇబ్బందులతో ఆత్మహత్యలు చేసుకున్నారని రికార్డుడ్‌గా చెప్పగలిగారు. ఆ విధంగా మా నిజాయితీ it has paid rich dividends. భారతదేశంలో రైతులు ఎక్కువగా ఆత్మహత్యలు చేసుకుంటున్న జిల్లాలను 32 గుర్తిస్తే, మన రాష్ట్రంలో 16 జిల్లాల్ని గుర్తించడం జరిగింది. నిజంగా ఒక పక్కన అది మనకు అవమానమే. అయితే నిజాల్ని బయట పారదర్శకంగా చెప్పగలిగాం. గత ప్రభుత్వ హయాంలో రైతుల ఆత్మహత్యల గురించి ఎవరైనా మాట్లాడితే, ఆ రోజున వాళ్ల చెవుల్లో సీసం పోసుకున్నారు. అదొక బూతు పదంగా చూశారు...

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అభ్యంతరం మరియు అంతరాయం)

ఆత్మహత్యల లెక్కలు బయటకు రానీయకుండా చేశారు. పోలీసులకు, రైవిన్యూ వాళ్లకు ఇక్కడ నుండి ఆదేశాలు వెళ్లాయి...

(అంతరాయం)

వాటికి ఎఫ్.ఐ.ఆర్. లేకుండా చేశారు. నేను ఎందుకు ఈ మాట అంటున్నాను అంటే ఇంత పెద్ద ఎత్తున అంటే రూ.12 వేల కోట్లు సుమారుగా వస్తున్నాయంటే, ఆ 16 జిల్లాలను ఈ రోజు భారత ప్రభుత్వం ప్రైమ్ మినిస్టర్ ప్యాకేజ్ కింద వడ్డీ మాఫీ చేశారు కాబట్టి, దాదాపు 9 వేల కోట్ల రూ.ల ప్యాకేజ్ వచ్చింది కాబట్టి, 45 లక్షల మంది

రైతులు ఈ రోజు నేరుగా ఈ fold లోకి వచ్చారు అధ్యక్షా. మార్చి, 2007 లోపల అప్పు పొంది ఉండాలి, డిసెంబరు నాటికి dues ఉండాలి.
ఉ .9 .00

ఇవన్నీ ఉండాలని అన్నారు . కానీ ఈనాడు మనకు 77 లక్షలమంది వస్తున్నారు . రోజు ఇంతపెద్దసంఖ్య వచ్చిందంటే , భారతదేశం మొత్తం మీద మనకు దాదాపు అయిదవ వంతు వస్తుందంటే కారణం, దాదాపు 45 లక్షలమంది రైతులు ఈ పరిధిలోకి వస్తున్నారు . ఓవర్‌డ్యూ లేకపోవడం, because their loans were re-scheduled and re-structured--మా ప్రభుత్వంలో రైతులకు నిజాయితీగా మేలు చేకూరుతుందనే విషయం ఈరోజు గుర్తించాలి . గౌరవసభ్యులు ఒకవైపు ఆందోళన చెందుతున్నారు, పాపం భయపడుతున్నారు కూడా . వాళ్లమాదిరిగా నిజాలు కప్పి ఉంచి నిజాలు బయటకు రాకుండా చేసి ఉంటే ఒక్క రూపాయి కూడా వచ్చేది కాదు . ఇది కాక ఇంకా కొన్ని అడుగుతున్నారు . ఒకవైపు వారు చూపిస్తు న్న ఆందోళన, రైతులకు రావడంలేదు, మరొకవైపు మావల్లనే వచ్చింది అంటున్నారు . ఏదో ఒక స్టాండ్‌లో ఉండండి . మీకు ధైర్యం ఉంటే, మీకు క్లారిటి ఉంటే ఏదో ఒకస్టాండ్‌లో ఉండాలి . ఇదంతా మీ వల్లనే వచ్చిందని అంటారా చెప్పండి . లేక మేమ ఫెయిల్యూర్ అంటారా చెప్పండి . ఎందుకు రెండు మాటలు . వాళ్లు రెండు మూడు చెప్పారు . ఈ రోజు స్మాల్ అండ్ మార్జినల్ 5 ఎకరాలకే ఉంది . బావులు, బోర్లు బావులు కాలువల క్రింద ఒకటే ఉంది .. మెట్టప్రాంతాలలో ఒకేరకంగా ఉంది . ఇది ఏ రకంగా చేయాలనేది ఉంది . దీనికి భారతప్రభుతంలో చర్చ జరుగుతున్నది . మా అభిప్రాయాలు కూడా చెప్పాము . దీనిని ఇంకా విస్తరించే అవకాశాలు దయచేసి పరిశీలించండి ఆ 5 ఎకరాలు కాకుండా అని చెప్పాము . మార్చిలోపలు రుణాలు తీసుకునేది రబీకి చెందుతుంది కానీ ఖరీఫ్‌కు చెందదు అనేది అందరికీ తెలిసినదే . ఈ డేట్‌ను కూడా పెంచాలనే ఆలోచన భారతప్రభుత్వంలో జరుగుతోంది . కొన్ని డిఫరెంట్ సంకేతాలు ఉన్నాయి . గోల్డ్‌లోన్ వ్యవసాయం కోసం తీసుకున్న వారిని కూడా ఈ పరిధిలోకి తీసుకురావాలనేది మాకు ఉన్న ఆలోచన . దానికి భారతప్రభుత్వం నుండి not only crop loans, but also all allied loans ఇందులో కవర్ అవుతాయని మాకున్న సమాచారం . Let us wait. We are trying our best to get more from the Government of India. ఈ 77 లక్షల మందికి కాకుండా ఇంకా ఎక్కువమందికి వచ్చే అవకాశం , ఇప్పుడు ఉన్న రు . 12 వేల కోట్లు కాకుండా ఇంకా ఎక్కువ మొత్తం వచ్చే అవకాశం తప్పకుండా పరిశీలన చేద్దాము . ఇంత పెద్దఎత్తున సహాయం చేసినవాళ్లు, ఇంకా కొంచెం ఎక్కువ సహాయం చేస్తారనే ఆశ, విశ్వాసం మాకు భారతప్రభుత్వం మీద ఉంది .

శ్రీ పి . కేశవ్ : స్పీకర్ సర్, తమరిని రెండు అంశాలు నేను అడిగాను . సప్లిమెంటరీకి సమాధానం వచ్చిందా లేదా అని తమరు చెబితే బాగుంటుంది . మేము అడిగిన సప్లిమెంటరీ అయినా మంత్రిగారికి గుర్తుందా, దానికి సమాధానం చెప్పారా లేదా అని చెప్పండి . తరువాత మేము ఆన్సర్ చస్తాము .

MR.SPEAKER: The reason why you have been given opportunity is to enable you to re-iterate what you wanted.

SRI P.KESAV: Sir, responsibility also lies on the Chair to pull up the Minister and get the reply.

MR.SPEAKER: If you have anything specific, please ask.

శ్రీ పి . కేశవ్ ః అంత స్పెసిఫిక్‌గా అడిగినా కూడా మాకు ఆన్సర్ రాకపోతే ఎట్లా సార్ ? మేము ప్రజలతో ఎన్నుకోబడలేదా ?

MR.SPEAKER: Please continue. I am giving you an opportunity.

శ్రీ పి . కేశవ్ ః నేను అడిగినదానికి సమాధానం చెప్పకుండా ఎట్లా సార్?

మిస్టర్ స్పీకర్ ః మీరు అడగండి .

శ్రీ పి . కేశవ్ ః మేము సింపుల్‌గా ఒకటే ప్రశ్న అడిగాము . ఈ కేంద్రప్రభుత్వం ప్రకటించిన రుణాల మాఫీ వలన రైతులకు ఎంతమేరకు లబ్ధి జరుగుతోందో తెలియదు . రాష్ట్రప్రభుతం నుండి అదనంగా మొత్తం రుణాల మాఫీకి ప్రతిపాదనలు పంపిస్తున్నారా అంటే అది వదిలి ఎక్కడికో పోయారు . గతంలో జరిగిన హత్యలు సార్ 9 సంవత్సరాలలో మూడువేల హత్యలు అని చెబుతూ, మూడు వేల కిలోమీటర్లు తిరుగుతూ చెప్పారు . 5 వేల కుటుంబాలు రోడ్డున పడ్డాయి . దానికి మంత్రిగారు ఏమి సమాధానం చెబుతున్నారు . గతంలో ఎఫ్ ఐ ఆర్‌లు నమోదు చేయలేదు . ఎంఆర్‌వోలకు చెప్పారు అంటే మీరు చేతగాని దద్దమ్మల్లాగా ప్రతిపక్షంలో కూర్చున్నారా అని అడుగుతున్నాను . ఆరోజు పోలీసుస్టేషన్ల ముందు, రెవిన్యూ కార్యాలయాల ముందు రైతుల పక్షాన నిలబడి ధర్నా చేయలేకపోయారు ? వాటిని నమోదు చేయించలేకపోయారా అని అడుగుతున్నాను . ఉన్నది లేనట్లు, లేనది ఉన్నట్లు భ్రమింపజేసే విధంగా, ఒక వైపు కేంద్రప్రభుత్వం నుండి అంచనాలు రాలేదని చెబుతూనే 77 లక్షల మందికి జరుగుతోంది, రు . 12 వేల కోట్లకు జరుగుతోంది అని చెబుతున్నారు . అనంతపూర్ జిల్లాలో ఈ రోజు ఉదాహరణగా తీసుకుంటే పేదరికంతో ఉన్న జిల్లా, చాలా వెనుకబడిన జిల్లా . ఆ జిల్లాలో ఎంతమంది వెనుకబడిన రైతులకు లబ్ధి జరుగుతోంది ? ఎన్ని లక్షల రూపాయల లబ్ధి జరుగుతోంది అని సక్రమంగా చెప్పమనండి . మహబూబ్ నగర్ జిల్లాకు చెప్పమనండి . మంత్రిగారు అసలు విషయాలు వదలేసి మిగిలినవి మాట్లాడుతున్నారు . ఇంకొకటి 1 లక్ష 20 వేల కుటుంబాలకు 1 లక్ష 15 వేల కోట్లకు ఎకౌంట్లు ఉన్నాయి అన్నారు . ఇది ఎంత మిస్‌లీడింగ్ సమాచారం సార్ ? మేము అడిగిన ప్రశ్న డైరెక్ట్‌గా క్రాప్ లోన్ తీసుకున్న వాళ్లు ఎంతమంది ? ఎందమందికి లబ్ధి చేకూరుతుందని అడుగుతుంటే, దానికి సమాధానం చెప్పకుండా గోల్డ్‌లోన్ పెట్టినవారు, లాంగ్‌టెరం లోన్ పెట్టినవారు, హౌసింగ్‌లోన్ తీసుకున్నవారు ప్రతి ఒక్కరిదీ చెప్పి సభను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తే ఏమి సంకేతం పంపాలని అనుకుంటున్నారు? మొత్తం బ్యాంకు రుణాలలో 73 శాతం వరకు ప్రైవేటు లెండింగ్‌నుండి వస్తున్నదని మన అందరికీ తెలుసు . మంత్రిగారు అసలు రైతులకు ఉన్న రుణాలన్నింటినీ బ్యాంకులే ఆదుకుంటున్నాయి అనే పిక్చరు ఇచ్చే ప్రయత్నం చేశారు . ఆ రుణాలలో 50 శాతం దీనితో పోతుంది, రైతులు ఇక రుణ విముక్తులయ్యారు అని చెప్పే ప్రయత్నం చేశారు . ఇది అసత్యం . ఇట్లాంటి రాజకీయాలు చేసుకోడానికి శాసనసభను వేదిక కాంసాడదని మరొకసారి తెలియజేస్తున్నాను . రాష్ట్రప్రభుత్వం దగ్గర సమాచారం ఉంటే ఈ

రాష్ట్రంలో మొత్తం రైతులపైనున్న రుణభారం ఎంత ? కోపరేటివ్ సెక్టారులో, పబ్లిక్ బ్యాంకింగ్ సెక్టారు, ప్రైవేటు రుణాలు ఎంత గోల్డ్‌లోన్ ఎంత అనేది జిల్లాలవారీ సమాచారం ఇవ్వాలని మరొకసారి డిమాండ్ చేస్తున్నాను . బ్యాంకర్లు ఇచ్చిన సమాచారం వీళ్లు తొక్కిపెట్టి సగం సమాచారం సభముందు పెట్టారు అంటే వీళ్లకు సభపట్ల కూడా గౌరవం లేదు . ఈ ప్రకటించిన రు . 60 వేల కోట్లలో రాష్ట్రవాటా ఏమన్నా ఉందా ? మేము అడిగింది రెండు మూడు క్వశ్చన్స్ మరల రిపీట్ చేస్తున్నాను . జిల్లాలవారీగా వీళ్ల దగ్గర అంచనాలు సభముందు పెట్టమని అంటున్నాము . రాష్ట్రంలో రైతులపైన ఉన్న మొత్తం రుణభారం ఎంత ? దాంట్లో ఇప్పుడ పోయేది ఎంత అని అడుగుతున్నాము . చివరిగా ఈ రాష్ట్రప్రభుత్వం నుండి ఈ రు . 60 వేల కోట్లలో ఏమన్నా మీ వాటా ఉందా ? లేకపోతే మీ నిధుల నుండి కేటాయింపు చేస్తారా అని అడుగుతున్నాను .

శ్రీ డి . నరేంద్రకుమార్ : సార్, మంత్రిగారు సభను తప్పుదోవ పట్టిస్తున్నారు . మంత్రిగారు సభముందు తప్పుడు సమాచారం ఇచ్చారు .

MR.SPEAKER: It has been very elaborate now. ఆ విధంగా చెబుతున్నారు .

శ్రీ ఎన్ రఘువీరా రెడ్డి : అధ్యక్షా, స్యూసైడ్స్ గురించి మరొకసారి ప్రశ్న వచ్చింది .

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : కేశవ్‌గారు అడిగారు . దానికి please let him reply. Please sit down.

శ్రీ డి . నరేంద్రకుమార్ : ఎందుకు సార్ ?

MR.SPEAKER: Will you please sit down?

శ్రీ ఎన్ రఘువీరా రెడ్డి : అధ్యక్షా, మేము ఈ ప్రభుత్వంలోకి వచ్చిన తరువాత ఈ రాష్ట్రంలో జరిగిన ఆత్మహత్యలు 169 . 2005 లో 605, 2006 లో 476 . 2007 లో 229, ఈ సంవత్సరం ఇంతవరకు రిపోర్టు అయినవి 14 . తగ్గాయా పెరిగాయా ? దీనికి డిఎస్‌పి, ఆర్‌డివో, అసిస్టెంట్ డైరెక్టర్ అగ్రికల్చర్‌తో ఒక కమిటీకూడా వేశాము . మీరు ఏది మాట్లాడితే దానికి సమాధానం రాదు . ప్రశ్నకు సంబంధించి మాత్రమే వస్తుంది . వాళ్లకు వాస్తవాలు వినే ధైర్యం లేదు . రైతుల గురించి మీరు మాట్లాడుతారా ? మీరు రైతుల గురించి మాట్లాడాలంటే ఇంకొక 10 జన్మలు ఎత్తాలి . ఈ ఆత్మహత్యల సంఖ్య బాగా తగ్గింది . రాబోయే రోజులలో ఇంకా తగ్గుతుంది .
ఉ.9.10

కారణం, రైతు ఆత్మ స్థైర్యాన్ని డా.రాజశేఖరరెడ్డిగారి ప్రభుత్వం బాగా పెంచగలిగింది కాబట్టి అనుక్షణం కూడా ఈ ప్రభుత్వం వారికే అంకితం అయింది. వారు ఎన్ని మాటలు మాట్లాడినా ఇబ్బంది లేదు. మేము చేసే పని చేస్తాము. మొదటిది, వీరు ఇన్ని మాట్లాడారుకదా? అప్పులు రద్దు అనేది లేక వడ్డీ మాఫీ అనేది ఎప్పుడు వస్తుంది అధ్యక్షా? రైతులు ఇబ్బందుల్లో ఉన్నప్పుడే కదా, ఒక్కసారి చూడమంటున్నాను. 2002-03లో ఆ సంవత్సరం ఆహారధాన్యాల ఉత్పత్తి 1.6 కోట్ల మెట్రిక్ టన్నులు, అంటే, 106 లక్షల మెట్రిక్ టన్నులు. రెండు

సంవత్సరాలు 169 లక్షల మెట్రిక్ టన్నులు, 162 లక్షల మెట్రిక్ టన్నులు, ఈ సంవత్సరం 199 లక్షల మెట్రిక్ టన్నులు. అయినా కూడా ఈ రోజు అప్పులు మాఫీ చేస్తున్నాము. వడ్డీ మాఫీ చేశాము. నేను ఒక్కటే అడగదలచాను. నిజంగా ఒక రైతుగా, నేను వారు చెప్పే విషయాలను స్వాగతిస్తున్నాను. ఈ రోజు దాదాపు 200 లక్షల మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాలను పండిస్తున్నారు. కేవలం 106 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే పండిన కష్టమైన ఆ రోజుల్లో ఎందుకు వారికి ఇదంతా గుర్తుకు రాలేదు.

( అంతరాయం )

వారు క్రాప్ లోన్స్ గురించి అన్నారు. వారు తక్కువగా మాట్లాడితే అంతా బాగుంటుంది ఎంత తక్కువ మాట్లాడితే వారి ఆరోగ్యానికి అంత మంచిది. వారు అధికారంలో ఉన్న చివరి సంవత్సరం అప్పులు పొందిన, క్రాప్ లోన్స్ పొందిన రైతుల మొత్తం సంఖ్య పరిశీలించాలని అంటున్నాను. వారు అధికారంలో ఉన్న చివరి సంవత్సరంలో 50 లక్షల మంది రు.9,000 కోట్లు అప్పు తీసుకుని ఉంటే, ఈ సంవత్సరానికి మేము ఇచ్చిన అప్పులు చూస్తే, 95 లక్షల మంది రు.18,000 కోట్లు పొందగలిగారు. అంటే 45 లక్షల మంది అదనంగా బెనిఫిట్ పొందారు. ఈ విధంగా ఇంత భారీ సంఖ్యకు అప్పులు ఇచ్చిన ఘనత డా.రాజశేఖరరెడ్డిగారి ప్రభుత్వానికే దక్కుతుంది. మొత్తం అప్పులు ఎక్కువ ఇచ్చామని అంటే, ఋణభారం పెరిగిందని అంటున్నారు. ఆ రోజు చివరి సంవత్సరంలో మొత్తం ఇప్పించిన అప్పులు రు.14,000 కోట్లు అయితే మేము ఈ సంవత్సరం రు.40,000 కోట్లు అప్పులు ఇప్పించాము. వడ్డీ విషయాన్ని పరిశీలిస్తే, వారు అధికారంలో ఉన్నప్పుడు 14 శాతం ఉంటే మేము 9 శాతం, 7 శాతం, 5 శాతం సహకార బ్యాంకుల నుండి ఇప్పించాము. ఈ ఏప్రెల్ నెల 1వ తేదీ నుండి తీసుకునే అప్పులకు పావలా వడ్డీతో రాష్ట్రంలో ఇప్పిస్తున్నాము. బడ్జెట్‌లో రు.310 కోట్లు కేటాయించిన విషయం గుర్తు చేస్తున్నాను. 1.20 కోట్ల రైతు కుటుంబాలు ఉంటే, 1.15 కోట్ల అకౌంట్లు ఎలా ఉన్నాయన్నారు. అవి మా లెక్కలు కాదు. బ్యాంకుల వారు ఇచ్చిన లెక్కలు. ఒక రైతు గోల్డ్ లోన్, అగ్రికల్చర్ లోన్, ట్రక్ లోన్, ట్రాక్టర్ లోన్, క్రాప్ లోన్ ఈ విధంగా రెండు, మూడు, నాలుగు అకౌంట్లు అతనికే ఉండవచ్చు. అందుకోసం చెప్పాను. ఇంకా విస్తృత స్థాయిలో ఈ ఫలితాలు రైతులకు అందాలనే ప్రయత్నం చేస్తున్నాము. మీ రాష్ట్ర ప్రభుత్వ వాటా ఎంత ఉందని అడిగారు. అది కూడా కేంద్ర ప్రభుత్వం నుండి గైడ్‌లైన్స్ రావాలి. పోయినసారి రు.2,000 కోట్లు, 2006వ సంవత్సరంలో 16 జిల్లాల వారికి వడ్డీ మాఫీ చేశాము. అందులో రు.1,000 కోట్లు కేంద్ర ప్రభుత్వం, రు.1,000 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం భరాయించింది. ఇప్పుడు రు.12,000 కోట్లు, రు.15,000 కోట్లు అవుతుంది. ఇంకా ఆ వివరాలు రావాలి. రాష్ట్ర ప్రభుత్వ వాటా వివరాలు ఇంకా అందలేదు, కాబట్టి మనం ఆగాలి. భారత ప్రభుత్వం ఇంకా విస్తృత స్థాయిలో చేయడానికి ప్రయత్నాలు ఉన్నాయి. ఏ జిల్లాకు ఎంత, మహబూబ్‌నగర్, అనంతపురం జిల్లాలకు, ఎవరెవరికి ఎంత వచ్చింది, తప్పకుండా ఆ వివరాలు వస్తూనే సభ ముందు ఉంచుతాము. ప్రతీ రైతును ఆదుకోవాలని ఉంది. మా నిజాయితీని దయచేసి అర్థం చేసుకుంటే మంచిది . వారు రాజకీయ విషయాలతో విభేదిస్తారు. ఈ విషయంలో మాతో ఏకీభవిస్తూ ఉంటారని కోరుతున్నాను. వారికి ఉన్న ఇబ్బందుల విషయంలో పొలిటికల్‌గా డిఫర్ అవ్వవచ్చు కానీ ఇబ్బంది లేదు. గౌరవ ముఖ్యమంత్రిగారు దాదాపు 8,10 నెలలకింద చెప్పారు. ప్రధాన మంత్రిగారు హైదరాబాద్‌కి వచ్చి జూబ్లీహాలులో ఒక సమావేశంలో పాల్గొన్నప్పుడు, అక్కడ కేంద్ర అగ్రికల్చర్ మినిస్టర్ కూడా ఉన్నారు.

( అంతరాయం )

అటువైపు వారు వినలేరు. కారణం, వారి గర్జన వల్ల వచ్చిందని చెప్పడానికి లేదు. మా దురదృష్టం ఏమిటంటే, మాకు ప్రచారం చేత కాదు. ఇదే జూబ్లీ హాలులో ఆ రోజు ప్రధాని వచ్చినప్పుడు, సార్, తమరు అన్నీ చేస్తున్నారు, కనీస మద్దతు ధర పెంచారు, అన్ని సహాయాలు చేస్తున్నారు. రైతులకు రుణ భారం తగ్గించే ప్రయత్నం చేయండని ముఖ్యమంత్రిగారు కోరారు. మేము, మా అధికారులు అందరూ ఉన్నారు. ఇది 8,10 నెలల క్రిందట జరిగింది. మూడు, నాలుగు నెలల క్రిందట మళ్లీ విశాఖపట్టణం, వచ్చినప్పుడు కూడా మాట్లాడారు. ఢిల్లీకి పోయినప్పుడు కూడా మాట్లాడారు. సంకేతాలు వచ్చాయి. ఈ విధంగా, రుణ మాఫీ జరిగే సంకేతాలు వచ్చినప్పుడు గౌరవ ముఖ్యమంత్రిగారు కేంద్ర ప్రభుత్వానికి ఒక రిప్రజెంటేషన్ ఇచ్చారు. మళ్లీ అప్పులు పొందిన రైతులున్నారు. అప్పులు పొందని రైతులున్నారు. ప్రతి ఒక్క రైతుకూ అప్పు ఉందా, లేదా అనేది కాకుండా, ఈ రాష్ట్రంలో ఉన్న 12 కోట్ల మంది రైతులకు సహాయం జరగాలి, అందుకోసం ఒక్కో సంవత్సరం రు.5,000 చొప్పున మూడు సంవత్సరాలు వన్ టైమ్ గ్రాంట్ ఇవ్వాలని అడిగాము. మేము నోట్ ఇచ్చాము. మేము చెప్పాము. ప్రతీ రైతుకు న్యాయం, సహాయం అందించాలనే ఆలోచనతో ఉన్నాము. ఇటీవలనే కౌలు రైతుకు 13,000 గ్రూపులకు అప్పులు ఇప్పించాము. ఎవరయినా కాలు రైతుకు అప్పులు ఇప్పించారా చెప్పమనండి.

( అంతరాయం )

నిన్ననే బ్యాంక్ వారిని అడిగాను. ఈ కౌలు రైతుకు అప్పు మాఫీ జరుగుతుందాఅని అన్నాను. తప్పకుండా జరుగుతుంది. సంఖ్య ఎంత అనేది మా వద్ద లేదు. సిగ్నిఫికెంట్ నంబర్ లేదు. వారికి కూడా కొంత మందికి ఈ సదుపాయం లభిస్తుంది. ఇటీవలనే ముఖ్యమంత్రిగారు మరొకటి చెప్పారు. ఇన్ని ప్రయత్నాలు చేసినా, అసలయిన రైతు ఎవరు అంటే, భూమి ఉన్న వాడా రైతు అని అడిగితే, కౌలు రైతు రైతు కాదాఅని అడిగితే, ముఖ్యమంత్రిగారు ఇచ్చిన నిర్వచనం, ఎవరయితే ఆరుగాలం కష్టపడి వ్యవసాయోత్పత్తులు సాధిస్తారో, వారే అసలయిన రైతు. ఆ పండించిన ఉత్పత్తి మీద ఈ రోజు అవసరమయితే, మనం ఈ 10 శాతం మరింత ఎక్కువ ధరకు అదనంగా డబ్బు ఇవ్వవలసిన అవసరం ఉంది. బోనస్ ఇవ్వవలసిన అవసరం ఉంది. దాని గురించి సలహా ఇవ్వమంటున్నాము. ప్రతీ రైతుకు ఈ ప్రభుత్వం తలుపులు తెరచి ఉందని మనవిచేస్తున్నాను.
**ఉ.9.20**

శ్రీ పికేశవ్: సార్, మంత్రిగారు టోటల్గా అన్ప్రిపేర్డ్గా వచ్చినట్లుంది. వారు చెబుతున్న సమాధానాల్లో సరుకు లేదని మాకు అర్థమైంది. అసలు విషయాలు తప్ప కొసరు విషయాలు చెప్పుకుంటూ వస్తున్నారు. మేం స్పష్టంగా నాలుగు క్వశ్చన్ అడిగాము. నేషనల్ ప్రొడక్టివిటి ఎంతుందని అడిగితే ఆయనేం చెప్పుకొచ్చారు? నేను మంత్రి గారిని అడిగేదొకటే. క్రిందటేడాది నేషనల్ లెవెల్ ప్రొడక్టివిటి మీరు ఎంతపెంచారంటే 0.9 శాతం మాత్రమే. మరి జనాభా ఎంత పెరిగింది? 1.9 శాతం. నాలుగేళ్ల క్రితం కరువు పరిస్థితుల్లో కూడా మన దేశం ఆహార ధాన్యాలు ఎగుమతి చేసింది. ఈ రోజున వర్షాలు బాగా పడుతున్న సమయంలో కూడా గోధుమలు, బియ్యం లాంటి ఆహార ధాన్యాలు దిగుమతి చేసుకుంటున్నాము. అంటే ఈ ప్రభుత్వం యొక్క ఘనత అట్లా వుందన్నమాట. ఎవరయ్యా గోబెల్స్ అంటే సమాధిలో వున్న గోబెల్స్ కూడా ఇన్నాళ్లకు నన్ను మించిన వాడు దొరికాడు ఈ రఘువీరా రెడ్డి అనే మంత్రి గారు అని గంతులేస్తాడు. రైతుల ఆత్మహత్యల గురించిన సమాచారం కావాలంటే జిల్లాలవారీగా సంవత్సరాల వారీగా నేను పంపిస్తాను. కాని నేను ఆ విషయాల జోలికి పోదలచుకోలేదు. సరే, ఎప్పుడైనా ఒక రోజు ఆ ఇష్యూ మీద ఒక డిబేట్ పెట్టండి

చర్చిద్దాము. ఆత్మహత్యలకు ప్రధాన కారణం రైతుల రుణభారం. ఆ రుణభారాన్ని తగ్గించడానికి సంబంధించి మేము పాసింగ్ రెఫరెన్స్ చెప్పాము. ఇప్పటికైనా రైతుల రుణాల రద్దు విషయంలో పార్టీలకు అతీతంగా స్పందించాల్సిన అవసరముంది. దానిపై మాకు సమాధానం రాలేదు. మనకున్న సమాచారం మేరకు బ్యాంకులిచ్చే రుణాలు 22 శాతం కాగా అందులో చిన్న,సన్నకారు రైతులు కేవలం 10 శాతం లోపు మాత్రమే. 73 శాతానికిపైగా రైతులు ప్రైవేట్ రుణాలు తీసుకున్నారు. వారిని ఏరకంగానైనా ఆదుకోవాలని కోరితే దానికి సమాధానం రాలేదు. గోల్డ్‌లోన్ ద్వారా రుణాలు తీసుకున్న రైతులను ఆదుకునే విషయంలో సమాధానం రాలేదు. రు.60 వేల కోట్ల రూపాయల రైతు రుణాల మాఫీలో మన రాష్ట్రం వాటా ఎంత అని అడిగాము. దానికి సమాధానం లేదు. రైతుల రుణాల మాఫీ వద్దని మన ముఖ్యమంత్రి గారన్నట్లు మేం పత్రికల్లో చూశాము. అంటే మేము దానిని తప్పు పట్టడం లేదు. ఆయన ఇంకొకరకంగా ఇన్‌పుట్ సబ్సిడీ రూపంలో అడుగుతారేమో అనుకున్నాము. మంచిదే. అయితే మా తెలుగుదేశం పార్టీ మాత్రం రైతుల రుణాల మాఫీ గురించి యుఎన్‌పి ఎ ద్వారా ఒత్తిడి తెచ్చింది. మీకు అటువంటి ఆలోచన ఏమైనా వుందా అని అడిగితే మంత్రి గారేమో మాకు అటువంటి ఆలోచన లేదు ఆదే ఫైనల్ అన్సరని చెప్పారు. రైతుల రుణాల మాఫీ గురించి ఈ శాసనసభలోఒక తీర్మానాన్ని ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపించి రైతుల పట్ల ఈ ప్రభుత్వానికి వున్న చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని మేము డిమాండ్ చేస్తున్నాము.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణః అధ్యక్షా, కేశవ్‌గారు రాజకీయాలకు అతీతంగా రైతుల లబ్ది కోసం అన్ని పార్టీలు చర్యలు తీసుకోవాలని చాలా చక్కగా చెప్పారు. వాళ్లు అధికారంలో వుండగా తొమ్మిది జిల్లా సహకార బ్యాంకులు సెక్షన్ 11 క్రిందకు వెళితే అప్పుడు ముఖ్యమంత్రిగా వున్న నారా చంద్రబాబు నాయుడు గారు కేబినెట్‌సబ్ కమిటీని వేశారు. ఆ కేబినెట్‌సబ్ కమిటి ఆ తొమ్మిది జిల్లా సహకార బ్యాంకులను లిక్విడేట్ చేయాలని రిపోర్టు ఇస్తే లిక్విడేషన్ కోసం ఒక యాక్షన్ ప్లాన్ తీసుకున్నా దానిని అమలు చేయలేదు. ఇవ్వాళ వీరు రైతుల గురించి మొసలి కన్నీరు కారుస్తున్నారు.

(శ్రీ పి.కేశవ్ గారి నుంచి అంతరాయం )

లిక్విడేషన్ చేయాలని నిర్ణయం తీసుకొని దానిని అమలు చేయకుండా వారు నిలిపివేస్తే మా ప్రభుత్వం వచ్చిన తరువాత డాక్టర్ వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు ఆ తొమ్మిది జిల్లా సహకార బ్యాంకులను సెక్షన్ 11 పరిధి నుండి బైటికి తీసుకురావాలన్న ఉద్దేశంతో రైతుల తరఫున రు. 217 కోట్లు మూలధనంగా పెట్టడానికి బడ్జెట్‌లో పెట్టారు. అంతే కాకుండా సహకార బ్యాంకులను స్ట్రెంగ్తెన్ చేయాలన్న ఉద్దేశంతో సహకార బ్యాంకుల్లో రుణాలు తీసుకున్న రైతులకు ఆరు శాతం ఇంటరెస్ట్ సబ్సిడీ క్రింద సంవత్సరానికి రు. 180 కోట్లు ఇచ్చారు. వారు ఇవ్వాళ మా చిత్తశుద్ధి గురించి మాట్లాడుతున్నారు. ఈ రోజున రైతులు ప్రధానంగా ఆత్మహత్యలు చేసుకోవటానికి కారణం రుణ భారమని వాళ్లు చెబుతున్నారు. వాళ్లు అధికారంలో వున్నప్పుడు రైతులకు రుణాలిచ్చే విషయాన్ని పూర్తిగా నెగ్లెక్ట్ చేశారు.(మైకు కట్ అయ్యింది)

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, వ్యవసాయ మంత్రి గారిని సూటిగా మీ ద్వారా ఒకటే అడుగుతున్నాను. ఈ ప్రభుత్వం మమ్మల్ని కూడా విశ్వాసం లోకి తీసుకుంటే రైతాంగానికి లాభం జరుగుతుంది. మీరు క్రాప్ లోన్స్ టార్గెట్ ఎంతపెట్టుకున్నారు? 40, 50 శాతం కంటే మించిపోయిందా? బ్యాంకర్స్ సప్లై చేసిన పుస్తకాలున్నాయి చూడండి తెలుస్తుంది. నిజమైన రైతుల రుణాల మాఫీ గురించి ముఖ్యమంత్రి గారు సానుకూలంగా వున్నట్లు పత్రికల్లో వచ్చింది. ఎవరైతే బాకీ ఎగవేతదారులున్నారో అలాంటి

వారికి ప్రస్తుతం మీరు కల్పించిన రుణ మాఫీ పథకం వర్తిస్తుంది తప్ప నిజాయితీగా, సకాలంలో రుణాలు చెల్లించే అసలైన రైతులకు అది ఉపయోగపడదు. ఎగవేతదారులే లబ్ది పొందుతారు. ఎందుకంటే వారే మీకు సపోర్ట్‌గా వుంటారు. అసలు రైతులకు ఉపయోగపడే రీతిలో మీరు చర్యలు తీసుకుంటారా లేదా? అట్లాగే కౌలుదారులకు కూడా అప్పులను ఇప్పిస్తామని మీరు చెప్పారు. కాని దాని గురించి ఇంతవరకు ఏ విధమైన పాలసీ రాలేదు. మీ పద్ధతి ఆకుకు అందకుండా పోకకు పొందకుండా వుంది. కాబట్టి మంత్రి గారు దానిపై ఒక మాట చెప్పండి. రైతులకు రుణాల తో పాటు సరైన సాంకేతిక సలహాలు కూడా కావాలి. జయతీ ఘోష్ కమీషన్ కూడా అదే చెప్పింది. మీరు నియమించిన రాంచెన్నారెడ్డి, పిఏ చౌదరి మొదలైన వారంతా రిపోర్టుల ఆధారంగా రైతులకు ఉపయోగపడే పాలసీలు తయారు చేస్తామని చెప్పారు. కాని కాని మీరు వ్యవసాయానికి సంబంధించి ఏ మాత్రం అనుభవం లేని మీ పార్టీ కార్యకర్తలను ఆదర్శ రైతులుగా పెట్టుకొని మీరేదో రైతులను ఉద్ధరిస్తున్నట్లు గొప్పగా చెప్పుకుంటున్నారు. మీరు రైతులకు ఏం చేశారని ఈవైపు నుంచి అడిగితే మేం రైతులకు రాయితీలిచ్చాము, ఉచిత కరెంటు ఇచ్చాము అని చెబుతారు. మేము సూటిగా అడిగేదేమంటే బాగా వర్షాలు పడి, బాగా ప్రొడక్షన్ వున్నా కోస్తాంధ్రలో కూడా రైతుల ఆత్మహత్యలు జరిగాయి. దానికి కారణం మార్కెట్ దోపిడి. నేను ఒకటికి పదిసార్లు చెప్పాను. రు. 1900/రు. 2000 క్వింటాల్ పత్తి ధర వున్నప్పుడే చెప్పాను కాని అది రు. 2600కు పోయింది. మీరు ఫోర్‌కాస్ట్ చేయలేకపోయారు. దాని ఫలితంగా పత్తి రైతు క్వింటాల్‌కు రు. ఐదారు వందలు నష్టపోయారు. మీరు ముందే ఫోర్‌కాస్ట్ చేసివుంటే రైతులకు ఐదారువందలైనా మిగిలేవి. దీనిని బట్టి ఇది మీచేతకాని తనమో కాదో మీరే నిర్ణయించండి. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఈ రుణాల మాఫీకి సంబంధించి కేంద్రం ప్రకటించిన రాయితీల విషయంలో డేట్ల వర్తింపుకు సంబంధించిన కారణాల వల్ల కొంతమంది చిన్న, సన్నకారు రైతులకే ప్రయోజనం కలుగుతుందని రకరకాలుగా చెబుతున్నారు. అట్లాగే వాణిజ్య బ్యాంకుల రుణాలకు సంబంధించి కూడా రైతు సంఘాలతో మాట్లాడి వాటిని కూడా మాఫీ చేసే విషయం గురించి, అందులో వ్ను సాధకబాధకాల గురించి చర్చిస్తారా అని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ చాడా వెంకట రెడ్డి(ఇందుర్తి): అధ్యక్షా, గౌరవ వ్యవసాయ శాఖామాత్యులు కేంద్రం ప్రకటించిన రుణ మాఫీ పథకం మన రాష్ట్రంలోని 77.87 లక్షల మంది రైతులకు వర్తింపచేయబడుతుందని చెప్పారు. అయితే బ్యాంకుల వారీగా, జిల్లాలవారీగా ఫిగర్స్ గురించి అడిగితే జిల్లాలవారీగా మదింపు చేస్తున్నారని చెప్పారు. జిల్లాలవారీగా ఇంకా మదింపు చేస్తున్నప్పుడు ఈ ఫిగర్స్ ఎట్లా వచ్చాయని నేను అడుగుతున్నాను. అట్లాగే దీనికి సంబంధించి కేంద్రం నుంచి ఇంకా గైడ్‌లైన్స్ రాలేదంటున్నారు. సహకార బ్యాంకులు కరువు కాలంలో ఇచ్చిన రైతుల రుణాల విషయంలో రీషెడ్యూల్ అయ్యాయి. వాటికి సంబంధించి కూస్తే 31.3.2007 వరకు పంపిణీ చేసిన రుణ బకాయిలకు వర్తిస్తాయన్నారు. రైతులు వాణిజ్య బ్యాంకుల ద్వారా లాంగ్ టర్మ్, షార్ట్ టర్మ్ లోన్స్ తీసుకున్నారు. వాటి మాఫీకి సంబంధించి కూడా ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకోవాలని నేను ఈ సందర్భంగా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. రైతుల ఆత్మహత్యలు గత ప్రభుత్వంలో ఎక్కువ జరిగాయని, ఈ ప్రభుత్వంలో తక్కువ జరిగాయని ఈ ఫిగర్స్‌లో కనపడుతున్నప్పటికీ రైతుల ఆత్మహత్యలకు ప్రధాన కారణం రైతులు పండించిన పంటలకు మద్దతు ధరలు లేకపోవడం, వారికి కావలసిన నాణ్యమైన విత్తనాల సరఫరా విషయంలో కాని వారికి అవసరమైన సాంకేతిక సలహాల విషయంలో కాని సరియైన గైడెన్స్ లేకపోవడం మొదలైన కారణాలు కూడా వున్నాయని నా అభిప్రాయం.

ఉ.9.30

ఏదేమైనా ఇప్పుడు డిబేట్ చేసే అవకాశం లేదు కాబట్టి తమరి ద్వారా మంత్రిగారిని సూటిగా ప్రశ్నిస్తున్నాను. మంత్రిగారు చాలా సుదీర్ఘమైన సమాధానం ఇచ్చారు. మంత్రిగారు ఇచ్చిన ఫిగర్స్ ప్రకారం మొత్తం 1,20,44000 మంది వున్నారని, అందులో అప్పు పొందిన వారు 1.15 కోట్ల మంది అన్నారు. 83 శాతం మంది సన్నకారు, చిన్నకారు రైతులున్నారు, వీరందరికీ ఈ రుణ మాఫీ పథకం వర్తిస్తుందా లేదా చెప్పాలని తమరి ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ డి. నరేంద్రకుమార్ : అధ్యక్షా, ఆప్కాబ్‌వాళ్లు ప్రభుత్వాన్ని కోరారు. రూ. 3400 కోట్లు ఈ సన్న కారు, చిన్నకారు రైతులు ఎవరైతే సక్రమంగా కట్టారో వారికి వర్తించలేదని అడిగితే, దానికి ప్రభుత్వానికి ఒక విజ్ఞాపన ఇచ్చారు . దానికి మంత్రిగారు సమాధానం చెప్పలేదు. మంత్రిగారు మాట్లాడుతూ ప్రైమ్ మినిష్టర్ ప్యాకేజీ గురించి చెప్పారు. మా జిల్లా కూడా వుంది ఈ ప్రైమ్ మినిష్టర్ ప్యాకేజీ క్రింద . కోఆపరేటివ్ బ్యాంకులు లెక్కలు వేసి, ప్రైమ్ మినిష్టర్ ప్యాకేజీ క్రింద ఎంత వస్తుందని అంటే, మొత్తం రూ. 110 కోట్లకు పంపించారు, మళ్లీ మదింపు చేయమంటే రూ. 84 కోట్లకు పంపించారు . దాని మీద ప్రైవేటు ఆడిటర్సను నియమించారు. ఆ రూ. 84 కోట్లను రూ. 55 కోట్లకు తగ్గించి వాళ్లకు ఆ రాయితీని వర్తింపజేసిన విషయం వాస్తవం మంత్రి గారూ. అది మీరు గుర్తించవలసిన అవసరం వుంది. ఏదో అందరికీ రాయితీపరంగా ఇచ్చామని చెప్పడం కరెక్టు కాదు. ఆత్మహత్యలు చేసుకుంటున్న వారిని ఆదుకుంటున్నామని చెబుతున్నారు. మంత్రిగారికి విజ్ఞప్తి చేసేదేమంటే, ఆయనను నాతోపాటు రమ్మనండి, నా నియోజకవర్గంలో పప్పులపూడి అనే గ్రామంలో రైతు ఆత్మహత్య చేసుకున్నాడు, అప్పుడు మీరు ప్యాకేజీ ఇచ్చారు . అతను చనిపోయిన రోజు సహకార బ్యాంకు లోను రూ. 60,70 వేలుంటే, వాళ్లకు సహకార బ్యాంకుల ద్వారా ఇచ్చిన లోనుతో రూ. 50వేల ప్రైవేటు లోను కట్టేశారు. సహకార అప్పులు ఏవైతే వున్నాయో వాటిని కట్టాలని అధికారులు ఒత్తిడి చేస్తే వడ్డీతో సహా రూ. 1.16 లక్షలైతే, వాటిని వడ్డీతో సహా ఇప్పటి వరకు కూడా చెల్లిస్తూనే వున్నారు. మేము ఇస్తున్న ప్యాకేజీ వల్ల అంతా అయిపోతోందని చెప్పడం కరెక్ట్ కాదు. ఎవరైతే రైతులు రుణాలు తీసుకున్నారో ఆరుణాలన్నీ కూడా మాఫీ చేయాలి. ఆవిధంగా మాఫీ చేసేలా మేము కోరినట్లుగా ప్రభుత్వాన్ని సభలో ఒక తీర్మానం పెట్టమనండి.

శ్రీ యన్ . రఘువీరారెడ్డి : అధ్యక్షా, సన్నకారు, చిన్నకారు రైతులలో ఎంతమందికి లబ్ధి కలుగుతోందని అడిగారు. రెండున్నర ఎకరాల లోపు వున్న వాళ్లు మార్జినల్ ఫార్మర్స్ . వాళ్లలో అప్పు పొందిన వాళ్లు మొత్తం 68,02,000 , అంటే 51.99 శాతం . ఐదు ఎకరాల లోపు వున్న వాళ్లు స్మాల్ ఫార్మర్స్ 36.39 లక్షల మంది లబ్ధి పొందారు, అంటే 27.98 శాతం , అదర్ ఫార్మర్స్ అంటే ఐదు ఎకరాలకు మించిన రైతులు 10.91 లక్షలు అంటే 20.30 శాతం . ఇంత మంది రైతులు బ్యాంకుల నుంచి అప్పులు పొందిన వారే. సన్నకారు, చిన్న కారు రైతులు పదిశాతం మందే వున్నారని అంటున్నారు. బహుశా వారి దగ్గర సమాచారం సరిగా లేనట్లుంది, సన్న, చిన్నకారు రైతులు దాదాపుగా 80 శాతం మంది వున్నారు. బ్యాంకులలో అప్పు పొందిన వారి సంఖ్యలో సన్న, చిన్న కారు రైతులే 80 శాతానికి పైగా వున్నారు. కమర్షియల్ బ్యాంకుల్లో ఎంత పర్సంటేజీ వుంది, కోఆ పరేటివ్ బ్యాంకులో ఎంత వస్తుందని అడిగారు, దానికి సంబంధించిన వివరాలు కూడా వున్నాయి. టోటల్‌గా as on 31.03.2007 నాటికి రైతులు పొందిన అప్పులు రూ. 31862 కోట్లు, అందులో మేము ఎక్స్‌పెక్ట్ చేసింది రూ. 12557 కోట్లు భారత ప్రభుత్వం నుంచి ప్రస్తుతం వున్న గైడ్ లైన్స్ ప్రకారం . మేము ఇస్తున్న ఈ

ఫిగర్స్ యస్‌యల్‌బిసి వాళ్లు ఇచ్చినవే. SLBC is an authentic body to give these figures. ఎంత మంది రైతులు ఎంత అప్పు తీసుకున్నారన్నదానికి సంబంధించి వారు ఇచ్చిన ఫిగర్స్ ఇవి . పూర్తి వివరాలు వచ్చిన తర్వాత తప్పకుండా మీకు సర్క్యులేట్ చేయడం జరుగుతుంది. Net Bank Credit లో Agriculture advances 18 శాతం ఉండాలని స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధీగారు బ్యాంకుల జాతీయకరణ చేసినపుడు చెప్పడం జరిగింది. తర్వాత గత యన్‌డిఏ ప్రభుత్వంలో, లేదా ఇక్కడ తెలుగుదేశం ప్రభుత్వం వున్నపుడు అది దాదాపుగా 11, 12 శాతానికి తగ్గిపోయిన సందర్భాలున్నాయి. Today I am happy to inform that అది ఈనాడు 27.35 శాతం వుంది. ఇంకా అప్పు పొందవలసిన రైతులున్నారు. I am going on record, వచ్చే ఒకటి, రెండు సంవత్సరాలలో ప్రతి రైతుకు కూడా ప్రైవేటు అప్పు లేకుండా, ప్రతి రైతుకూ బ్యాంకుల ద్వారా అప్పులు ఇప్పించి తీరుతామని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. లోన్లు రీషెడ్యూల్ అయిన వారికి మాఫీ వర్తిస్తుందా లేదా అనే విషయాన్ని అడిగారు. భారత ప్రభుత్వం నుంచి ప్రస్తుతం వున్న గైడ్‌లైన్స్ ప్రకారం 2004 లో లోన్లు రీషెడ్యూల్ అయిన వాళ్లు, 2006 లో రీస్ట్రక్చర్ అయిన ప్రతి రైతుకు ఇది వర్తిస్తుంది. అది వుంది కాబట్టే ఈ సంఖ్య ఇంతగా వచ్చింది. లేకపోతే ఇంత ఎమౌంటు కూడా వచ్చేది కాదు. కౌలు రైతులకు మీరు ఈ రుణ మాఫీ ని వర్తింపజేస్తున్నారా లేదా అని అడిగారు. రైతు మిత్ర గ్రూపుల ద్వారా ఎక్స్‌క్లూజివ్‌గా అందరికీ ఇప్పించే ప్రయత్నం చేశాం . పాత రైతు మిత్ర గ్రూపుల్లో కౌలు రైతుల్లో అప్పులున్నవారు, అప్పులు లేని వారున్నారు. ఎక్స్‌క్లూజివ్‌గా 80 వేల గ్రూపులను ఫార్మ్ చేశాం . ఇప్పటి వరకు కొంతమందికి ఇప్పించాం . కౌలు రైతులు 20 లక్షలు ఉన్నట్లు సమాచారం వుంది. I am assuring the House, రాబోయే రెండు, మూడు సంవత్సరాలలో రాజశేఖర్ రెడ్డి గారి ప్రభుత్వం ప్రతి కౌలు రైతుకుకూడా , నూటికి నూరు శాతం, బ్యాంకుల ద్వారా అప్పులు ఇప్పిస్తుందని మనవి చేస్తున్నాను. ఆప్కాబ్ గురించి అడిగారు. వాళ్లు అప్పులు ఇవ్వడం లేదన్నారు. వాళ్ల షేర్ ఎంత వుందో ఇంతకు ముందే చెప్పాను. కోఆపరేటివ్ బ్యాంకులు వాళ్లు ఇస్తున్న అప్పుల్లో 19.68 శాతం షేర్ వుంది. ఇంతకు ముందే కన్నా లక్ష్మీనారాయణగారు చెప్పారు, గతంలో మూతపడే పరిస్థితి వుంటే ఏవిధంగా చేశామనే విషయాన్ని చెప్పారు. ఆత్మహత్యలకు సంబంధించిన ప్యాకేజీ గురించి అడిగారు. మేము నిజాయితీగా రూ. 1.50 లక్షలు ఇస్తున్నాం . ఏదైతే స్పెసిఫిక్ ఇన్సిడెంట్ వుంటే చెప్పండి,మాదృష్టికి తీసుకరండి, ఎక్కడైనా అమలు చేయకుంటే చెప్పండి, దాన్ని రెక్టిఫై చేసుకోవడానికి తప్పకుండా ప్రయత్నం చేస్తాం . I am going on record, ఈరోజు యంయస్‌పికి సంబంధించి మనం భారత ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలపాలి, బాగా పెంచింది. ఇంకా యంయస్‌పి పెంచవలసిన అవసరం వుంది. ఇప్పటికే సిఏసిపి వాళ్లు భారత ప్రభుత్వానికి ఇచ్చిన దాన్ని in toto అంగీకరించమని అడుగుతున్నాం . ఈ నాలుగు సంవత్సరాలలో కనీస మద్దతు ధర సరిగ్గా ప్రొటెక్ట్ చేయగలిగామనే విషయాన్ని ధైర్యంగా చెప్పగలుగుతున్నాం . కనీస మద్దతు ధర కంటె కనీసం ఒక్క రూపాయి కూడా తక్కువకు అమ్ముకున్న సందర్భాలు లేవు. జయతీఘోష్ గురించి అడిగారు. వారు చెప్పిన వాటిని మేము ఈరోజు అమలు చేస్తున్నాం . జయతీఘోష్ కమిషన్ వేసింది మేమ, స్వామినాథన్ కమిషన్ వేసింది మేము . వాళ్లు చేసిన సిఫారసులను మేము నిజాయితీతో అమలుపరుస్తున్నాం . నిజాయితీతో పని చేస్తున్నాం . స్వామినాథన్ కమిషన్ చెప్పిన ప్రకారమే ఈరోజు ఆదర్శ రైతులను పెట్టాం . అతను సూచించిన ప్రకారమే చేస్తున్నాం . ఆదర్శ రైతుల వ్యవస్థను ఆయనే సూచించారు.

శ్రీ నోముల నర్సింహయ్య ః వ్యవసాయంలో అనుభవం లేని వారిని ఆదర్శ రైతులుగా పెడుతున్నారు.

శ్రీ యస్. రఘువీరారెడ్డి : మీకేమీ ఇబ్బంది లేదు. రాజీలేని అంశాలు పెట్టాం, పదో తరగతి పాసై వుండాలని, వ్యవసాయం చేస్తూ వుండాలని చెప్పాం, అటువంటి వారినే ఆదర్శ రైతులుగా పెట్టాం . ఒక కమ్యూనిస్టుగా(నోముల నర్సింహయ్యనుద్దేశించి )భూమి లేని వాడిని రైతు కాదంటే అతన్ని భగవంతుడే రక్షించాలి. భూమి లేకపోయినా కౌలుకు చేస్తున్న వారినీ కూడా రైతులేనని మేము అంటున్నాం . ఆవిధంగా చెప్పడానికి కమ్యూనిస్టులకు వెస్ట్ బెంగాలులో ధైర్యం లేకపోవచ్చు . మాకు ఆ ధైర్యం వుంది. సేద్యం చేస్తున్న వాడు రైతే, గొర్రెలు కాసే వాడు రైతే, ఆవులు కాసేవాడు రైతే . మీకు రైతంటే ఏమి తెలుసు?
ఉ. 9.40

రైతు టెంత్ క్లాస్ పాస్ అయి ఉండాలి, ఆ ఊరిలోని ఉండాలి అని నిబంధనలను పెట్టుకొని, ఆదర్శ రైతులుగా మేము నియమించాము. ఊరికే పాసింగ్ రిమార్క్స్, స్వీపింగ్ రిమార్క్స్ చేస్తున్నారు. ఇతను ఆదర్శ రైతుకు క్వాలిఫై కాడు అని చెప్పండి, వెంటనే తీసివేస్తాము. దేశంలోని ఇతర రాష్ట్రాలలో రైతులకు బ్యాంకుల ద్వారా ఇచ్చిన అప్పులు 14 శాతం. మన రాష్ట్రంలో 27 శాతం ఇచ్చాము. దీనిని ఇంకా ఎక్కువ శాతం చేయడానికి అవకాశం ఉంది. అధ్యక్షా, భారతప్రభుత్వం నుండి క్లియర్‌గా గైడ్‌లైన్స్ రావలసిన అవసరం ఉంది. అవి వచ్చిన తరువాత తప్పకుండా సహాయం చేస్తాము. రైతుకు సహాయం చెయ్యము అనే మాట రాజశేఖరరెడ్డి గారి డిక్షనరీలో లేదు. ఎవరైనా ఏదైనా సహాయం చెయ్యాలని అడిగితే చెయ్యడానికి సిద్ధంగా ఉన్నాము. భారతప్రభుత్వం ఏమి చేస్తుందనే విషయం తెలియకుండానే కుప్పిగంతులు వెయ్యడం సరైన పద్ధతి కాదు. **Let us see.** వాళ్లు ఏ విధంగా చేస్తారో మనం చూద్దాము. దయచేసి అందరూ సహకరించాలి. రైతులలో ఇప్పుడిప్పుడే ఆత్మస్థైర్యం పెరుగుతుంది. దానిని దిగజార్చే ప్రయత్నం చెయ్యొద్దని, వారి కాళ్లు లాగొద్దని మనవిచేస్తున్నాను.

శ్రీ పి. కేశవ్ : అధ్యక్షా, ఆయనకు మైక్ రాలేదని ఇప్పుడు ఇదంతా చెప్పారు. అసలు విషయం తప్ప మిగిలింది చెప్పారు. మీరు ఏమీ చెయ్యలేదని చెప్పారు. వడ్డీ రాయితీని ముందు ఎన్.టి రామారావు గారు ఇచ్చారని చెబుతున్నాను. అయిదున్నర పర్సెంట్ ఇచ్చిన విషయాన్ని గుర్తుచేస్తున్నాను. మంత్రి గారు ఎంత తక్కువ మాట్లాడితే అంత బాగుంటుందని ఆయన తెలుసుకోవాలి. ఎందుకంటే, ప్రొడక్టీవిటీ తగ్గింది, ఏరియా తగ్గింది. డిపెన్‌డెన్సీ స్టేజ్‌కి దిగజార్చి, మేము ఏదో చేస్తున్నాము అని చెప్పుకొని ఎవరినీ భ్రమింపచెయ్యలేరు. మేము ఒక్కటే డిమాండ్ పెడుతున్నాను. రైతులు 31 వేల కోట్లరూపాయలు బ్యాంకుల నుండి తీసుకున్నారని చెబుతున్నారు. ఇది 23 పర్సెంట్ అనుకుంటే, మిగిలిన 77 పర్సెంట్‌తో లక్ష కోట్ల రూపాయలు అవుతుంది. ఈ రుణాల బారి నుండి రైతులను కాపాడడానికి, రాష్ట్ర ప్రభుత్వం కాని, కేంద్రప్రభుత్వం కాని ముందుకు రావాలి. మొత్తం రుణాలను మాఫీ చెయ్యాలనే తీర్మానాన్ని శాసనసభలో ప్రవేశపెట్టడానికి ప్రభుత్వం ముందుకు రావాలని కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, నాకు అవకాశం ఇచ్చినందుకు మీకు కృతజ్ఞతలు. మంత్రి గారేమో నేను అవుట్ కాలేదని అంటున్నారు, తొండి మాటలు చెప్పొద్దని చెబుతున్నాను. మార్కెట్ దోపిడీ విపరీతంగా ఉంది. అప్పుల గురించి మాకు సంకేతాలు అందాయని చెబుతున్నారు. పత్తి ధర పెరిగింది, మీకు సంకేతాలు అందలేదా? మార్కెట్ దోపిడీని ఎందుకు అరికట్టలేకపోయారు? కౌలు రైతులకు సంబంధించి మాట్లాడుతూ మాది బెంగాల్ సిస్టమ్ వంటిది కాదని చెబుతున్నారు. బెంగాల్‌లో ఆరు సార్లు మా పార్టీ గెలిచింది సోదరా ! ఏడవ సారి కూడా గెలుస్తారు. కౌలు రైతులకు రక్షణ కల్పించారు, వాళ్ల పని వాళ్లు

చేస్తున్నారు, మీ పార్టీ అక్కడ ఉంది, మీ పార్టీ పని మీరు చేస్తున్నారని అంటున్నారు. అదంతా ఎందుకు? కౌలు రైతులకు సంబంధించిన విషయంలో అఖిల పక్ష రైతులను లేదంటే మీ పార్టీ రైతులనే పిలవండి. పిలిచి, మాఫీ కోసం మాట్లాడండి. అగ్రికల్చర్ డిమాండ్స్ చర్చకు రాలేదని ఆ కసి అంతా మీ మీద తీర్చుకున్నారు సార్.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, మిత్రుడు కేశవ్ ప్రొడక్టీవిటీ తగ్గిందని అంటున్నారు. అసెంబ్లీ ఉన్నదే డిబేట్‌కి. వాళ్ల ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు అంటే 2002-2003 సంవత్సరంలో 106 లక్షల మెట్రిక్ టన్నుల ప్రొడక్టీవిటీ ఉంది. ఈరోజు దానిని 200 లక్షల మెట్రిక్ టన్నులుగా రైతుల సహకారంతో మేము సాధించబోతున్నాము. ప్రొడక్టీవిటీ తగ్గితే అది సాధ్యం అవుతుందా? ఏరియా తగ్గితే ఇది సాధ్యం అవుతుందా? అప్పులు దొరకక, ఇన్‌పుట్స్ దొరకకనే సాధ్యం అవుతుందా? ఊరికే కళ్లు మూసుకొని మాట్లాడడం మంచిది కాదు. రైతులకు ఈ ప్రభుత్వం సహకరిస్తుంది. ఆ భగవంతుడు కూడా కురుణిస్తున్నాడు కాబట్టి ప్రొడక్టీవిటీ, ప్రొడక్షన్, ఏరియా పెరిగాయి. ఈరోజు రెండు వందల లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సాధించగలుగుతున్నాము. వారు ఏదో తీర్మానం అంటున్నారు. తీర్మానం అవసరం లేదు. భారతప్రభుత్వం అక్కడ ప్రో యాక్టీవ్‌గా ఉంది. ఇప్పటికే మేము అన్ని చర్యలు తీసుకున్నాము. Let us not try to fishing in trouble water. వాళ్లు ఇచ్చిన తరువాత రైతును ఏ విధంగా ఆదుకోవాలో ఆ విధంగా ఈప్రభుత్వం ఆదుకుంటుదని ఈ సభ ద్వారా రాష్ట్రంలో ఉన్నటువంటి రైతాంగానికి తెలియజేస్తున్నాను.

MR. SPEAKER: Question No. 272(9088) has been withdrawn by the Member.

## జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు

ప్రశ్న నెం. 273(9404 – జి)

సర్వశ్రీ కె. కళా వెంకట్రావు(పునుకూరు), సిహెచ్. రాజేశ్వరరావు(సిరిసిల్ల), పి. కేశవ్, నాగం జనార్ధన రెడ్డి – గౌరవనీయులైన గ్రామీణాభివృద్ధి, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆంధ్రప్రదేశ్, స్వయం సహాయక గ్రూపుల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ. రాష్ట్రంలో ఉపాధికల్పనా హామీ పథకం అమలు కోసం ఇప్పటివరకూ ఎంత మొత్తం ఖర్చు చేయడమయింది,

ఆ. ఎంతమంది వ్యక్తులకు పని దినాలను కల్పించడమయింది, ఆ విధంగా ఇప్పటివరకూ ఎన్ని పని దినాలను ఏర్పాటు చేయడమయింది,

ఇ. రాష్ట్ర మంతటా సదరు పథకాన్ని అమలు చేయడంలో చోటు చేసుకున్న అవనీతి పద్ధతులు, అవకతవకలు ప్రభుత్వ దృష్టికి వచ్చాయా,

ఈ. అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి?

**జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం శాఖ మంత్రి (శ్రీ జి. చిన్నారెడ్డి ) ః**

అ. రూ. 2,314 కోట్ల మొత్తాన్ని ఇప్పటి వరకూ ఖర్చు చేయడమయింది.

ఆ. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద ఇప్పటివరకూ 78x4 లక్షల మంది వ్యక్తులకు ఉపాధిని కల్పించి, 23.61 కోట్ల పని దినాలను కల్పించడమైనది.

ఇ. 525 మండలాలలో 10,198 గ్రామ పంచాయతీలలో సామాజిక తనిఖీ నిర్వహించడమయింది. ఈ తనిఖీలో రు. 150 కోట్ల మేర అవకతవకలు జరిగిన కొన్ని కేసులను గుర్తించడం జరిగింది. సదరు మొత్తంలో సామాజిక తనిఖీ కోసం నిర్వహించిన గ్రామ సభలలోనే రు. 102 కోట్ల మొత్తాన్ని రికవరీ చేయడమయింది.

ఈ. 1326 మంది క్షేత్ర అధికారులపై చర్య తీసుకోవడమయింది. తప్పిదాలకు పాల్పడిన క్షేత్ర అధికారుల నుండి ఇప్పటివరకూ రు. 1.02 కోట్లు దుర్వినియోగమైన పైకాన్ని వసూలు చేయడమయింది.

శ్రీ కె. కళావెంకట్రావు : అధ్యక్షా, మంత్రి గారు సమాధానం చెబుతూ రు. 2,314 కోట్ల మొత్తాన్ని ఇప్పటి వరకూ ఖర్చు చేయడం జరిగిందని చెప్పారు. ఉపాధి హామీ పథకం ద్వారా వంద రోజుల పని కల్పించాలి. వంద రోజుల పని కల్పించాలని కోరుకున్న వారు ఎన్ని కోట్ల మంది ఉన్నారు? అందులో ఎంత మందికి పని కల్పించారు? పని చేసినందుకు ఇంత అమౌంట్ అని ఉంటుంది. ఆ అమౌంట్‌ని ఇవ్వకుండా, చాలా తక్కువ అమౌంట్ ఇస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఆ అమౌంట్‌ని ఏ విధంగా ఇస్తున్నారో మంత్రి గారు క్లారిఫై చెయ్యాలి. అలాగే 15 రోజులలో పని ఇవ్వాలనే నిబంధన ప్రకారం ఎంత మందికి పని ఇవ్వగలిగారు? మిగతా వారికి ఏ విధంగా పని కల్పించారు? యంత్రాలతో 80 శాతం పని జరిగినట్లుగా సమాచారం ఉంది. ఓన్లీ 20 పర్సెంట్ మాత్రమే కూలీల చేత చేయించారనే కల్పించారనే ఆరోపణ ఉంది. ఈ విషయం పై మంత్రి గారు సమాధానం చెప్పాలి. ఇంతవరకూ 78.4 లక్షల మందికి అవకాశం కల్పించామని చెబుతున్నారు.
ఉ.9.50

మీరు కొంతమందికే పని కల్పించారు. ఇంకా మిగిలినవారికి ఎందుకు పని కల్పించలేకపోయారో చెప్పాల్సిందిగా మంత్రిగారిని మీద్వారా కోరుతున్నాను. అలాగే సోషల్ ఆడిట్ రిపోర్టులో కూడా అనేకమైన అవకతవకలు జరిగాయని తేలింది. సోషల్ ఆడిట్‌లో మీకు వచ్చిన సమాచారం ఏమిటో తెలియజేయాలని మంత్రిగారిని కోరుతున్నాను. మరల సెకండ్ సప్లిమెంటరీ అడగడానికి అవకాశమివ్వాలని మిమ్మల్ని కోరుతున్నాను.

శ్రీ జి.చిన్నారెడ్డిః అధ్యక్షా, గౌరవసభ్యులు కళావెంకటరావుగారు సప్లిమెంటరీలు అడిగారు. ఈ రాష్ట్రంలో జాతీయ ఉపాధి హామీ పథకం చాలా చక్కగా, పకడ్బందీగా అమలు చేయడమవుతున్నది. మన రాష్ట్రంలో ఈ పథకం అమలవుతున్న తీరును గమనించి దేశంలోని ఇతర రాష్ట్రాలు కూడా ఈ విధానాన్ని అమలు చేయాలని వారు కూడా ప్రయత్నాలు చేస్తున్నారు. మన రాష్ట్రంలో ఇంతవరకు మాకు పని కావాలని అడిగిన 50,80,397 కుటుంబాలు వారి పేర్లు నమోదు చేసుకున్నారు. అలా పేర్లు నమోదు చేసుకున్న వారందరికీ ఉపాధి హామీ పథకం కింద పని కల్పించడం జరిగిందని మనవిచేస్తున్నాను. ఈ రాష్ట్రంలో మనం చట్టంలో పొందుపరచిన విధంగా సంవత్సరంలో కనీసం వంద రోజులు పని చూపించాలనే నిబంధన పెట్టాం. ఆ విధంగా సంవత్సరంలో వంద రోజులు పని కావాలని నమోదు చేసుకున్న కుటుంబాలపరంగా మనం లెక్కిస్తే నాలుగు లక్షల మూడు వందల డెబ్బైనాలుగు ఉన్నాయి. దీనిలో భాగంగా కనీస వేతనంగా రోజుకు ఎనభై రూపాయలు చెల్లించాలని చట్టంలో పొందుపరచాం.

రాష్ట్రవ్యాప్తంగా రోజువారీ వేతనంగా ఇస్తున్న సగటును చూస్తే రోజుకు రూ.81.89 పైసలు అవుతుంది. అదే విధంగా పేరు నమోదుచేసుకున్న వారికి పదిహేను రోజులలోపు పని చూపించలేకపోతే వారికి నిరుద్యోగ భృ

తి ఇస్తున్నారా అని గౌరవసభ్యులు అడిగారు. ఆ మాదిరిగా అడిగిన ప్రతి ఒక్కరికి పని కల్పిస్తున్నాం కాబట్టి, పదిహేను రోజులలో అడిగిన వారందరికీ పని చూపిస్తున్నాం కాబట్టి నిరుద్యోగ భృతి ఇచ్చే అవకాశం లేదని చెబుతున్నాను. అదే విధంగా సోషల్ ఆడిట్ గురించి గౌరవసభ్యులు అడిగారు. మన రాష్ట్రంలో ఇప్పటివరకు 525 మండలాలలో 10198 గ్రామ పంచాయితీలలో సోషల్ ఆడిట్‌ను పూర్తి చేయడం జరిగింది.

జాతీయ ఉపాధి హామీ పథకాన్ని మన రాష్ట్రంలో మొదటి విడతగా పదమూడు జిల్లాల్లో ఈ కార్యక్రమం ప్రారంభించగా ఆయా జిల్లాల్లో సోషల్ ఆడిట్ కార్యక్రమం దాదాపు పూర్తి కావచ్చింది. మన రాష్ట్రంలో జరుగుతున్న సోషల్ ఆడిట్ ప్రక్రియను మిగతా రాష్ట్రాలు కూడా వారి వారి రాష్ట్రాలలో అమలుపరచడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఈ సోషల్ ఆడిట్ పద్ధతి హౌసింగ్ అలాట్‌మెంట్‌లో కాని, పెన్షన్ల మంజూరు, పంపిణీలో గానీ, ఇందిరప్రభ కార్యక్రమంలో కూడా సమర్థవంతగా పనిచేస్తున్నదని రిపోర్టులు ఉన్నాయి. కావున ఆ విధంగా అమలుచేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ కె.కళా వెంకటరావు: అధ్యక్షా, మంత్రిగారు సమాధానమిస్తూ, జాతీయ ఉపాధి హామీ పథకం అమలులో అవకతవకలు జరగలేదని, పేర్లు నమోదుచేసుకున్నవారికి నూరు రోజులు పని కల్పించామని, అందువలన నిరుద్యోగ భృతి చెల్లించనక్కరలేదని చెప్పారు. మంత్రిగారు ఇలా చెప్పడం పూర్తిగా వాస్తవ విరుద్ధం. ఎందుకంటే ఈ పథకం కింద 2006-07లో 1188 కోట్ల రూపాయలు విడుదల కాగా 703 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు అయిందని మంత్రి చిన్నారెడ్డిగారు 5.11.2007వ తేదీన సభకు తెలియజేశారు. నూటికి నూరు శాతం అడిగినవారందరికీ పని కల్పిస్తున్నామని అందువల్ల నిరుద్యోగ భృతి చెల్లించనవసరంలేదని చెప్పారు. అది ఎంతవరకు సమంజసమో తమరు కూడా ఆలోచించాలని కోరుతున్నాను. కేంద్ర మంత్రి శ్రీ పాటిల్‌గారు దేశంలో జాతీయ ఉపాధి హామీ పథకం సక్రమంగా అమలుపరుస్తున్న రాష్ట్రాలలో మన రాష్ట్రం 22వ రాష్ట్రంగా ఉందని రాజ్యసభలో తెలియజేశారు. కానీ ఇక్కడ మంత్రిగారు మాట్లాడుతూ సోషల్ ఆడిట్ పెట్టాం, వచ్చిన నిధులను సక్రమంగా వినియోగిస్తున్నాం, పూర్తిగా ఖర్చు సేస్తున్నామని చెబుతున్నారు. రాజ్యసభలో కేంద్ర మంత్రి పాటిల్‌గారు తెలియజేసిన విషయంగానీ, ఈ పథకానికి సంబంధించిన కేంద్ర మంత్రిగారు గత మే నెలలో తెలియజేసిన విషయాన్ని తెలియజేసినందున, ఈ పథకం మన రాష్ట్రంలో సక్రమంగా అమలుజరగడంలేదని మీద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

అదే విధంగా సోషల్ ఆడిట్ గురించి మంత్రిగారు చెబుతున్నారు కానీ, జాతీయ ఉపాధి హామీ పథకం నిధులను రాష్ట్ర ప్రభుత్వం జీవో నంబరు.386 విడుదలచేసినందున ఇతరాలకు ఏవిధంగా మళ్లిస్తున్నారో తెలుస్తుంది. యాభై శాతం నిధులను ఇందిరమ్మ సభలద్వారా అమలుచేయమని, 5 లక్షలలోపు విలువకల పనులను నామినేషన్ పద్ధతిలో ఇవ్వమని ఆ జీవోలో స్పష్టంగా తెలియజేశారు. ఈ విధంగా చేస్తున్నందున ఈ నిధులు ఎక్కడికి వెళుతున్నాయో అర్థం కావడంలేదు. ఈ రోజున రాష్ట్రంలో ఏ పథకం ప్రవేశపెట్టినా, గృహనిర్మాణం గానీ, చిన్ననీటి వనరుల పథకంగానీ అన్ని ప్రయోజనాలు మూడు రంగుల కండువా వేసుకున్న వారికే వెళతున్నాయని అందరికీ తెలుసు. అలాగే జాతీయ ఉపాధి హామీ పథకానికి తూట్లు పొడిచి 5 లక్షలవరకు విలువగల పనులను నామినేషన్ పద్ధతిలో ఏ విధంగా ఇవ్వవచ్చునని జీవోలు విడుదలచేసి, ఏ విధంగా ఇస్తున్నారని అడుగుతున్నాను. అలాగే ఈ పథకం కింద సిమెంట్ పనులు కూడా చేయవచ్చునని ప్రభుత్వ ఉత్తర్వులో పొందుపరచడంవల్ల ఈ జాతీయ ఉపాధి హామీ పథకం కాంగ్రెస్ పార్టీ వారి ఉపాధి హామీ పథకంగా మార్చడం జరిగింది. కావున కాంగ్రెస్ పార్టీ వారికే ఈ పథకంవల్ల ప్రయోజనం కలుగుతుందని

తేటతెల్లమవుతోంది. ఈ పథకం కింద పనులలో యంత్రాలను ఉపయోగించకూడదని స్పష్టంగా ఉత్తర్వులలో ఉన్నా కూడా ఎనభై శాతం పనులను మెషినరీతో చేస్తున్న విషయాన్ని కూడా గమనించాలని కోరుతున్నాను.

అదే విధంగా పీఆర్ఐఏ వారు చేసిన అధ్యయనంలో తేలిన అవకతవకలను కూడా మీద్వారా ప్రభుత్వానికి, సభకు, రాష్ట్ర ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత ఉంది. పార్టిసిపేటరీ రీసెర్చ్ ఇన్ ఏసియా అనే సంస్థ జాతీయ ఉపాధి హామీ పథకం అమలు తీరును అధ్యయనం చేసింది. వారి అధ్యయనంలో తేలిన విషయాలను వారు విశదంగా తెలియజేశారు. ఉపాధి హామీ పథకంకోసం పేరు నమోదు చేసుకున్న కుటుంబాలలో కేవలం ఆరు శాతం కుటుంబాలకు మాత్రమే నూటికి నూరు రోజులు పని దొరికింది. పేర్లు నమోదు చేసుకున్న కుటుంబాలు 44 శాతం ఉండగా, అందులోనూ 27 శాతం కుటుంబాలకు మాత్రమే పని కల్పించడం జరిగింది. చట్టంలో నిర్దేశించిన గడువు అనగా పదిహేను రోజులలోపుల 66 శాతం కుటుంబాలకు పని దొరకలేదు. అందులోనూ నూటికి 42 శాతం కుటుంబాలకు నిర్దేశించిన వేతనం కంటే తక్కువ ఇచ్చారు. నిబంధల ప్రకారం 15 రోజులలోపు వేతనం చెల్లించవలసి ఉండగా 54 శాతం కుటుంబాలకు గడువులోపల చెల్లించలేకపోయారు. ఈ విషయాలన్నీ మేమూ, వారు చెప్పింది కాదు. పీఆర్ఐఏ చెప్పిన ఈ విషయాలు కావున వీటిని ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని సరైన మార్గంలో ఈ అమలుపరచాలని, మూడు రంగుల కండువాలు ధరించినవారికి, రాజకీయ నాయకులు, బడా నాయకులు కాకుండా, ఈ పథకాన్ని సక్రమంగా, పద్ధతిగా అమలుచేయాలని మీద్వారా కోరుతున్నాను. అనంతపురం, కడప, నిజామాబాద్, విజయనగరం తదితర జిల్లాల్లో అనేకమైన అవకతవకలు జరిగాయని ప్రభుత్వం దృష్టిలో ఉంది. ఈవిధంగా అవకతవకలు జరగడానికి కారకులైన రాజకీయ నాయకులు ఎవరు?

ఉ.10.00

ఇక్కడ ఉండే రాజకీయ నాయకులు ఎవరు? వారి తాలూకు ఇన్‌ఫ్లూయెన్సు ఏమిటి? వారి కింద ఉండే కార్యకర్తలు ఏ విధంగా ఈ పథకానికి తూట్లు కొట్టి దీన్ని స్వాహా చేస్తున్నారనే విషయాన్ని కూడా చర్చించాల్సిన అవసరం ఉందని తమ ద్వారా తెలియచేస్తున్నాను. కొన్ని జిల్లాలలో కలెక్టర్లు చెబుతున్నారు, ఈ ఏడాది కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో చాలా తక్కువ డబ్బు కేటాయించింది. మేము ఈ ఉపాధి హామీ పథకం క్రింద కోరిన వారందరికీ ఇవ్వలేక పోయినా కొద్ది మందికే ఇస్తున్నా వారు కేంద్రప్రభుత్వం కేటాయించే సొమ్ము చాలదు. ఇది నెలరోజులకో, రెండు నెలలకో సరిపోయే స్థితిలో ఉంది. ఈ డబ్బు గురించి చాలా ఆందోళన జిల్లా కలెక్టర్లలో ఉంది. కేంద్ర బడ్జెట్‌లో ఎంత పెట్టారు? మనం ఎంత కోరాం? ఈ నాలుగు సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వం ఎంత పంపించింది? ఎంత ఖర్చు చేశారు? సోషల్ ఆడిట్‌లో జరిగిన అవకతవకలు అదే విధంగా పిఆర్ఐఏ సంస్థ అధ్యయనం చేసిన దాంట్లో సోషల్ ఆడిట్ వీళ్లు చేసిన దానికి వారు చేసిన దానికి గల వ్యత్యాసం కూడా సభ పూర్తిగా తెలుసుకోవాలి. కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది ఎందుకు తక్కువ బడ్జెట్ కేటాయించింది? ఈ పథకాన్ని ఉపసంహరించుకొనే సూచనలు ఏవన్నా రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చారా?

డా.జి.చిన్నారెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగినట్లుగా ఈ జాతీయ ఉపాధి హామీ పథకం చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం సెప్టెంబరు, 2005 లో పార్లమెంటులో చట్టం చేయడం జరిగింది. దాని తరువాత దేశ వ్యాప్తంగా 200 జిల్లాలలో ఈ కార్యక్రమాన్ని అమలు చేయాలని నిర్ణయించారు. మన రాష్ట్రంలో 13 జిల్లాలలో ఈ కార్యక్రమాన్ని అమలు చేయాలని నిర్ణయించి దేశం మొత్తానికి ఈ కార్యక్రమాన్ని 2.2.2006 నాడు అనంతపూర్ జిల్లాలోని బండ్లపల్లి అనే గ్రామంలో ప్రారంభించడం జరిగిందనే మాట కూడా నేను సవినయంగా

సభ దృష్టికి తీసుకు వస్తున్నాను. జాతీయ ఉపాధి హామీ చట్టం చేసి పనలు మొదలు పెట్టి రెండు సంవత్సరాలు పూర్తి కావస్తుందనే మాట కూడా నేను సవినయంగా మనవి చేస్తున్నాను. ఈ రెండు సంవత్సరాల్లో కూడా మన రాష్ట్రానికి ఇప్పటి వరకూ రు.2700 కోట్లు ఈ పథకం క్రింద విడుదల కావడం జరిగింది. ఈ రు.2700 కోట్లలో ఈనాటి వరకూ రు.2437 కోట్లను మనం ఖర్చు చేయడం జరిగిందని మనవి చేస్తున్నాను. ఎందుకంటే మొదటి దశలో 13 జిల్లాలు మాత్రమే ఉన్నాయి. దాని తరువాత రెండవ సంవత్సరం అనగా 01.04.2007 మరొక 6 జిల్లాలకు ఈ పథకాన్ని వర్తింప చేయడం జరిగింది. 01.04.2007 నుంచి రాష్ట్రంలోని 19 జిల్లాలలో ఈ కార్యక్రమం అమలు అవుతున్నది. మొదటి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని కొత్తగా ప్రవేశ పెట్టడం వలన వలన విధి విధానాలు మనం తయారు చేసుకోవడం, అవగాహన కల్పించడానికి సమయం సరిపోక పోవడం వలన మొదటి సంవత్సరం కేవలం రు.648 కోట్లు మాత్రమే మనం ఖర్చు పెట్టగలిగాం. ఈ సంవత్సరం దాదాపుగా రు.17,888 కోట్లు మనం ఖర్చు పెట్టడం జరిగింది. వచ్చే సంవత్సరానికి బడ్జెట్‌లో రు.3000 కోట్లు కేటాయించి ఈ కార్యక్రమాన్ని 01.04.2008 నుంచి మిగిలిన మూడు జిల్లాలు కూడా కలవబోతున్నాయి. ఆ విధంగా ఒక్క హైదరాబాదు తప్ప 22 రూరల్ జిల్లాలలో ఈ జాతీయ ఉపాధి హామీ కార్యక్రమం మొదలు కాబోతుందని తమ ద్వారా సభ దృష్టికి తీసుకు వస్తున్నాను. ఈ 22 జిల్లాలలో ఈ కార్యక్రమాన్ని అమలు చేయడానికి రు.3000 కోట్లు అనగా కేంద్ర ప్రభుత్వం రు.2700 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం తన పది శాతం వాటా క్రింద రు.300 కోట్లు కేటాయిస్తున్నది. ఆ ప్రకారంగా రు.3000 కోట్లతో ఈ సంవత్సరం పనులు చేయడానికి అవకాశం ఉందని తమ ద్వారా సభ దృష్టికి తీసుకు వస్తున్నాను.

ఈ పనులలో ముఖ్యంగా కేవలం కూలీ చూపించడమే కాకుండా వారిద్వారా చాలా పెద్ద యెత్తున గ్రామాలకు ఉపయోగ పడే పనులు గానీ, ఈ సమాజానికి ఉపయోగ పడే పనులు గానీ చేయడం జరుగుతున్నది. ఈకార్యక్రమం క్రింద 131942 ఎకరాల్లో ఉద్యానవన పంటలు వేయడం జరిగింది. ల్యాండు డెవలప్‌మెంట్ క్రింద 167440 ఎకరాలు ల్యాండు డెవలప్ చేయడం జరిగింది. దాని తరువాత టాంక్ బెడ్‌లో ఉండే ఒండ్రు మట్టి సీట్ అప్లికేషన్ 121738 ఎకరాలకు చేయడం జరిగింది. దాని తరువాత రైతుల పొలాలలో 465386 ఎర్తన్ బండింగ్ చేయడం జరిగిందనే మాటను మనవి చేస్తున్నాను. పెబుల్ బండింగ్ 37000 ఎకరాల్లోనూ, స్టోన్ బండింగ్ 12518 ఎకరాల్లో చేయడం జరిగింది. ఫామ్ పాండ్స్ 36100 తీసుకోవడం జరిగింది. మైనర్ ఇరిగేషన్ టాంకులు తీసుకోవడం జరిగింది. మినీ పెర్కొలేషన్ ట్యాంకులు 7973 తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రోడ్ల నిర్మాణం కింద రోడ్లు 1668 కిలో మీటర్లు నిర్మాణం చేయడం జరిగింది. గ్రామాలలో ఉండే చెరువులకు ఫీడర్ ఛానల్స్ రిపేర్ చేయడం గానీ, నిర్మాణం చేయడం గానీ 9860 కిలో మీటర్లు తీసుకోవడం జరిగింది. దాని తరువాత ఓపెన్ వెల్స్‌లో రీస్టోరేషన్ గానీ డీపెనింగ్ ఆఫ్ వెల్స్ 10764 తీసుకోవడం జరిగింది. చాలా చక్కగా ఈ కార్యక్రమాలు రాష్ట్రంలో అమలు అవుతున్నాయి. రాష్ట్రంలో అమలు అవుతున్న ఈ కార్యక్రమం గురించి ఈ మధ్య ఔట్ లుక్ అనే రెప్యూటెడ్ మ్యాగజైన్ ఫిబ్రవరి 2008 ఎడిషన్‌లో చాలా గొప్పగా ఈ కార్యక్రమం గురించి రాయడం జరిగింది. మిస్టర్ జీన్‌రీజ్ అనే ఒక నేషనల్ లెవల్ యాక్టివిస్ట్ సెంట్రల్ గవర్నమెంట్ ఎంప్లాయిమెంటు కౌన్సిల్‌లో మెంబరుగా ఉండే వ్యక్తి హిందూ ఆంగ్ల దినపత్రికలో 11.01.08 లో వారు రాసిన వ్యాసం ద్వారా చాలా గొప్పగా ఈ కార్యక్రమం అమలు అవుతున్నదనే మాటను వారు చెప్పడం జరిగింది. NDTV కూడా ఈ మధ్య NREGS ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న కార్యక్రమం పైన ఒక స్పెషల్ స్టోరీ 02.02 .2008 నాడు టెలికాస్ట్ కావడం జరిగిందనే మాట కూడా నేను మనవి చేస్తున్నాను.

ఈనాడు ప్రధాన మంత్రి గారు కానీ ప్లానింగ్ కమీషన్ డిప్యూటీ ఛైర్మన్ మాంటెక్‌సింగ్ ఆహ్లువాలియా గారు గానీ ఈ మధ్య పార్లమెంటు సభ్యులు, అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాహుల్ గాంధీ గారు ప్రధానమంత్రి గారిని ఈ మధ్యనే రెండు పర్యాయాలు కలసి ఆంధ్రప్రదేశ్‌లో అమలు అవుతున్న జాతీయ ఉపాధి హామీ కార్యక్రమాన్ని అదే పద్దతిలో దేశంలో ఉండే మిగతా అన్నీ ప్రాంతాలలో కూడా అమలు చేస్తే మంచి ఫలితాలు వస్తాయనే మాటను చెప్పడం జరిగింది. కాబట్టి దయ ఉంచి నేను మిమ్మల్ని కోరేదేమంటే, రెండు సంవత్సరాలుగా ఈ కార్యక్రమంలో ఎక్కడా కూడా కాంట్రాక్టర్లు గానీ, మిషనరీ గానీ, పార్టీ కార్యకర్తలకు గానీ ప్రమేయం లేకుండా నేరుగా కూలీలకే ఆ డబ్బు చెల్లించడం జరుగుతుంది. ఈ కార్యక్రమం మొదలు కావడానికి ముందు పోస్టాఫీసులలో కేవలం 10 లక్షల అకౌంట్లు ఉండేవి. ఈ కార్యక్రమం మొదలు అయిన తరువాత పోస్టాఫీసులలో 65 లక్షల అకౌంట్లు ఓపెన్ చేయడం జరిగిందనే మాట కూడా మీకు మనవి చేస్తున్నాను. చాలా పారదర్శకంగా, మధ్యవర్తి ప్రమేయం లేకుండా వారు చేసిన కూలీకి వారి శ్రమ ప్రతిఫలంగా వారి కూలీ మొత్తాన్ని పోస్టాఫీసుల ద్వారా లేకుండా అందుబాటులో ఉండే బ్యాంకుల ద్వారా నేరుగా వారికే చె ల్లించడం జరుగుతుంది. రేపు రాబోయే కాలంలో ఇంకా పారదర్శకంగా, వేగవంతంగా ఈ కూలీని చెల్లించాలని స్మార్ట్‌కార్డ్ పద్ధతి కూడా అమలు చేయబోతున్నాం. ప్రస్తుతానికి కరీంనగర్ జిల్లాలోని రెండు మండలాలలో, వరంగల్ జిల్లాలలో ఆరు మండలాలలో అమలు అవుతున్నది. ఏప్రిల్ రెండు నుంచి 6 జిల్లాలలో ఈ కార్యక్రమాన్ని మొదలు పెట్టి ఒక సంవత్సరంలో రాష్ట్రంలో ఉండే 22 జిల్లాలలో స్మార్ట్ కార్డ్ పద్ధతిలో ఒక్క వారంలోపు పని చేసుకునే కూలీలందరికీ కూలీ అందే విధంగా ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. గౌరవ ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి గారు ఈ పనుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ ఎక్కడా కూడా అవినీతి, అక్రమాలు జరుగకుండా, పార్టీ కార్యకర్తల ప్రమేయం లేకుండా, మిషనరీ ప్రమేయం లేకుండా, కాంట్రాక్టరు ప్రమేయం లేకుండా ఈ కార్యక్రమాన్ని అమలు చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. నేను కొత్తగా చెప్పాల్సిన అవసరం లేదు, గత ప్రభుత్వ హయాంలో పనికి ఆహార పథకం ఏ మాదిరిగా దుర్వినియోగమయిందో నేను చెప్పవలసిన అవసరం లేదు. అందుకనే మన ముందు అలాంటి విషయాలు ఉన్నాయి కాబట్టి అలాంటి అవకతవకలకు తావు ఇవ్వకుండా చాలా పారదర్శకంగా, నిజాయితీగా ఈ కార్యక్రమాన్ని అమలు చేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. దయచేసి మీరందరూ సహకరించవలసిందిగా తమ ద్వారా సభ్యులందరినీ కోరుతున్నాను.

MR.SPEAKER Question No.274(9207) has been with drawn at the request of the Member.

(Interruption)

That' enough it is already 10.10 now.

శ్రీ కె.కళా వెంకట్రావు : సార్ 386 జీఓ ఇష్యూ చేశారు. దాని ద్వారా అవినీతి జరుగుతున్నది. ఇది మూడు రంగుల కండువా వేసుకొనే వారికే ఇస్తున్నారని చెప్పే విషయంలో మంత్రి గారు జీఓ గురించి సమాధానం చెప్పకుండా తోటల పెంపకం చేసామంటున్నారు, తోటలు ఎవరు వేసారు సార్? మంత్రులు వేసారు? ఎంఎల్ఏలు వేసారు? గ్రామంలో ఎవరైతే పెద్దవారు ఉన్నారో వారు వేసారు. వాళ్ల పొలాలలో వారు తోటలను వేసుకొంటే కూలీలకు పని కల్పించామని చెప్పే దుస్థితిలో ఈ ప్రభుత్వం ఉందంటే నవ్వాలి సార్. ప్రజలకు సమాధానం చెప్పాలి. తోటలు వేస్తే డబ్బులిస్తారు. కూలీలకు పని చేయాల్సిన నిబంధనలుంటే తోటలు వేసామని చెబుతున్నారు.

ఉ.10.10

అదే విధంగా శ్రీ రాజీవ్‌గాంధీగారబ్బాయి రాహుల్ గాంధీ గురించి చెబుతున్నారు. ఆయన కేంద్రప్రభుత్వములో మంత్రిగారా? మంత్రిగారు స్వయంగా 22వ రాష్ట్రంగా చెబుతున్నారు. ఇందులో రెండువేల కోట్లరూపాయలలో more than 60% మూడు రంగుల కండువాలు వేసుకున్నవాళ్లకు వెళ్లిపోయింది. దీనికి మూల్యం చెల్లించవలసిన ఉందని కాంగ్రెస్ కార్యకర్తలకు తమద్వారా మనవి చేస్తున్నాను.

MISTER SPEAKER : Now we will close the matter. Reply on the G.O

శ్రీ జి. చిన్నారెడ్డి ః గౌరవ సభ్యులు కళావెంకట్రావుగారంటే నాకు చాలా గౌరవం ఉంది అధ్యక్షా. నేను తమద్వారా ఆయనను ఒకటే ప్రశ్న సూటిగా అడుగుతున్నాను. మీ హయాంలో అమలుచేసిన పనికి ఆహార పథకం కంటే ఇది మెరుగ్గా ఉందా? లేదా? దాని గురించి ఒకసారి మీరే ఆత్మవిమర్శ చేసుకోమని కోరుతున్నాను. మేము ఎక్కడా కూడా జి.వోను అతిక్రమించి చెయ్యలేదు. చిన, సన్నకారు రైతులు ఉద్యానవన పంటలు వేసుకోవడానికి నేషనల్ హార్టికల్చర్ మిషన్ , స్టేట్ హార్టికల్చర్ మిషన్ ద్వారా 70% సబ్సిడీ ఇస్తున్నారు. జాతీయ ఉపాధి హామీ క్రింద మిగిలిన 30 % కూడా సబ్సిడీ ఇచ్చి మొక్కలు నాటడం, నీళ్లు పట్టడానికి కావలసినటువంటి కూలీ డబ్బులను కూడా ఇస్తూ నూరు శాతం సబ్సిడీ తో ఉద్యానవన పంటలకు చిన్న సన్నకారు రైతులకు ఎస్‌సి, ఎస్‌టి, బిసి రైతులు వేసుకునే విధంగా ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది.

## సిరిసిల్ల మండలంలో సమగ్ర త్రాగునీటి సరఫరా పథకం

ప్రశ్న నెం.275( 9404 -వి)

శ్రీ కె.లింగయ్య (నేరెళ్ల)- గౌరవనీయులైన గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) నేరెళ్ల నియోజకవర్గం సిరసిల్ల గ్రామీణ మండలంలో సమగ్ర త్రాగునీటి సరఫరా పథకం కరింద ప్రతి ఇంటికీ కుళాయి రలెక్షనును ఇవ్వాలనే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద వుందా?

ఆ) అయితే, దానిని ఎప్పటిలోగా అమలు పరచడం జరుగుతుంది ?

**గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రిగారు (శ్రీ పి.వెంకటేశ్వరరావు)ః**

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ కె. లింగయ్య ః అధ్యక్షా, మన గ్రామీణ మంచినీటి శాఖామాత్యులు లేదండీ, ఈ ప్రశ్న ఉత్పన్నం కాదండీ అని అన్నారు. కానీ మన ముఖ్యమంత్రిగారు పాదయాత్ర చేసుకుంటూ నా నియోజకవర్గం మీదుగా వచ్చినప్పుడు నేరెళ్ల నియోజక వర్గానికి సాగునీరు -త్రాగునీరు ఇస్తామని సభాముఖంగా వాగ్దానం చేశారు. ముఖ్యమంత్రిగారు చెప్పిన విషయాన్ని కూడా పాటించకపోతే ఇంక ఎవరు చెపితే పాటిస్తారు? కరీంనగర్ జిల్లాలో గ్రామీణ మంచినీటి సౌకర్యాలు కల్పించడానికి ప్రభుత్వం కోట్లాది రూపాయిలు వెచ్చించింది. ఇది శాసన సభ రిజర్వ్‌డ్ కాన్స్టిట్యూయన్సీ అని ఇవ్వడం లేదా? నేను ఎస్‌సి ని కాబట్టి నా నియోజకవర్గానికి సాగునీరు ఇవ్వడం లేదా? మంత్రిగారు సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను. గత ప్రభుత్వం

ఇల్లందుకుంట మండలంలో ఉన్న 26 గ్రామాలలో 15 గ్రామాలకు అప్పుడు స్కీం ఇచ్చింది. మేము ఎంత బ్రతిమిలాడినా ఎన్నిసార్లు ప్రభుత్వానికి దరఖాస్తులు పెట్టుకున్నా మిగిలిన 9 గ్రామాలకు కల్పించడం లేదు. దీని గురించి మంత్రిగారు ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. అంతేకాదు గంభీరవ్ పేట, ముస్తాబాద్ రెండు మండలాలకు ముఖ్యమంత్రిగారు దయఉంచి మాకు రు. 15కోట్ల రూపాయలను మంజూరు చేశారు. కానీ ఎవరూ టెండర్లు వెయ్యలేదు. కాబట్టి ప్రభుత్వం కేటాయించిన డబ్బులకు టెండర్లు పిలిచే విధంగా , అలాగే ఇల్లందుకుంట లోని మిగిలిన అన్ని గ్రామాలకు నీళ్లు ఇచ్చే విధంగా ప్రభుత్వం దగ్గర ఏదైనా ప్రతిపాదన ఉందా అని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పి. వెంకటేశ్వరరావు : సార్, గౌరవశాసన సభ్యులు చెప్పిన విధంగాసిరిసిల్ల విలేజి లో మొత్తం అన్ని గ్రామాలకు నీళ్లు వస్తున్నాయండి. కానీ, సరిపడినంత నీళ్లు ఇంకా కొన్ని గ్రామాలకు అందడం లేదు, అని గౌరవ సభ్యులు అన్నారు. సిరిసిల్ల రూరల్ మండలంలో 38 పిడబ్ల్యుసి స్కీమ్స్ ,ఎమ్‌పిడిఎస్ స్కీమ్స్ 14, బోర్‌వెల్స్ 42, ఓపెన్‌వెల్స్ 8, హాండ్‌పంప్స్181 ఉన్నాయి. ప్రస్తుతం సిరిసిల్ల రూరల్ మండలంలో ఎక్కడా కూడా వాటర్‌కి ప్రాబ్లెమ్ ఏమీ లేదు. పోతే గౌరవసభ్యులు అడిగిన విధంగా ఈ గంభీరవ్ పేట, ముస్తాబాద్ మండలాలలో 12వ ఫైనాన్స్ కింద నిధులను విడుదల చేశామండి. ఈ శాంక్షన్ అయిన నిధులకు ఎవరూ టెండర్లు వెయ్యడం జరగలేదు. కానీ తొందరలోనే టెండర్లు కాల్‌ఫర్ చేయిస్తాము. టెండర్లు కాల్‌ఫర్ చేయించిన తరువాత తొందరలోనే ఆ స్కీమును పూర్తి చేస్తామని మీకు మనవి చేస్తున్నాను సార్. ఇల్లందుకుంటకు కూడా మేము స్కీము పెట్టామండి. దీనికి 1.9కోట్ల నిధులతో ఈ ప్రాజెక్ట్ పూర్తి అయింది.

శ్రీ కె.లింగయ్య : అధ్యక్షా, ఇల్లందుకుంటలో 2006వ సంవత్సరంలో ప్రాజెక్టు పూర్తియింది. రు. 5 కోట్లతో లెఫ్ట్ ఓవర్ విలేజీలకు మళ్లీ ప్రతిపాదనలు వచ్చాయి. అదే విధంగా సిరిసిల్ల గ్రామీణ మండలంలో 20 గ్రామాలకు నీళ్లు ఇస్తున్నామన్నారు అవి రొటీన్ గా వచ్చే స్కీములు సార్. మేమడిగేది అది కాదు. సిపిడబ్ల్యు స్కీములు మేమడుగుతున్నాము. పక్కనే ఉన్న మానేరులో నీళ్లు ఉన్నాయి, మా మానేరు నీళ్లు సిద్ధిపేట పోతున్నాయి, మాకు అందడంలేదు , ఇదెక్కడి న్యాయం సార్?

శ్రీ పి.వెంకటేశ్వరరావు: నీళ్లు కావాలి గానీ అవి ఒక స్కీము ద్వారా వస్తున్నాయి, కానీ మాకు ఇంకో స్కీము ద్వారా రావాలనేది సబబైన విషయం కాదండీ. నేను ఇంతకుముందు చెప్పినట్లుగా కొన్ని గ్రామాలలో సరిపడనంత నీళ్లు రావడం లేదని చెబుతున్నాము ఆ సరిపడినంత నీళ్లు కూడా ఆ గ్రామాలలో తెప్పిస్తామని మీ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. పోతే సిరిసిల్ల మండలంలో మిగిలి గ్రామాలను కవర్ చేస్తూ రు.24 కోట్లరూపాయలతో ఒక స్కీము ప్రపోజల్‌లో ఉంది. త్వరలో సాధ్యాసాధ్యాలను పరిశీలించి దానిని కూడా విడుదల చేస్తామని మనవి చేస్తున్నాను.

## ఎస్.సి., ఎస్.టి. అసెంబ్లీ నియోజక వర్గాలకు అదనపు నిధులు

ప్రశ్న నెం .276 (9301)

శ్రీ ఎస్. శైలజానాథ్ (సింగనమల)– గౌరవనీయులైన ఆర్థిక, ప్రణాళిక, చిన్న మొత్తాల పొదుపు, లాటరీలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలకు చెందిన శాసనసభ నియోజక వర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న సభ్యులకు అదనంగా నిధులను కేటాయించాలని నిర్ణయించిన విషయం వాస్తవమేనా ?

ఆ) అయితే, ఆ నిర్ణయాన్ని ఎప్పటిలోగా అమలు పరుస్తారు, ఆ వివరాలేమిటి?

**ఆర్థిక, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రిగారు (డా. కె.రోశయ్య ) :**

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఎస్. శైలజానాథ్ : అధ్యక్షా, ప్రశ్న అడగబోయే ముందు ఈ రెండు పేపర్లను చూడవలసిందిగా పెద్దలు శ్రీ రోశయ్య గారిని కోరుతున్నాను. నేను వేసిన ప్రశ్న ఎస్సి, ఎస్టి నియెజకవర్గాలకు అదనంగా నిధులేమైనా ఇస్తారా? ఆన్సర్ ఏవిధంగా ప్రిపేర్ చెయ్యాలో అర్థం కావడం లేదనుకుంటాను. ప్రాతినిధ్యం వహిస్తున్న సభ్యులకు అదనంగా నిధులు కేటాయించడం అన్నారు. నిజంగా ఈ రెండు వాక్యాలకు మధ్య చాలా తేడా ఉంది సార్. ఈ విషయం ప్రణాళికా శాఖవారు ఆలోచించుకోవాలి. దీనికి నా అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాను. ఇటువంటి పేపర్లు తయారు చేసే విషయంలో ఇటువంటి పొరపాట్లు జరగడం ఇది మూడవ సారి. ఈ ప్రశ్న వెయ్యడానికి కారణమేమంటే ఈ నాలుగు సంవత్సరాల కాలంలో నా నియోజకవర్గాన్ని పరిశీలించినప్పుడు ఎక్కువ మంది దళితులు మా కాన్స్టిట్యూయన్సీ లో ఉన్నారు. వివిధ పథకాల క్రింద ఆయా జిల్లాలలో కానీ, రాష్ట్రంలో గానీ నిధులు కేటాయించినప్పుడు అందులో ఉన్న ఎస్సి, ఎస్టి కాంపొనెంట్ అమౌంట్ ఏదన్నా ఉంటే అది ఎక్కువ ఈ ప్రాంతంలో ఖర్చు పెట్టాలి కదా. మా జిల్లాలో 14 కాన్స్టిట్యూయన్సీలు ఉన్నాయి.

ఉ. 10.20

ఒక 100 రూపాయలు వస్తే 14 నియోజకవర్గాలకు సమానంగా పంచబడితే ఎక్కువ ఎస్.సి. జనాభా వున్న నియోజకవర్గంలో ఎస్.సి.లకు అన్యాయం జరుగుతుంది. కాబట్టి వాళ్లకి అదనంగా నిధులు ఏమైన ఇస్తారా? ఫర్‌ద పర్పస్ ఆఫ్ రోడ్సు కాని డ్రింకింగ్ వాటర్ కాని ఇంకా అదర్ ఇస్యూస్ ఏమైనా యిచ్చే అవకాశం వుందా? అందుకే ఈ ప్రశ్న వేశాను. దయచేసి మంత్రిగారు ఆ యాంగిల్ నుంచి చూసి నాకు ఒక సానుకూలమైన సమాధానం ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, బహుశ పొరపాటు జరిగివుంటే డిపార్టుమెంటు సరిగా అర్థం చేసుకోక జరిగింది తప్ప వాంఛితంగా మాత్రం కాదు . తరువాత దీంట్లో ఒకటి వారు అడిగింది, మామూలుగా ఇస్తు న్నటువంటి నిధులలో ఎస్.సి., ఎస్.టిలకు స్పెషల్ కాంపొనెంటు ప్లాన్ క్రింద ఖర్చు పెట్టాలని . ఆ కాంపొనెంటు ప్లాన్ క్రింద పెట్టినప్పుడు షెడ్యుల్డు కులాలు, షెడ్యుల్డు తెగలకు చెందిన రిజర్వు నియోజకవర్గాలు ఆ పర్శంటేజి కొంచెము ఉన్నటువంటి నిధులలోనే పంచి పెట్టమని అంటే కాని డిపార్టుమెంటు ఫీలు అయింది ఏమంటే మనం 2005-06 కాన్స్టిట్యుయెన్సీ డెవలప్‌మెంటు ఫండ్ అని స్కీమ్ పెట్టి నియోజకవర్గానికి 50 లక్షల రూపాయల చొప్పున ఇస్తున్నాము. 2006-07లో నేరుగా శాసన సభ్యునికి కాన్స్టిట్యుయెన్సీ డెవలప్‌మెంటు ఫండ్ క్రింద 50 లక్షల రూపాయలు ఇన్‌చార్జీ మినిష్టరుకు అక్కడే మరొక 50 లక్షలరూపాయలు, వెరసి కోటి రూపాయలు ఖర్చు పెట్టేదానికి అవకాశం ఇచ్చాము. అలాగే 2007-08లో రెండు

కలిపి కోటి రూపాయలు ఖర్చు పెట్టే దానికి అవకాశం కల్పించాము. 294 నియోజకవర్గాలలో 16.2 శాతం ఎస్.సిలకు, 6.6 శాతం ఎస్.టి.లకు ఖర్చు పెట్టే దానికి ఇన్ హిరెంటుగా ఒక నిబంధన వుంది. ఈ నిబంధన ప్రకారమే అన్ని నియోజకవర్గాలలో ఖర్చు పెడుతున్నారు. శైలాజానాథ్‌గారు చెప్పినట్టు మాట ఇంకా ఏమైన వున్నదా అంటే ఇది స్టాట్యుటరిగా పెట్టవలసినటువంటిది. ఆ ప్రాంతాలలో ఇంకా అదనంగా పెట్టడానికి వీలు వుందా ఆలోచించమని చెప్పారు. దాని గురించి ఆలోచించి అట్లాంటి పాజిబుల్టీ వుంటే కొంత కాంపొనెంటు ఎక్కువ ఖర్చు పెట్టేదానికి అవకాశం వుందేమో చూస్తాము. ఎనీవే 2008-09 నుంచి కాన్‌స్టిట్యుయెన్సీ డెవలప్‌మెంటు ఫండ్ అనేది స్కీమ్ లేదు, మొన్న బడ్జెటులో కూడా చెప్పాము. కనుక ఇప్పటికి ఉన్నటువంటి దాంట్లో ఎక్కడైనా బ్యాలెన్సు వర్క్సు చేయకుండా 2007-08లో వుంటే బ్యాలెన్సు వర్క్సు మాత్రమే మీరు కోరినటువంటి కోర్కెమేరకు అవకాశం వుందని చెప్పి డిపార్టుమెంటుకు చెబుతున్నాను.

## ఫ్లోరైడ్ పీడిత ప్రాంతాలకు రక్షిత మంచినీటి సరఫరా

ప్రశ్న నెం .277 (9304)

సర్వశ్రీ/శ్రీమతి చాడ వెంకటరెడ్డి, జి.దేముడు(చింతపల్లి), పి. వెంకట్‌రెడ్డి(మునుగోడు), షేక్ నాజర్‌వలి(విజయవాడ–వెస్ట్), ఆర్.రవీంద్రకుమార్(దేవరకొండ), పి. వెంకటేశ్వర్లు(బూర్గంపహాడ్), నాగం జనార్ధనరెడ్డి, ఎ. ఉమా మాధవరెడ్డి(భువనగిరి), కె.బలరామకృష్ణమూర్తి(అద్దంకి), సిహెచ్.రాజేశ్వరరావు, ఎన్.అమరనాధరెడ్డి(పుంగనూరు), కె. హరీశ్వరరెడ్డి – గౌరవనీయులైన గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా:

అ) త్రాగునీటిలో ఫ్లోరైడ్ శాతం ఎక్కువగా ఉన్న జిల్లా వారీ ప్రాంతాల సంఖ్య ఎంత;

ఆ) నాబార్డు, 12వ ఆర్థిక కమీషను, ఇతర సంస్థల ద్వారా, ఈ ప్రాంతాల్లోని ప్రజలకు రక్షిత త్రాగునీటిని కల్పించేందుకు, విడుదల చేసిన జిల్లావారీ నిధుల మొత్తం ఎంత; ఆ నిధులను ఏ పథకాల క్రింద విడుదల చేయడమయింది; పథకాల వారీగా విడుదల చేసిన నిధుల మొత్తం ఎంత;

ఇ) ఆ ప్రాంతాల్లో రక్షిత త్రాగు నీటిని కల్పించడం కోసం ఆ నిధులను పూర్తిగా వినియోగించడమయిందా;

ఈ ) లేనట్లయితే, నిర్దిష్ట కాల సమయంలో ఆ నిధులను వినియోగిస్తూ పనులను పూర్తి చేయలేకపోవడానికి గల కారణాలేమిటి?

**గ్రామీణ, నీటి సరఫరా శాఖ మంత్రి (శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు):**

అ) ఫ్లోరైడ్ ప్రభావిత ఆవాసాల సంఖ్య జిల్లా వారీగా సభా సమక్షంలో ఉంచడమయింది.

ఆ) నాబార్డు క్రింద రూ.49.50 కోట్లు, 12వ ఆర్థిక కమీషన్ క్రింద రూ.50.98 కోట్లు, ఇతర కార్యక్రమాల క్రింద రూ.483.53 కోట్లు మొత్తాన్ని విడుదల చేయడమయింది. జిల్లా వారీ విడుదలలు, ఖర్చులు సభా సమక్షంలో ఉంచడమయింది.

ఇ) లేదండి.

ఇప్పటివరకు, 2008, జనవరి వరకు రూ. 468.44 కోట్ల మొత్తం ఖర్చు చేయడమయింది.

ఈ ) పనులు జరుగుతున్నాయి. మిగిలిన పనులు వచ్చే 3 నెలల్లో పూర్తి చేయడమవుతున్నది.

శ్రీ చాడా వెంకటరెడ్డి: అధ్యక్షా, గౌరవ మంత్రిగారు స్టేట్‌మెంటు ఇచ్చారు. సమాచారం సభ ముందు తెలియపర్చారు. అయితే మేము చెప్పినట్టు ఆవేదనను అర్ధం చేసుకోలేదని మాత్రం మీ ద్వారా నేను తెలియపరుస్తున్నాను. రక్షిత మంచినీటి పథకానికి సంబంధించి ప్రాముఖ్యత వున్నది ఫ్లోరైడ్ ప్రభావిత ఆవాసాల , జిల్లాలు వాటికి సంబంధించి అసంపూర్తిగా జరుగుతున్నట్టి పనులను శీఘ్రవంతగా, వేగవంతంగా చేయాలనే కాన్సెప్టుతో వేసినటువంటి ప్రశ్న. దీనికి నేను కొన్ని ఉప ప్రశ్నలను తమరి ద్వారా మంత్రిగారిని అడుగుతాను. ఇప్పుడు డిపార్టుమెంటులో కాని మంత్రిగారి సమాధానంలో కాని సీరియస్‌నెస్ లేదని మాత్రం నేను ఇక్కడ ఆరోపిస్తున్నాను. ఏదైనా కూడా నాబార్డు క్రింద రక్షిత నీటి పథకాలు ఏ సంవత్సరంలో మంజూరు అయినాయి? ఇప్పుడు వారు చెప్పింది ఏమంటే నాబార్డులో వంద కోట్ల రూపాయలు బడ్జెట్‌లో ఎలకేషన్ చేసినట్లుచెప్పారు. కాని 49.50 కోట్ల రూపాయలు మాత్రమే విడుదల చేశారు. ఖర్చు అయినది 45.95 కోట్ల రూపాయలు అయితే ఎలకేషన్ రిలీజ్‌లో కూడా ఎంత తేడా వుంది అంటే సగానికి సగం తేడా వుంది. ఇంత తక్కువగా ఖర్చు అవడానికి కారణం ఏమిటి? తమరి ద్వారా అడుగుతున్నాను. అందులో కూడా నాబార్డు క్రింద పూర్తి అయినాయి. ఇంకా ప్రారంభం కాకుండా టెండరు స్టేజిలో ఎన్ని ఉన్నాయి? తమరి ద్వారా స్పెసిఫిక్‌గా అడుగుతున్నాను. 12వ ఆర్థిక సంఘానికి సంబంధించి బడ్జెటు కేటాయింపులు 89.54 కోట్లు విడుదల చేసింది 50.95 కోట్లు ఖర్చు అయినది 16.51 కోట్ల రూపాయలు మాత్రమే అంటే ఎక్కడ 89 కోట్ల రూపాయలు ఎక్కడ 16కోట్ల రూపాయలు, ఇందులో కూడా ఇప్పటివరకు పూర్తి అయినవి ఎన్ని? టెండరు స్టేజిలో ఎన్ని ఉన్నాయి, దానికి కారణాలు ఏమిటి మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. ఇతర కేటాయింపులలో కూడా 520.49 కోట్ల రూపాయలు కేటాయిస్తే విడుదల చేసింది 483.53 కోట్ల రూపాయలు అన్నారు. ఇందులో పథకాలు ఇప్పటికే మంజూరు అయినాయి ప్రారంభం కాకుండా ఉన్నాయి. అలాగే 468.44 కోట్లు ఖర్చు పెట్టాము అంటున్నారు. ఏ పథకాలకు ఖర్చు పెట్టారు అనేది సమగ్రమైన వివరణఇస్తే బాగుంటుందని చెప్పి తమరి ద్వారా అడుగుతున్నాను. ఫ్లోరైడ్ కంటెంట్సు ఉన్న ఏరియాస్‌లో చూస్తే నల్గొండ జిల్లాకు సబంధించి దేవరకొండ , మునుగోడు నియోజకవర్గాలలో చాలా అన్యాయంగా పథకం పూర్తి కావడానికి 94 కోట్ల రూపాయలు మంజూరు చేసినారు. అంతా అసంతృప్తిగా వుందని మరొక 10.50 కోట్ల రూపాయలు మంజూరు చేసినారు. అయితే ఆన్ గోయింగ్ ప్రాజెక్టు క్రింద అసంతృప్తిగా వుంది. ఈ 10.50 కోట్ల రూపాయలు సంబంధించి నల్గొండ జిల్లాలో మొత్తం స్కీమ్‌లు అన్నీ కలిపి ఒకటే ప్యాకేజి క్రింద టెండర్సు తీసినందువల్ల ఎవరు టెండర్సుకు రానందువల్ల పనులు ఆగిపోయిన మాట నిజమా? మీరు 10.50 కోట్ల రూపాయలు మంజూరు చేసిన దానివల్ల ఏమి ప్రయోజనం అని చెప్పి నేను మీ ద్వారా అడుగుతున్నాను. 12వ ఆర్థిక కమీషన్ క్రింద ఇందుర్తి నియోజకవర్గంలో హుస్నాబాదులో 15 కోట్ల రూపాయలు ఖర్చుతో ముఖ్యమంత్రిగారు సెప్టెంబరు 9, 2007వ సంవత్సరంలో శంఖుస్థాపన చేశారు. ఇప్పటికే 6 మాసాలు గడుస్తావుంది టెండర్సు ఫైనలైజ్ కాలేదు, దీనికి సంబంధించి ఇప్పటివరకు ప్రారంభం కాకుండా టెండర్సు స్టేజిలో ఆగిపోతున్నాయి కారణాలు ఏమిటి? దానికి వివరణ ఇచ్చి దానిపైన తప్పనిసరిగా పూర్తి చేయమని డిపార్టుమెంటులో, మంత్రిగారికి, ముఖ్యమంత్రిగారికి చెప్పాను. ఇంకా మెట్‌పల్లి కాని ఇంకా ఇతర నియోజకవర్గాలకు సంబంధించి కాని చాలా ఫ్లోరైడ్‌కు సంబంధించిన సమస్యలు ఉన్నాయి. వీటికి సంపూర్తిగా నెరవేరేలాగా వాయిదా వేసుకుంటూపోతే ఎప్పుడు మీరు ఈ పథకాలు పెడతారు? 3 మాసాల్లో చేస్తామని అంటున్నారు. ఇది ఎంత సత్యదూరమైన సమాధానం 3 మాసాలు కాదు 6 మాసాల్లో కూడా పూర్తి చేయలేరు, చేయలేరని ఘంటాపథంగా చెప్పదల్చుకున్నాను. దీనికి సరైన వివరణ ఇవ్వవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు: అధ్యక్షా, ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేటప్పటికి 4,658 ఆవాసాలలో ఫ్లోరైడ్ వుంది. అంతకుముందు రాజశేఖరరెడ్డిగారు ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు ఆయన చేసిన వాగ్దానం మేరకు తప్పకుండా ఈ రాష్ట్రంలో ఫ్లోరైడ్ పూర్తిగా నిర్మూలించాలనే ఆలోచనతో ఈ ప్రభుత్వం మొట్టమొదట నుంచి చర్యలు చేపట్టింది. దానికిగాను మొత్తం అన్నిటిని అధిగమించి నేను చెప్పిన విధంగా కేవలం 392 ఆవాసాల్లో మాత్రమే ఈ ఫ్లోరైడ్ ఉన్నాయి. మిగతా వాటి అన్నిటికి సంబంధించి శాంక్షన్ ఇవ్వడం జరిగింది. ఇంకా 112 కోట్ల రూపాయలు ఖర్చు పెడితే మిగతా ఇవ్వవలసిన 392 ఆవాసాలు కవర్ అవుతాయని మీద్వారా తెలియచేస్తున్నాను. దీనికి సంబంధించి 2009 మార్చి 31 తారీఖు లోపల పూర్తిగా ఫ్లోరైడ్ రహిత గ్రామాలను ఏర్పరచాలని ప్రభుత్వం యొక్క ధ్యేయంగా నేను ప్రత్యేకంగా సభ్యులకు మనవిచేస్తున్నాను. నాబార్డులో శాంక్షన్ చేసిన ఎమౌంటు వేరు, విడుదల అయిన ఎమౌంటు వేరు అవడానికి డిపార్టుమెంటులో కొంత ప్రాబ్లమ్ వచ్చి సంబంధించిన టెండర్సు వేస్తే టెండర్సులో కొన్నిటికి రిప్లయి రాలేదు. దానివల్ల కొన్ని చోట్ల డిలే అయిన మాట వాస్తవం .

ఉ.10.30

అధ్యక్షా, దానికి సంబంధించి ప్రభుత్వం చర్యలు కూడా తీసుకుంది. రేట్‌లు పెంచి దానికి సంబంధించి ఏ రకంగా వస్తే, కాంట్రాక్టర్స్‌కు కూడా ఒక అగ్రిమెంట్ వాళ్లతో కూడా మాట్లాడి, వాళ్ల టెండర్స్ వేసే విధంగా వాళ్లతో మాట్లాడి, దానికి సంబంధించి ప్రభుత్వం చర్చించి, ఫైనాన్స్ డిపార్టుమెంట్‌తో కూడా ప్రభుత్వం చర్చించి నిర్ణయం తీసుకొని, టెండర్స్‌ను మరల పిలుస్తున్నాం. దానికి సంబంధించి తప్పకుండా టెండర్లు వస్తాయని చెప్పేసి ఆశిస్తున్నాం. ప్రభుత్వం ఆర్ఐడియఫ్ క్రింద ఈ నాలుగు సంవత్సరాల కాలంలో దాదాపు 502 కోట్ల రూపాయలు శాంక్షన్స్ చేయడం జరిగింది. ఈ 502 కోట్ల రూపాయలతో దాదాపు 430 కోట్ల రూపాయలు నాబార్డు క్రింద రీలీజ్ చేయడం జరిగింది. ఫ్లోరైడ్‌కు సంబంధించి ఏదైతే శాంక్షన్ చేశామో, దానికి సంబంధించిన పనులు 3 నెలల కాలంలో పూర్తి అవుతాయని చెబుతున్నాం. ఈ 392 గ్రామాలను కూడా తప్పకుండా 2009 మార్చి నాటికి పూర్తిగా ఈ గ్రామాలలో నిర్మూలించాలని చెప్పేసి, ఫ్లోరైడ్ ఎఫెక్టు ఏరియాలలో చాలా సీరియస్‌గా ఈ ప్రభుత్వం తీసుకుంది. దానికి సంబంధించి తప్పకుండా చర్యలు తీసుకుంటామని చెప్పి, ఈ ప్రభుత్వం ఆ విషయంలో సీరియస్‌గా వుందని నేను గౌరవ సభ్యులకు సవినయంగా మనవి చేస్తున్నాను.

శ్రీ చాడ వెంకట రెడ్డిః అధ్యక్షా, మంత్రి గారి సమాధానం దాట వేసే విధంగా వుంది. అధ్యక్షా, ఇక్కడ సమాధానం ఏమి ఇచ్చాడు? మూడు మాసాలలో పూర్తి చేస్తామని అన్నారు. మేము చాలా స్పెసిఫిక్‌గా అడుగుతున్నాం. ఇప్పుడు నల్గొండ జిల్లా మొత్తం ఫ్లోరైడ్ జిల్లాగా గుర్తించబడింది. ప్రపంచంలోనే ఎక్కువ ఫ్లోరైడ్ ఇక్కడ వుందని గుర్తించబడింది. మన రాష్ట్రంలో ఇంకా అనంతపురం, కరీంనగర్, వరంగల్ ఇటువంటి జిల్లాలు వున్నాయి. ఏదైనప్పటికి కూడా ఇక్కడ రూ. 24 కోట్లు హెల్త్ ఫైనాన్స్‌కు కేటాయిస్తే రూ. 81 లక్షలు ఖర్చు అయినాయి. ఇంకా కొన్ని జిల్లాలు చూస్తే జీరో. అంటే ఇప్పటి వరకు టెండర్స్ పిలువని పరిస్థితి వుంది. ముఖ్య మంత్రి గారికి చెప్పాం. మంత్రి గారికి చెప్పాం. అయ్యా, ఈ ఆర్‌డబ్లుయస్ క్రింద ఏదైతే వుందో, దాని క్రింద నిధులు మంజూరు చేస్తామన్నారో, ఖర్చు అవడం లేదు. మీరు కాగితాల మీద నిధులు మంజూరు చేస్తే ఏమి లాభం? త్రాగునీరు లేక తల్లడిల్లే ప్రజలకు సంబంధించి, పరిశుద్ధమైన నీరు లేక, కాళ్లు, చేతులు వంకర పోయే ఫ్లోరైడ్ కంటెన్సీ ఏరియా ప్రజలకు సంబంధించి మీరు ఏమి జవాబు చెబుతారని అనేకసార్లు రెకమెండ్ చేశాం. మేము అనేకసార్లు అడిగాము. ముఖ్య మంత్రి గారితో రెండు, మూడుసార్లు కలిసి మాట్లాడాం, ఆర్‌డబ్లుయస్‌కు సంబంధించి మంచి నీళ్లు సరఫరా చేసే డిపార్టుమెంట్ మంచి నీళ్లు సరఫరా చేసేటటువంటి

మునిసిపల్‌కు సంబంధించినటువంటి అక్కడ వున్నటువంటి రేట్స్‌కు, ఇక్కడ వున్నటువంటి రేట్స్‌కు చాలా తేడా వుంది. అందువల్ల కాంట్రాక్టర్స్ ఎవరూ రావడం లేదు. ఇలాంటి విషయాలలో కూడా మీరు జోక్యం తీసుకొకపోతే టెండర్స్‌కు రారు. రానందు వలన పనులు కావు. పనులు కాకపోతే ప్రజలకు నీళ్లు అందివ్వ లేము. ఉదాహరణకు 4 మాసాల క్రితం నల్గొండ జిల్లాకు మంత్రి గారు పోయినప్పుడు కూడా వారే రెవ్యూ చేశారు. దేవర కొండ నియోజక వర్గంలో 90 తండాలకు సంబంధించి నీరు అందించడం లేదు. గ్రామాలకు నీళ్లు అందిస్తున్నారు. కాని, పైపు లైన్ ద్వారా నీరు అందించడం లేదని స్పెసిఫిక్‌గా చెప్పినప్పటికి కూడా ఇప్పటి వరకు దానికి అక్కడ గిరిజనులు, లంబాడీ వాళ్లకు సంబంధించిన సమస్య పరిష్కారం కావడం లేదు. అలాగే, మేము చెప్పినట్లుగా ఈ రోజు కూడా టెండర్స్‌కు సంబంధించి చూస్తే, మొన్న రెండు రోజులు పిలించినారు. 26వ తారిఖు చివరి తేది ఎవరూ రాలేదు. టెండర్స్‌కు ఎవరూ రావడం లేదు. ఇప్పుడు వున్న రేట్ల పరంగా టెండర్స్‌కు ఎవరూ రారు. ఇప్పుడు స్టీల్ ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. మిగతా సిమెంట్ ధరలు పెరిగిపోతున్నాయి. వీటికి కనీసం ఆ కాన్సెప్ట్ ఆలోచించకుండా, మీరు పనులు పూర్తి చేస్తాం, 3 నెలలకు, 6 నెలకు పనులు పూర్తి చేస్తామంటే ఇది అయ్యేది కాదు. అందువల్ల చాలా సీరియస్‌గా దీని పైన రివ్యూ చేస్తే తప్ప సాధ్యం కాదని తమ ద్వారా తెలియపరుస్తున్నాను.

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు: అధ్యక్షా, నల్గొండ జిల్లాలో గౌరవ సభ్యులు చెప్పినట్లుగా గత 4 సంవత్సరాలలో 485 కోట్ల రూపాయలు శాంక్షన్ చేశాం. వాటిలో 318 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగింది. ఇంకా 32 హ్యాబిటేషన్స్ నల్గొండ జిల్లాలో మిగిలి వున్నాయి. 32 హ్యాబిటేషన్స్‌లో కూడా రూ.35 కోట్లు ఖర్చు పెట్టి ఫ్లోరిన్‌ను పూర్తిగా నిర్మూలించడం జరుగుతుంది. మొన్న నేను నల్గొండ జిల్లాకు పోయి మీటింగ్ పెట్టానని చెప్పారు. నల్గొండ జిల్లాకు నేను వెళ్లి అక్కడ మీటింగ్ పెట్టినప్పుడు అక్కడ వున్న ప్రజా ప్రతినిధులకు, ఆఫీసర్‌లకు నేను చెప్పడం జరిగింది. ఎక్కడైతే స్కీమ్స్ అసంపూర్తిగా మిగిలిపోయినవో, ఎక్కడైతే గ్రామాలలో స్కీమ్స్ అన్ని మధ్య మధ్యలో ఆగిపోయావో, లేకపోతే కనెక్షన్స్ లేకుండా ఆగిపోయాయో వాటిని అన్నింటిని కూడా ఇక్కడికి పంపించమని చెప్పామండీ. ఆ ప్రపోజల్స్ ఇక్కడికి పంపిస్తే, వాటికి సంబంధించి శాంక్షన్స్ ఇవ్వడం జరుగుతుందని చెబితే, దానికి సంబంధించి 4 నియోజక వర్గాల నుంచి ప్రపోజల్స్ రావడం జరిగింది. దానికి సంబంధించి శాంక్షన్స్ కూడా ఇవ్వడం జరిగిందని నేను గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. దీనికి సంబంధించి టెండర్స్ సెటిల్ కావడం లేదని చెప్పారు. నేను ఇందాకే చెప్పాను. పబ్లిక్ వర్క్సులో ఏదైతే ఇంతకు ముందు వున్న షెడ్యూల్స్ మార్చుకున్నారో, దానికి అనుగుణంగా ఆర్‌డబ్లుయస్‌కు సంబంధించిన షెడ్యూల్స్ కూడా మేము మార్చాం. ఈ మధ్య స్టీల్ ధర వేరియేషన్స్ గత రెండు, మూడు వారాల నుంచి స్టీల్ ఫ్లక్చువేషన్స్ వస్తున్న మూలాన ఈ సందర్భం కొద్దిగా ఏర్పడింది. దీనికి సంబంధించి కూడా ముఖ్యమంత్రి గారు నిర్ణయం తీసుకున్నారు. కాబట్టి, every month CEs Committee Regularగా Meet అయ్యేటట్లు , ఆ CEs Committeeలో every month కూడా రేట్లు సందర్భం బట్టి పెంచాలని, ముఖ్య మంత్రి గారు కూడా నిర్ణయం తీసుకున్నారు. దానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు మేము టెండర్స్‌ను పర్‌ష్యూ చేపించి, ఈ సంవత్సరం అన్నింటిని కూడా తప్పకుండా చేపిస్తామని, నేను మనవి చేసుకుంటున్నాను. పోతే, గౌరవ సభ్యులు చెప్పినట్లుగా, ఇంతకు ముందు పంచాయితీ రాజ్‌లో కలిసి వున్నప్పుడు, ఇప్పుడు ఆర్‌డబ్లుయస్ బైఫర్‌కేషన్ జరిగింది. బైఫర్‌కేషన్ ప్రాసెస్‌లో మూడు, నాలుగు నెలలపాటు పనులు డిలే జరిగినా, ఇప్పుడు ఇంజనీర్స్‌ను అందరిని తొందరగా చేయమని చెప్పేసి, వాళ్లు కూడా ఉత్సాహంగా పని చేయడానికి సిద్ధంగా వున్నారు. తొందరుగా ఈ పనులు అన్ని అవడం కోసం మేము చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ః వారు రెయిజ్ చేసిన పాయింట్స్ కొన్ని చెప్పారు.

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు: అధ్యక్షా, నల్గొండ జిల్లాకు సంబంధించి ఏవైతే చెప్పారో, వాటన్నింటిపై కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం. గౌరవ శాసన సభ్యులు కూడా ఇక్కడనే వున్నారు. దేవరకొండ శాసన సభ్యులు వారి నియోజక వర్గంలో ఏ కనెక్షన్స్ లేవని అంటున్నారో, తప్పకుండా నీలు అయినంత వరకు ఎక్కువగా, వారి తాండ పనులు కూడా ఎక్కువగా చేపిస్తామని, ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

శ్రీ చాడ వెంకట రెడ్డిః అధ్యక్షా, మేము ఆవేదనతో, బాధతో మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకొని వస్తున్నాం. వాస్తవికంగా టెండర్స్ 6 మాసాలు గడిచిన తర్వాతా, టెండర్స్ శాంక్షన్ అయిన తర్వాత టెండర్స్ ఫైనలైజ్ కాకపోతే ............

**ఉ.10.40**

MR. SPEAKER: The Minister has already replied to it. Do you want to register your protest now? మీరు ప్రొటెస్ట్ చేయండి. That is the final answer from the Government. అందుకే మీరు నిరసన వ్యక్తం చేస్తున్నారు కదా.

శ్రీ చాడా వెంకటరెడ్డిః అధ్యక్షా, 12 వ ఫైనాన్స్ క్రింద పథకాలు మంజూరు చేసి ఆరు మాసాలు అయిపోయింది. టెండర్స్ ఫైనల్ కాలేదు. టెండర్లు పిలిచిన తర్వాత ఫైనలైజ్ అవ్వడానికి నెల రోజుల సమయం పడుతుంది. టెండర్లు ఎప్పుడు పూర్తవుతాయనే విషయంపై మంత్రిగారి నుండి సమాధానం లేదు. మంత్రిగారి సమాధానం విశ్వసనీయంగా లేదు. మేము ప్రజలకు సమాధానం చెప్పలేకపోతున్నాం. ముఖ్యమంత్రి గారు శంఖుస్థాపన చేశారు కానీ ఇప్పటివరకూ పనులు ప్రారంభం కాలేదు. ఇది మాకు, ప్రభుత్వానికి కూడా అవమానం. ఫ్లోరైడ్ ఉన్న జిల్లాలలో ఇంతవరకు పనులు టేక్అప్ చేయలేదు. రేట్ల విషయంలో మేము అడిగిన తర్వాత ఇప్పుడు పరిశీలిస్తామంటున్నారు. ఇది దొంగలు పడిన ఆరు నెలలకు కుక్కలు మొరిగినట్లుగా ఉంది. ఈ విధంగా ప్రజలకు ముఖ్యంగా గిరిజనులకు, పేదవర్గాలకు త్రాగునీరు సరఫరా చేయడంలో ప్రభుత్వం విఫలమయింది. ఫ్లోరైడ్ ఉన్న ఏరియాల్లో ప్రజలకు త్రాగునీరు సరఫరా చేయనందుకు నిరసనగా, త్రాగునీటికి సంబంధించిన పథకాలు మంజూరు అయినా కూడా అవి కాగితాలకు మాత్రమే పరిమితమై, అవి అమలు కానందుకు నిరసనగా సీపీఐ పార్టీ తరపు నుండి వాక్ అవుట్ చేస్తున్నాం.

(సీపీఐ పార్టీ సభ్యులు సభ నుండి వాక్ అవుట్ చేశారు)

ఈటి. నాగం జనార్ధన రెడ్డిః అధ్యక్షా, ఈ ప్రభుత్వం నాలుగు సంవత్సరాల క్రితం ఫ్లోరైడ్ విషయంలో శ్రద్ధ తీసుకొని, నల్గొండ జిల్లాలో దాదాపుగా 700 కోట్ల రూపాయలను ఖర్చు పెట్టి ఫ్లోరైడ్ రహిత స్వచ్ఛమైన మంచినీటిని సరఫరా చేస్తామని చెప్పారు. మా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు అంటే గత పది సంవత్సరాల క్రితం 145 కోట్ల రూపాయలను రిలీజ్ చేసి కొంత మేరకు ప్రారంభం చేసిన పనులను కూడా పూర్తి చేయనందుకు నిరసన వ్యక్తం చేస్తున్నాం. ప్రకాశం జిల్లాలో 402 గ్రామాలు ఫ్లోరైడ్ ఎఫెక్టెడ్ ఉంటే 126 గ్రామాలలో ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. నల్గొండ జిల్లాలో కూడా 269 గ్రామాలు ఉన్నాయని చెప్పారు. గ్రామాలతో బాటు శివారు గ్రామాలు చాలా ఉన్నాయి. ప్రస్తుత సమాచారం తెప్పించుకొని వారిని చూడమనండి. మహబూబ్‌నగర్ జిల్లాలో గత ప్రభుత్వం 132 గ్రామాలకు సేఫ్ డ్రింకింగ్ వాటర్ కొరకు

అచ్చంపేట స్కీమ్ క్రింద మేము టెండర్లు పిలిచి పనులు చేయిస్తుంటే ఆ పథకాన్ని ఈ రోజు 44 గ్రామాలకే కుదించారు. 132 గ్రామాలను రివ్యూ చేయడానికి కూడా ప్రభుత్వం సిద్దంగా లేదు. దానికి నిరసనగా మేము ప్రొటెస్ట్ చేస్తున్నాము.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, గత శాసనసభా సమావేశాలలో ఇదే అంశం మీద తమ ద్వారా ప్రభుత్వాన్ని అడిగిన సందర్భంగా మంత్రిగారు నల్గొండలో సమావేశం ఏర్పాటు చేశారు. వారు సరఫరా చేసిన కృష్ణా జలం మరియు ఫ్లోరిన్ వాటర్ కలుస్తున్నాయని మేము ఆ రోజే వారికి చెప్పాము. ఇప్పుడు వాటిని వేరు చేయడానికి విధి లేని పరిస్థితులలో ప్రభుత్వం ఉంది. పైప్ లైన్స్ సరిగా లేక సరఫరా చేసిన మంచి నీరు ఫ్లోరిన్ నీటిలో కలసిపోతున్నాయి. అక్కడి ప్రజలు గత్యంతరం లేక ఆ ఫ్లోరిన్ నీటినే త్రాగుతున్నారు. దీని మీద ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని చెప్పాము. ఇంకొక విచిత్రమేమిటంటే, పైప్‌లైన్ తండా ప్రక్క నుంచి పోతుంది కానీ ఆ తండాలకు నీటి సరఫరా జరగడం లేదనే విషయాన్ని కూడా మంత్రిగారి దృష్టికి తీసుకువచ్చాము. నీటి మీద ఖచ్చితమైన నిర్ణయం తీసుకోవాలని చెప్పాము. నల్గొండ జిల్లాలో ఎక్కువ స్థాయిలో ఫ్లోరైడ్ ఉండడం వల్ల 30 సంవత్సరాలకే ప్రజలు ముసలి వారవుతున్నారని సుప్రీంకోర్టు కేటగారికల్‌గా చెప్పింది. ధరల వ్యత్యాసం వల్ల టెండర్లు రావడం లేదని వారు చెపుతున్నారు. ఇది ఏమైనా పెద్ద పనా? మనసు ఉంటే మార్గం ఉంటుంది. వారు సంబంధిత సిబ్బందిని పిలిచి పని చేయించడానికి ఎందుకు ఇంత ఆలస్యం అవుతోంది? గత సమావేశాల నుండి ఇప్పటివరకూ ఆవగింజ అంత పని కూడా జరగలేదు. కాగితాల మీద వ్రాసే పనికే ఇంత సమయం తీసుకుంటే పనులు ఎప్పుడు అవుతాయి? వేమనపల్లి మండలానికి సంబంధించి రావులపెంట దగ్గర ప్రాజెక్టు కోసం నేను, మా సహచర సభ్యులు రంగారెడ్డి గారు ముఖ్యమంత్రి గారి దగ్గరకు వెళ్లి పదే పదే చెప్పినాము. ఆ గ్రామ సర్పంచ్ మేము ఇచ్చిన కాగితం పట్టుకొని తిరుగుతున్నాడు. అది కేవలం ప్రచారానికే పనికి వస్తుంది. అయితపాముల ప్రాజెక్టుకు సంబంధించి... జానారెడ్డిగారికి చాలా డబ్బులు ముట్టాయి. పైగా వారు మాకే ఎక్కువ డబ్బులు ముట్టాయని చెపుతారు. రాష్ట్రంలో మంచినీటి సరఫరా విషయంలో ప్రభుత్వం ముఖ్యంగా గ్రామీణ నీటి సరఫరా విభాగం పూర్తిగా విఫలమయ్యాయి. ఇప్పటికైనా ప్రభుత్వం ఫ్లోరైడ్ సంబందిత ప్రాంతాల ఎమ్ఎల్ఏలను పిలిచి ఒక్క మాటైనా మాట్లడడానికి సిద్దపడడం లేదు. జీతం పిట్టలు మేయవు. చేను మాత్రం పిట్టలు మేస్తాయి. ఈ రోజు బ్యూరోక్రసీ మా నెల జీతం మాకు వస్తుంది అనే విధంగా తయారయ్యింది. ఫ్లోరిన్ నీటి వల్ల ప్రజలు ముసలి వారై, రోగాలపాలు అవుతుంటే ప్రభుత్వానికి పట్టకపోతే ఈ రాష్ట్రాన్ని ఎవరు రక్షిస్తారు? మిమ్మల్ని రక్షించి ఓట్లు వేసిన ప్రజలే మిమ్మల్ని భక్షిస్తారు. నాలుగు సంవత్సరాలు కాలయాపన చేసి, డబ్బు ఖర్చుపెట్టకుండా ఉండి తగిన చర్యలు తీసుకోనందుకు నిరసనగా సీపీఐ(ఎం)పార్టీ తరపున వాక్అవుట్ చేస్తున్నాం.

(సీపీ ఐ (ఎం) పార్టీ సభ్యులు సభ నుండి వాక్అవుట్ చేశారు)

శ్రీ కొమిరెడ్డి రాములు: అధ్యక్షా, మంత్రిగారి మీద గౌరవం ఉన్నప్పటికీ ప్రొటెస్ట్ ఏమిటంటే, నాలుగు సంవత్సరాల క్రితం ముఖ్యమంత్రిగారు ఒక రివ్యూ చేసి మెట్‌పల్లి నియోజకవర్గంలోని డబ్బా అనే గ్రామం దగ్గర 120 గ్రామాలకు తాగునీరు సరఫరా చేసేందుకు రిజర్వాయర్ ఒకటి కట్టి, ఫ్లోరైడ్ ఎఫెక్టెడ్ ఏరియాలకు మంచినీటి సరఫరా చేస్తామని చెప్పారు. అక్కడ డబ్బులు ఉండి కూడా ఇంతవరకూ ఖర్చు చేయలేదు. మంత్రులందరూ ప్రయత్నం చేసినప్పటికీ, డబ్బా రిజర్వాయర్ విషయంలో ఎటువంటి ప్రగతి కనిపించలేదు. ఫ్లోరైడ్ ఎఫెక్టెడ్ తండాలు 40 వరకు ఉన్నాయి. వాటికి ఇంతవరకూ మంచి నీటి సరఫరా విషయంలో ఆలోచన

చేయలేదు. ముఖ్యమంత్రిగారు మెట్‌పల్లిలో ఫిల్టర్ బెడ్స్ వేశారు. ఫిల్టర్ బెడ్స్ ఇనాగరేషన్ అయ్యి ఆరు నెలలు పూర్తయినా ఇప్పటివరకూ వాటి ద్వారా మంచినీటి సరఫరా జరగడం లేదు.

MR SPEAKER: **Question No.9494 (278) has been withdrawn by the Member.**

**ఉ.10.50**

## హిమాయత్ నగర్ నియోజక వర్గంలో సి.సి. రోడ్లను వేయుట

ప్రశ్న నెం. 279 (9400 ఎమ్)

శ్రీ జి. కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్)- గౌ. మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా:

(అ) హైదరాబాదు నగరంలో రోడ్లను అభివృద్ధి పరిచి, కొత్త సి.సి. రోడ్లు వేసేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి?

(ఆ) హిమాయత్‌నగర్ నియోజకవర్గ ప్రదేశంలో అనేక రోడ్లు పాడయిపోవడం వల్ల ప్రజలు కష్టాల పాలవుతున్న విషయం వాస్తవమేనా?

(ఇ) సదరు ప్రదేశంలో రోడ్లు మరమ్మతులు చేయడం, కొత్త సి.సి. రోడ్లు వేయడం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అనుసరిస్తున్న విషయం కూడా వాస్తవమేనా?

(ఈ) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్యలేమిటి?

**మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ కోనేరు రంగారావు) :**

(అ) రోడ్లను అభివృద్ధి పరచడం అనేది నిరంతరం అమలు జరిగే ప్రక్రియ. 2007-08 సంవత్సరంలో హైదరాబాదు నగరంలో కొత్త సి.సి. రోడ్లను అభివృద్ధి పరిచేందుకు అవసరాన్ని బట్టి జి.హెచ్.ఎం.సి. బడ్జెటులో రూ. 266 కోట్ల మొత్తాన్ని కేటాయించింది.

(ఆ) లేదండీ

(ఇ) లేదండీ

(ఈ) హిమాయత్‌నగర్ నియోజకవర్గంలో రూ. 654.57 లక్షల ఖర్చుతో 102 పనులను పూర్తి చేయడమయింది. మిగిలిన 49 పనులను ప్రారంభించాల్సి ఉంది. రూ. 199.34 లక్షల వ్యయం కాగల 14 కొత్త పనుల కోసం ప్రతిపాదనలు రూపొందించడమవుతున్నది. ఈ పనులన్నింటినీ 2008 సెప్టెంబరు నాటికి పూర్తి చేయాలని ప్రతిపాదించడమయింది.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, ఒకపక్క గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన సి.సి. రోడ్లు వేస్తుంటే, ఇక్కడ హైదరాబాద్ నగరంలో వేస్తున్న సి.సి. రోడ్లు చాలా అధ్వానంగా ఉంటున్నాయి. కింది స్థాయి అధికారుల మీద జి.హెచ్.ఎమ్.సి. ఉన్నత స్థాయి అధికారుల అజమాయిషీ ఏ రకంగానూ లేకుండా పోయింది. అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్న మున్సిపల్ కార్పొరేషన్ కంట్రాక్టర్ల మీద అధికారుల అజమాయిషీ లేదు. ఒక్కొక్క అభివృద్ధి పని పూర్తి చేయడానికి సంవత్సరాలు తీసుకుంటున్నారు. ఉదాహరణకు ఒక కమ్యూనిటీ హాల్ నిర్మాణ

పనుల్ని ముగ్గురు నలుగురు కంట్రాక్టర్లకు ఇస్తున్నారు. ముందు ఒక కంట్రాక్టరు వచ్చి పనులు మొదలు పెడితే, అతనికి అది లాభసాటిగా లేదని మధ్యలోనే వదిలివేస్తున్నాడు. ఇక అధికారులు అతనికి నోటీసు ఇచ్చి, టైమ్ ఇచ్చినా, పూర్తి చేయకపోవడంతో, మరో కంట్రాక్టరుకు పనులు అప్పగిస్తున్నారు. అతనూ గిట్టుబాటు కావడం లేదని వదిలివస్తే, మరో కంట్రాక్టరుకు అప్పజెప్పుతున్నారు. ఈ రకంగా కంట్రాక్టర్ల చేత సకాలంలో పనులు పూర్తి చేయించే పరిస్థితుల్లో GHMC అధికారులు లేరు. ఈ విధంగా వాళ్ల మీద కార్పొరేషన్‌కు ఏ విధమైన అజమాయిషీ కాని కంట్రోలు గాని లేని పరిస్థితి ఉంది. ఈరోజు కంట్రాక్టర్ల దయాదాక్షిణ్యాల మీద కార్పొరేషన్ ఆధారపడవలసిన పరిస్థితి ఉంది. ఒక సి.సి. రోడ్డు వేయాలంటే, దానికి ఎస్టిమేట్ వేయాలి. దానికి సమయం పడుతోంది. ఆ తర్వాత శాంక్షన్ కావాలంటే దానికీ సమయం పడుతోంది. ఫైనలైజ్ కావాలంటే సమయం పడుతోంది. ఆ తర్వాత శాంక్షన్ అయి, టెండరు పిలిచాక, ఆ పని పూర్తి కావాలంటే చాలా కష్టమవుతోంది. ఉదాహరణకు నా నియోజకవర్గంలో దత్తాత్రేయగారి ఎం.పి. నిధులతో ఆరేడు సంవత్సరాల కిందట కమ్యూనిటీ హాల్ నిర్మాణం మంజూరు అయితే, అది ఇంతవరకు పూర్తి కాలేదు. ఈరోజు వివిధ డిపార్టుమెంట్ల మధ్య కోఆర్డినేషన్ లేదు. ఒక దగ్గర రోడ్డు వేస్తే వెంటనే వాటర్ వర్క్స్ వాళ్లు వచ్చి దాన్ని తవ్వుతారు. కాని వెంటనే దానికి సంబంధించి జిహెచ్ఎంసి వాళ్లు ప్యాచ్ వర్క్ చేయరు. మేము వెళ్లి ఆ పని చేయండని అంటే, వాటర్ వర్క్స్ వాళ్లు మాకు డబ్బులు ఇవ్వలేదని జిహెచ్ఎంసి వాళ్లు చెపుతారు. అదే విధంగా స్ట్రీట్ లైట్స్ కోసం ఎలక్ట్రిసిటీ వాళ్లు వచ్చి తవ్వుతారు. అట్లాగే టెలికమ్యూనికేషన్స్ వాళ్లు, ఏయిర్‌టెల్ వాళ్లు, టాటా వాళ్లు హచ్ వాళ్లు హైదరాబాద్ నగరంలో ఇష్టం వచ్చినట్లు రోడ్లు తవ్వుకుంటూ పోతున్నారు. ఒకసారి రోడ్డును డిగ్గింగ్ చేసిన తర్వాత దాన్ని పూడ్చే రెస్పాన్సిబిలిటీని ఎవరూ తీసుకోవడం లేదు. కార్పొరేషన్ పరిధిలో మూడు సంవత్సరాల క్రితం తవ్విన రోడ్లను అలాగే ఇంకా వదిలేసి ఉంచారు. నిన్న మొన్న వచ్చిన వర్షాలకు ఆ గుంటల్లో నీరు నిలిచిపోయి ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇవన్నీ చిన్న చిన్న పనులే. అయినా అధికారులు పట్టించుకోవడం లేదు. మేము బస్తీల్లోకి పోయినపుడు ప్రజలు మమ్మల్ని నిలదీస్తున్నారు. మా ఏరియాలో ఎక్కువగా చదువుకున్న వాళ్లు ఉన్నత ఉద్యోగాలు చేసే వాళ్లు, జడ్జీలు ఉంటారు. వాళ్లు ఫోన్ చేసి ఏమయ్యా, కిషన్‌రెడ్డి మా ఇంటి ముందు తవ్వారు, దాన్ని పూడ్చలేదని చెపుతూ ఉంటారు. వారికి ఆన్సర్ చెప్పుకోలేని పరిస్థితి. మేము మా నియోజకవర్గంలో 24 గంటల పాటు కష్టపడి అభివృద్ధి పనులు చేస్తున్నా, ఇటువంటి చిన్న చిన్న పనులు పూర్తి కాకపోవడంతో చెడ్డ పేరు వస్తోంది. కాబట్టి మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను రోడ్ల మీద ఉన్న గుంటలన్నింటిని సకాలంలో పూర్తి చేయించాలి. అలాగే మ్యాన్‌హోల్స్ సక్రమంగా మూసి ఉండేటట్లు చర్యలు తీసుకోవాలి. దీనికి ఒక సైంటిఫిక్ విధానాన్ని అవలంబించాలి. వర్షం వస్తే, ఆ మ్యాన్‌హోల్స్ కనపడక ప్రాణాలు కోల్పోతున్న సందర్భాలు గతంలో అనేకం జరిగాయి. నా నియోజకవర్గంలో గత సంవత్సర కాలంగా కింది స్థాయి అధికారులు పనిచేయడానికి సిద్ధంగా లేరు. ఆ రకంగా కింది స్థాయి అధికారుల మీద జిహెచ్ఎంసి అధికారుల అజమాయిషీ లేదు.

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, మన కిషన్‌రెడ్డిగారు తన సహజ ధోరణితోనే విషయాలన్నింటిని చెపుతుంటారు. కాని వారి నియోజకవర్గంలో చాలా పనులు జరుగుతూనే ఉంటాయి. అధికారుల మీద అజమాయిషీ లేదనేటటువంటి మాట వాస్తవం కాదు. మా జిహెచ్ఎంసి స్పెషల్ కమీషనర్ పనితీరు గురించి మీరు పేపర్లో చూస్తూనే ఉన్నారు. జరుగుతున్న పనుల్ని పర్యవేక్షించడానికి అర్థరాత్రి సమయంలో కూడా వారు నగరంలో తిరుగుతున్నారు. ఆయన బాగా అజమాయిషీ చేస్తున్నారు. పనులు స్పీడ్‌గా జరుగుతున్నాయి. వైడనింగ్ పనులు కాని, లేకపోతే మంజూరైన పనులు పూర్తి చేయించడంలో కాని ఏ విధమైన జాప్యం జరగడం లేదు. ఒక పని పూర్తి కావాలంటే దానికి ప్రొసీజర్ ఉంటుంది కదా ! ఆ ప్రొసీజర్

ప్రకారం కొద్దిగా ఆలస్యం అవుతుంది. ముందుగా ఎస్టిమేట్ వేయాలి. ఆ తర్వాత దాన్ని ఆమోదించాలి. తర్వాత టెండర్లు పిలవాలి. వాటిని ఆమోదించాలి. ఆ తర్వాత వర్క్ ఆర్డర్ ఇవ్వాలి. ఇవన్నీ చేసిన తర్వాతనే పని ప్రారంభిస్తాము. అయితే అధ్యక్షా పనులు జరగడం లేదన్నారు. ఒక్క GHMC బడ్జెట్‌లోనే నగరానికి సంబంధించి రూ. 266 కోట్ల ప్రొవిజన్ పెట్టాము. ఇంకా ఇతర ఏజెన్సీల నుండి కూడా అనేక కోట్ల రూపాయలు వస్తుంటాయి. JNNURM కింద కూడా డబ్బు వస్తోంది....

మిస్టర్ స్పీకర్ : మినిస్టర్‌గారూ, వారు ప్రధానంగా చెప్పింది డిపార్టుమెంట్ల మధ్య కోఆర్డినేషన్ లేదని. దాని గురించే చెప్పండి.

శ్రీ కోనేరు రంగారావు : కోఆర్డినేషన్ ఉంది. అధికారుల అజమాయిషీ ఉంది. పనులు జరుగుతున్నాయి. అయితే కొన్ని కారణాల వల్ల ఆలస్యం జరిగితే జరగవచ్చు. అయితే వారు ఏదైనా స్పెసిఫిక్‌గా ఇదిగో ఈ పని ఇక్కడ మొదలు పెట్టారు, అది జరగడం లేదని వారు కనుక చెప్పినట్లయితే, దాని మీద వెంటనే చర్యలు తీసుకుని, తప్పకుండా దాన్ని పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తాము. వారి నియోజకవర్గంలో చాలా పనులు జరుగుతున్నాయి. వారి నియోజకవర్గం విషయానికి వస్తే, చిన్నవి కాని పెద్దవి కాని 387 రోడ్లు వేయడం జరిగింది. దీని కోసం మేము దాదాపుగా రూ. 10 కోట్ల 98 లక్షలు ఖర్చు పెట్టాము. ఇంకా ఖర్చు పెడుతున్నాము. శాంక్షన్ అయిన పనులు ఇంకా వారి నియోజకవర్గంలో చాలా ఉన్నాయి, సి.సి. రోడ్లు కాని, బి.టి. రోడ్లు కాని, డ్రయినేజ్ పనులు గాని. అక్కడ ఏదైనా ఆలస్యం జరుగుతుంటే, దాన్ని మా దృష్టికి తీసుకుని వస్తే తప్పకుండా మేము వాటిని తొందరగా పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తామని తమరి ద్వారా గౌ.సభ్యులకు తెలియచేస్తున్నాను.

(శ్రీ జి. కిషన్ రెడ్డి నుండి అంతరాయం)

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, హైదరాబాద్ నగరంలో 13 అసెంబ్లీ నియోజకవర్గాలున్నాయి. ఇప్పుడు గ్రేటర్ హైదరాబాద్‌ను కూడా కలుపుకుంటే 20, 21 నియోజకవర్గాలున్నాయి. రూ. 266 కోట్లు కేటాయించామంటున్నారు. ఒక్క నా నియోజకవర్గానికి సంబంధించే రూ.13, 14 కోట్ల రూపాయలు రావాలి. మరి ఎందుకు ఈ రకమైన వివక్షత? అభివృద్ధి జరిగిన ప్రాంతాల్నే అభివృద్ధి చేస్తున్నారు. మా ప్రాంతంలో మురికివాడలు చాలా ఎక్కువగా ఉన్నాయి.

ఉ. 11 .00

మొత్తం డ్రయినేజ్ వాటర్‌కి అంతా లాస్ట్ పాయింట్ నా అంబర్‌పేట సార్ . కూకట్‌పల్లి నుండి కానీ సైనిక్‌పూర్ నుండి కానీ, మెహదీ పట్నం నుండి కానీ డ్రైనేజ్ నాది లాస్ట్ పాయింట్ . వర్షం వాటర్ కూడా లాస్ట్ పాయింట్ నాదే . మూసీ చివరి పాయింట్ నాది . అనేకరకాలుగా ఇబ్బంది పడుతున్నాము . పనులు కాని నిధుల కేటాయింపులో కానీ పూర్తి వివక్షత ఉన్నది . రాత్రి ఈ క్వశ్చన్ వచ్చిన తరువాత రాత్రి తిరిగి ఫోటోలు తీసి తెచ్చాను . తమకు పంపుతున్నాను . రోడ్స్ పరిస్థితి చూడండి . ట్యాక్స్ ఎక్కువ మేము కడతాము . నాకానిస్టిట్యుయెన్సీలో ఎక్కువ వస్తుంది . ఆ విషయం అందరికీ తెలుసు . నిధులు కేటాయింపులో చాలా అన్యాయం జరుగుతోంది . మంత్రిగారిని మీద్వారా కోరేది మళ్లీ కావాలంటే లిస్ట్ అంతా ఇస్తాను . దయచేసి ఆ పనులు చేయించాలని కోరుతున్నాను . దయచేసి ఆ ఫోటోలు చూడండి .

( ఫోటోలు గౌరవ స్పీకరుగారికి అందజేశారు )

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, ఇప్పటివరకు రు . 12 కోట్లు వారి నియోజకవర్గంలో ఖర్చుచేశాము . ఇంకా కావాలంటే డ్రయినేజ్, సిసిరోడ్స్, బిటి రోడ్స్ చేస్తాము . వారు చెప్పినదానికి ఇంకొక రు . 2 కోట్లు తేడా ఉంది . దానికోసం చాలా అన్యాయం జరిగిందని కిషన్‌రెడ్డిగారు చెప్పడం కాదు . ఆయన ఏది అడిగితే అది చేశాము . ఏ పని చేయమంటే అది చేశాము . ఇంకా కావాలంటే చేస్తాము . రు . 14 కోట్లకు, రు . 12 కోట్లకు తేడా ఏమిటి ? ఇంకా కావాలంటే అవసరమైతే రు . 14 కోట్లు కాదు, రు . 20 కోట్లు అయినా ఆ నియోజకవర్గానికి ఖర్చుచేస్తాము . డబ్బులు ఉన్నాయి . మీరు ఆ విధంగా ఆరోపణ చేయవద్దు . అధికారులు బాగా పనిచేస్తున్నారు . మంచి అధికారులు ఉన్నారు . అజమాయిషీ జరుగుతున్నది . మీరు ఏదన్నా జరగలేదు అని చెబితే వెంటనే చర్య తీసుకుంటాము, మీరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కిషన్‌రెడ్డిగారికి మనవిచేస్తున్నాను .

మిస్టర్ స్పీకర్ : మీరు రెండుకు ఏమి ఇబ్బంది అనేమాట చెబుతున్నారు . రెండు వాళ్లకు చాలా ముఖ్యం . There are two members for them.

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, కిషన్‌రెడ్డిగారి కోసం మాత్రమే కాదు . ప్రజలు అక్కడ వున్నవారు మాకు కూడా ఉన్నారు . ఆయన ఒక్కడికే కాదు . మా ప్రభుత్వానికి సానుభూతిపరులు, మా పార్టీ నాయకులు అక్కడ వున్నారు . ప్రజాసంక్షేమం కొరకు పనిచేయడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉంది . కిషన్‌రెడ్డిగారు రిప్రజెంటేటివ్ కనుక ఆయనకు రెస్పెక్ట్ ఇస్తాము . ఆయన చెప్పిన పనులు ఆలోచిస్తాము . తొందరపడమయితే టేకప్ చేస్తాము . ప్రజాసంక్షేమం కోసం ఎక్కడ ఏదిచేయాలో ఈ ప్రభుత్వం చేయడానికి సిద్ధంగా ఉంది . కావలసిన ధనం కేంద్రప్రభుత్వంనుండి మాకు వస్తుంది . పనులు జరుగుతాయి .

## షంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం సమీపాన అగ్రి ప్రోసెసింగ్ యూనిట్‌ను నెలకొల్పుట

ప్రశ్న నెం . 280(8797)

శ్రీ పి . శంకర రావు(షాద్‌నగర్), శ్రీ పి . వీరన్న(మహబూబ్‌నగర్)-గౌరవనీయులైన మార్కెటింగ్ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ రు . 100 .00 అంచనావ్యయంతో రంగారెడ్డి జిల్లా, శంషాబాదు అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలో అగ్రి ప్రాసెసింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం వద్ద ప్రతిపాదన ఏదైనా ఉందా ?

ఆ అయితే, ఆ వివరాలేమిటి ?

**మార్కెటింగు, గిడ్డంగుల శాఖ మంత్రి (శ్రీ ఎం . మారెప్ప):**

అ లేదండీ .

ఆ ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు .

DR.P.SHANKAR RAO: Sir, Mahbubnagar is the most backward district in the State. ముఖ్యమంత్రిగారు వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయాలని ఎంతో కృషి చేస్తున్నారు . మంత్రిగారికి ప్రత్యేకించి మనవిచేస్తున్నాను . గవర్నమెంట్ ల్యాండ్ ప్రొవైడ్ చేస్తాము . షాద్‌నగర్ నియోజకవర్గం, షాద్‌నగర్ కొత్తూరు ఇండస్ట్రియల్ ఏరియాలో ఆగ్రి ప్రాసెస్ యూనిట్ శాంక్షన్ చేయాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను .

శ్రీ ఎం . మారెప్ప ః స్పీకర్ సర్, గౌరవసభ్యులు అడిగిన విధంగా జవాబు చెప్పాల్సి ఉంది . రంగారెడ్డి జిల్లాలో .........

మిస్టర్ స్పీకర్ ః దాంట్లో డిస్‌ప్యూట్ లేదు . వారు అడిగిన ప్రశ్నపైన he has given a suggestion Minister Garu.

శ్రీ ఎం . మారెప్ప ః స్పీకర్ సర్ , గౌరవ సభ్యులు వేసిన ప్రశ్నకు, సప్లిమెంటరీగా అడిగిన ప్రశ్నకు , అక్కడి పరిస్థితులను బట్టి అక్కడ గవర్నమెంట్ ల్యాండ్ ఎవైలబిలిటీ ఉంటే మహబూబ్‌నగర్ కలక్టరుగారిని ఆదేశించి, నివేదికలు తెప్పించుకుని మార్క్‌ఫెడ్ ద్వారా పరిశీలించి న్యాయం చేస్తాము .

**అధిక బరువున్న ఖనిజాల రవాణా కారణంగా రోడ్లు దెబ్బతినుట**

ప్రశ్న నెం . 40(9266)

శ్రీ ఎస్ . శైలజానాథ్- గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

అ ఇటీవల అధిక బరువు కలిగిన ఖనిజాల రవాణా పెరిగిందన్న విషయం వాస్తవమేనా ?

ఆ అనుమతించిన పరిధిని మించి ఖనిజాల రవాణా జరుగుతుందన్న విషయం కూడా వాస్తవమేనా?

ఇ అయితే, సదరు రవాణా కారణంగా రహదారులు దెబ్బతింటున్నాయన్న విషయం వాస్తవమేనా?

ఈ మైనింగ్ కంపెనీల యజమానుల నుండి రోడ్డు నిర్వహణ సెస్, సర్‌చార్జిని వసూలుచేయాలని ప్రభుత్వం యోచిస్తున్నదా ?

ఉ అయితే, ఆ వివరాలేమిటి ?

**రోడ్లు, భవనాల శాఖ మంత్రి(శ్రీ టి . జీవన్ రెడ్డి,):**

అ అవునండీ .

ఆ అవునండీ .

ఇ అవునండీ .

ఈ లేదండీ .

ఉ మైనింగ్ కంపెనీల యజమానుల నుండి రోడ్లు, భవనాల శాఖ ఎటువంటి నిర్వహణ సెస్, సర్‌చార్జీలు వసూలుచేయడంలేదు . కానీ, మోటార్ వెహికల్ ( ఎంవి చట్టం ప్రకారం ) రవాణాశాఖ ఓవర్‌లోడింగ్ వాహనాలపై పెనాలిటీని విధిస్తున్నది .

శ్రీ ఎస్ . శైలజానాథ్ ః అధ్యక్షా, చాలావాటికి అవునని సమాధానం ఇచ్చినందుకు ధన్యవాదాలు . ఇక్కడ రెండు నిముషాలు సమయం నాకు ఇవ్వాలి . ఈ మధ్యకాలంలో మైనింగ్ రవాణా ఎక్కువ అయింది . ఇది కాకుండా చాలా పెద్దబరువులతో రోడ్లమీద వాహనాలు పోతున్నాయి . ప్రాక్టికల్‌గా చూచి ఈ ప్రశ్న వేశాను . ప్రత్యేకించి మా జిల్లాలో నా నియోజకవర్గం గుండా, అట్లాగే మా అత్తగారి వూరైన నెల్లూరుకు పోయేప్పుడు కూడా గమనించాను . ఒక సంవత్సరం క్రిందట చాలా అద్భుతంగా ఉన్నరోడ్లు ఇపుడు గుంతలు పడి మామూలు వాహనాలు పోవడానికి కూడా చాలా కష్టంగా ఉంది . చాలా విషయాలు మనకు తెలుసు . ఈ రోజు నూతనంగా వచ్చిన చాలా పెద్ద మోటారు ట్రాన్స్‌పోర్టు వాహనాల వలన రోడ్లు దెబ్బతింటున్నాయని అంగీకరించిన నేపథ్యంలో ఇంకొక అంశం పరిశీలించితే, ఈ మైనింగ్ మన జాతీయసంపద . కొద్దిమంది మైన్ ఓనర్స్ వ్యాపారం చేసుకుని లాభాలకు అమ్ముకుంటున్నారు . ఇది కూడా డిస్‌ప్యూట్ లేదు . కాకపోతే ఒకరి వ్యాపార నిమిత్తం ప్రజల డబ్బుతో నిర్మించిన రోడ్స్ నాశనం అయితే ఆయా కంపెనీలను బాధగలను చేయడం సబబుకదా అనే ఆలోచనతో నేను ప్రభుత్వాన్ని అడుగుతున్నాను . మోటారు వెహికల్ యాక్ట్ ప్రకారం ఫైన్ వేస్తున్నాము అనే మాట చెప్పారు . ఎన్ని ఫైన్లు వేస్తే ఎన్ హెచ్ 7 లో ఉదాహరణకు ఒక 10 కిలోమీటర్లు దెబ్బతింటే పది సంవత్సరాలు పెనాల్టీ వసూలుచేసిన దాని మరమ్మతుకు సరిపోదు . ఇటువంటి పరిస్థితిలో ప్రభుత్వం దయచేసి ప్రజల ఆస్తులను కాపాడడంతో పాటు, ప్రజల సౌకర్యం కోసం వేసిన రహదారులను కాపాడడం ఒకటి వెరసి ప్రభుత్వ ఖజానా పైన భారం తగ్గించుకునే అవకాశం ఉంది కాబట్టి ఆ విధంగా ఆలోచిస్తారా ? చెప్పాలని కోరుతున్నాను .

శ్రీ టి . జీవన్ రెడ్డి ః అధ్యక్షా, గౌరవసభ్యులు మనవిచేసింది వాస్తవం కూడా . రాష్ట్రంలో రోడ్స్ నిర్మాణం ఎంత నాణ్యతతో చేపట్టినప్పటికీ కూడా ఈ శాండ్, మెటల్, ఐరన్ ఓర్ కాని, ఇంకా గోదావరి జిల్లాల్లో ఓఎన్‌జిసికి సంబంధించి వాహనాలు గాని ఓవర్‌లోడ్‌తో రవాణా చేయడంతో రోడ్స్ నాణ్యత దెబ్బతింటుందనేది వాస్తవం . దీనికి సంబంధించి రవాణా శాఖతో కో ఆర్డినేషన్ చేసుకుని గతంలో కూడా క్యాబినెట్‌లో ఈ సమస్యపైన చర్చించడం జరిగింది . ఏ విధంగా ఈ ఓవర్‌లోడ్‌ను అదుపు చేయగలుగుతాము, ఓవర్‌లోడ్‌తో రవాణాచేసే వాహనాలపైన పన్ను విధించడానికి ఎటువంటి అవకాశం ఉంటుంది . బివోటి విధానంతో కొంతమేరకు ప్రత్యేకించి ఇటువంటి వాహనాలపైన అమలుచేసే అవకాశాలను పంశీలిస్తున్నాము . గౌరవసభ్యుల ఆందోళన దృష్టిలో ఉంచుకుని వారుచేసిన సూచనకు అనుగుణంగా ప్రజావసరాల నిమిత్తం ప్రజల సొమ్ముతో నిర్మాణం చేసిన రోడ్స్ కేవలం కొన్ని వ్యాపార సంస్థలు వారి వ్యాపార నిమిత్తం రవాణ చేస్తున్న వాహనాలతో దెబ్బతినడం బాధాకరమైన విషయం . దీనిని అదుపుచేయడానికి తప్పకుండా ప్రభుత్వం చర్య తీసుకుని రోడ్స్ నాణ్యతకు సంబంధించి, మెయిన్‌టెనెన్స్‌కు సంబంధించి వారిపైన పెనాల్టీ రుసుము వేసే అవకాశం ఉంటే దానిని కూడా పరిశీలించి చర్య తీసుకోవడం జరుగుతుందని మనవిచేస్తున్నాను .

## మైదాన ప్రాంతాలలో నివసిస్తున్న గిరిజనుల కోసం సంక్షేమ చర్యలు

ప్రశ్న నెం . 195(9442)

సర్వశ్రీ చాడ వెంకట రెడ్డి, జి . దేముడు, పి . వెంకట రెడ్డి, షేక్ నాసర్ వలీ, ఆర్ రవీంద్రకుమార్, పి . వెంకటేశ్వర్లు – గౌరవనీయులైన గిరిజన సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ	మైదాన ప్రాంతాలలో నివశిస్తున్న గిరిజనుల అభివృద్ధి కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి ?

ఆ	మైదానప్రాంతాలలో నివశిస్తున్న గిరిజనులకోసం సంక్షేమచర్యలను చేపట్టేందుకు రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో మైదాన ప్రాంత గిరిజన అభివృద్ధి ఏజెన్సీలను ఏర్పాటుచేయడానికి ప్రభుత్వం వద్ద ఏదైనా ప్రతిపాదన వుందా ?

ఇ	అయితే, వివరాలను సభా సమక్షంలో వుంచుతారా ?

**గిరిజన సంక్షేమ శాఖమంత్రి (శ్రీ డి . ఎస్ రెడ్యానాయక్)ః**

అ	మైదాన ప్రాంతాలలో నివశిస్తున్న షెడ్యూల్డుతెగల సంక్షేమం కోసం విద్యా, ఆర్థికాభివృద్ధి కొరకు ప్రభుత్వం కార్యక్రమాలను అమలు పరుస్తున్నది .

ఆ, ఇ	ఈ విషయం పరిశీలనలో వున్నది .

ఉ.11.10

శ్రీ ఆర్. రవీంద్రకుమార్ ః అధ్యక్షా, గిరిజనులు అనగానే మన రాష్ట్ర ప్రభుత్వానికి గుర్తుకు వచ్చేది ఐటిడిఏలు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న గిరిజనులు మాత్రమే . నేను అనేకసార్లు ఈ శాసనసభలో ప్రస్తావన చేయడం జరిగింది. ముఖ్యంగా ఈ మైదాన ప్రాంతంలోని గిరిజనులంటే, లంబాడాలు, ఎరుకుల, కొండమేర చెంచులు ఉన్నారు. ఈ రాష్ట్రంలో ఎటువంటి నిధులు వచ్చినా , గౌరవ మంత్రి గారు అలాట్ చేసే నిధులు ఐటిడిఏలకు, అదే విధంగా ఏజెన్సీ ప్రాంతాల్లోని గిరిజనులకు వెచ్చిస్తున్నారు. ఈ ప్రశ్న చాలా రోజుల నుండి అడుగుతున్నాము. మైదాన ప్రాంత గిరిజనులకు సంబంధించి అక్కడ గిరిజనాభివృద్ధి ఏజెన్సీలను ఏర్పాటు చేయాలనీ, ఐటిడిఏలను మైదాన ప్రాంతాలలో ఏర్పాటు చేయాలని పదే పదే అడుగుతున్నాము. గిరిజనులంటే, ముఖ్యంగా లంబాడాల గురించి ఈ సభలో చాలా సార్లు ప్రస్తావనకు తీసుకువచ్చాము. నల్గొండ జిల్లాలోని దేవరకొండ నా నియోజకవర్గంలో గిరిజన ఆడశిశువుల అమ్మకాలు దాదాపు 1995వ సంవత్సరం నుండి మొదలయింది. దానికి సంబంధించిన శాసనసభా కమిటి పరిశీలన చేసింది. గిరిజన ఆడపిల్లలను ఎందుకు అమ్ముతున్నారు? ఆ విషయం పరిశీలిస్తే, అక్కడున్న గిరిజనుల ఆర్థిక సమస్యలే కారణం . వారికి ఆర్థిక, విద్యా, వైద్యం, రోడ్లు, త్రాగునీరు మొదలైనవి. వారి ఆర్థికాభివృద్ధి కోసం ప్రభుత్వంలో చేపట్టే కార్యక్రమాలు క్రింది స్థాయిలో వారికి అందడం లేదు. కాబట్టి గిరిజన ఆడశిశువుల అమ్మకాలు జరుగుతున్నాయి. ఆ రోజు

శాసనసభ కమిటి అభిప్రాయాలను వ్యక్తపరచింది. తరువాత నల్గొండలోని దేవరకొండ ప్రాంతానికి కావలసిన వివిధ డిపార్ట్‌మెంట్స్ కోఆర్డినేషన్ అంటే ఎడ్యుకేషన్, వైద్యం, ఇరిగేషన్, రోడ్లు, హెల్త్‌కి సంబంధించి అన్నింటి మీద రు.26.40 కోట్లు ఈ ప్రాంతంలో ఒక ప్యాకేజ్ ఏర్పాటు చేసి వారి అభివృద్ధికి ఖర్చు చేయడానికి ఉంటుందనే ప్రతిపాదన ప్రభుత్వానికి పంపించారు. మొట్టమొదటిసారిగా, అసెంబ్లీలో 2004లో అడుగుపెట్టాను. బడ్జెట్ సమావేశాల్లో అప్పుడు ఈ విషయం చర్చించాము. మంత్రిగారు దీని మీద ప్యాకేజ్‌కి సంబంధించి అమలుచేస్తున్నాము, కలెక్టర్ నుండి ప్రతిపాదనలు వచ్చాయి, నల్గొండ జిల్లాల్లో దేవరకొండకు నిధులు ఇస్తామని చెప్పారు. మా నల్గొండ జిల్లాలో మాడా అధికారుల దృష్టికి కలెక్టర్ దృష్టికి తీసుకువెళితే ఇంతవరకూ రు.1.50 కోట్లు రిలీజు చేశారు. అదనంగా డబ్బులు రాలేదన్నారు. ఇలా దేవరకొండ మాత్రమే కాదు, నల్గొండ, మహబూబ్‌నగర్, రంగారెడ్డి, వరంగల్, కరీంనగర్, కర్నూలు ఎక్కడ చూసినా గిరిజన ఆడశిశువుల అమ్మకాలు దేవరకొండ నుండే మొదలు పెడితే, ఆంధ్ర మొత్తం వ్యాప్తి చెందే పరిస్థితి ఉంది. తెలంగాణా జిల్లాల్లో ఈ విధంగా ఉంటే, రాయలసీమ జిల్లాల్లో, అనంతపురం, కదిరి ప్రాంతాలలో పత్రికలు హెడ్‌లైన్స్‌లో కూడా ప్రచురించాయి. అక్కడున్న గిరిజన యువతులు పడుపు వృత్తి ద్వారా పుణే, ఇతర రాష్ట్రాలకు వెళ్లి ఆ వృత్తి ద్వారా కడుపు నింపుకునే పరిస్థితికి చేరుకున్నారు. మైదాన ప్రాంతంలో గిరిజనులపై ప్రభుత్వం వివక్షత చూపుతోంది. ఎస్‌టిలలో చేరిన ఈ లంబాడా, ఎరుకలకు సంబంధించి మంత్రిగారు సమాధానంలో ఏమి అన్నారంటే, వారికి కావలసిన ఆర్థికాభివృద్ధి విద్య కోసం ప్రయత్నం చేస్తున్నామన్నారు. ట్రైబల్ వెల్‌ఫేర్, ప్రైమరీ పాఠశాలలు ఎప్పుడయినా తాండాలలో వేశారా? సింగిల్ టీచర్ లేకుండా మూతబడ్డ పాఠశాలలు ఉన్నాయి. విద్యా వాలెంటీర్ల ద్వారా నడిపే పాఠశాలలు ఉన్నాయి. గ్రామాలకు తాండాలు చాలా దూరంగా ఉంటాయి. వాటికి రోడ్లు ఉండవు. ఇప్పటికి స్వాతంత్ర్యం వచ్చి 60 సంవత్సరాలు అయినా, కరెంటు వెలుగు చూడని ప్రాంతాలు గ్రామాలలో ఉన్నాయి. గ్రామపంచాయితీని యునిట్‌గా తీసుకుంటారు. ఆ గ్రామం వరకే కరెంటు ఇస్తారు. తండాలున్నా గ్రామ పంచాయితీని యూనిట్‌గా తీసుకుంటారు. గ్రామానికి కావలసిన రక్షిత మంచినీరు, పాఠశాల, హెల్త్ సెంటర్, కరెంటు ఉంటాయి. ప్రభుత్వ రికార్డ్‌లో ఆ ఊరికి అన్ని సౌకర్యాలు కల్పించామని అంటారు. ముఖ్యంగా లంబాడా తండాలు గ్రామానికి రెండు, మూడు కి.మీ దూరంలో ఉంటాయి. అక్కడ కరెంటు ఇవ్వరు. మంచినీటి సౌకర్యం ఉండదు. పాఠశాలలు ఉండవు. ఎక్కడయినా పాఠశాలలు ఉంటే టీచర్స్ ఉండరు. విద్యా వాలెంటీర్లు ఉండరు. ఇటువంటి పరిస్థితులు ఉన్నాయి. ఎక్కడయినా పాఠశాలలు చూస్తే, సింగిల్ టీచర్స్, విద్యా వాలెంటీర్స్ లేని పరిస్థితి ఉంది. దానితోబాటు ప్లెయిన్ ఏరియాకి సంబంధించి మాడా ప్యాకేజ్ ఉంది. అక్కడ డబ్బులు లేవు. మా నల్గొండ జిల్లాలో ఈ సంవత్సరం ఒక్కటి కూడా మాడా ద్వారా వారికి అందించిన అప్పులు లేదు. ఇతర కార్యక్రమాలు లేవు. మైదాన ప్రాంత గిరిజనులకు సంబంధించి గౌరవ మంత్రిగారు పరిశీలన చేసి వారికి నిధులు కేటాయించి కార్యక్రమాలు చేస్తే బాగుంటుందని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్: ఇప్పుడు గౌరవ సభ్యులు చాలా పెద్ద ప్రశ్న వేశారు. రాష్ట్రంలో ఈరోజు లెక్కల ప్రకారంగా చూస్తే, షుమారు 60 లక్షల మంది గిరిజనులు ఉన్నారని తెలుస్తోంది. ఇందులో దగ్గరదగ్గర 50 శాతం వరకూ మైదాన ప్రాంతాలలో ఉన్నారు. దాదాపు 52 శాతం గిరిజనులు ఏజెన్సీ ప్రాంతాలలో ఉన్నారు. గౌరవసభ్యులకు తెలుసు. ఏజె న్సీ ప్రాంతాలలో ఉన్న గిరిజనులకు మైదాన ప్రాంత గిరిజనులకుగాని ఈ ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేసింది. ముఖ్యంగా, నేను జవాబులో చెప్పాను. విద్యా కార్యక్రమాల విషయం, ఎకనామిక్ సపోర్ట్ స్కీమ్ ఇతరత్రా కార్యక్రమాలు చేస్తున్న విషయం గౌరవసభ్యులకు తెలియనిది కాదు. ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న గిరిజనులకు ఒక ప్రత్యేకమైన హక్కు రాజ్యాంగపరంగా ఉంది. 1/70 చట్టాన్ని అమలుచేసే

కార్యక్రమం ఆ ప్రాంతంలో ఉన్న ఉద్యోగాలు నూటికి నూరు శాతం అక్కడున్న లోకల్‌వారితో నింపే విషయం ప్రత్యేకమైన హక్కులు కల్పించడం జరిగింది. మైదాన ప్రాంతంలో ఉన్న గిరిజనులకు ఏదయినా అభివృద్ధి కార్యక్రమం, మౌలిక వసతులు ఏర్పాటు చేయాలంటే జిల్లా కలెక్టర్ వివిధ శాఖలను సమన్వయపరచి చేయాలి. ఇప్పటివరకూ మైదాన ప్రాంతంలో ఉన్న గిరిజన తండాలకు, ఎరుకల గూడాలకు, యానాది గూడాలకు ఈ మౌలిక వసతులు కల్పించలేదని రవీంద్రకుమార్‌గారు అన్నారు. రోడ్లకి అవకాశం లేదు. త్రాగునీరు, సాగునీరు, విద్యుత్ ఇవ్వడానికి ఇబ్బందిగా ఉంది. ఇక్కడ కార్యక్రమాలు చేపట్టడంలేదనే డిమాండ్ ఉంది. కాబట్టి డా.రాజశేఖరరెడ్డిగారి నాయకత్వంలో ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఏజెన్సీ ప్రాంతాలలో ఉన్న గిరిజనుల హక్కులకు వారి అభివృద్ధికి వారి సంక్షేమానికి ఎటువంటి అంతరాయం కలగకుండా మైదాన ప్రాంతంలో ఉన్న గిరిజనులకు వారిని అభివృద్ధి చేయాలని నివాస ప్రాంతాలకు మౌలిక వసతులు కల్పించాలనే లక్ష్యంతో ఒక ఆలోచన చేయడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రిగారు, మైదాన ప్రాంతాలలో గిరిజన లంబాడా తెగలకు చెందిన ప్రజా సంఘాల, ఎరుకల సంఘాలవారికి వారి డిమాండ్ మేరకు మైదాన ప్రాంతంలో ప్రత్యేకమైన గిరిజనాభివృద్ధి సంస్థను ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. దానికి కావలసిన నిధులు ఈ ప్రభుత్వం బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది. ఆ ఎస్టాబ్లిష్‌మెంట్ కోసం రు.2 కోట్లు మొన్ననే గౌరవ సభ్యులందరూ ఆమోదించడం జరిగింది. ఈ సంస్థను ఏర్పాటు చేసి రూపకల్పన చేసి త్వరలో వచ్చే 2008-09 ఆర్థిక సంవత్సరం నుండి ఏర్పాటు చేసి ఈ మైదాన ప్రాంతంలో ఉన్న నివాస ప్రాంతాలకు మౌలిక వసతులు కల్పించడానికి అంటే రోడ్లు, సాగునీరు, త్రాగునీరు, పాఠశాల భవనాలు ఇటువంటి వసతులు కల్పించి వారికి ప్రయోజనం చేకూర్చాలనే లక్ష్యంతో ట్రైబల్ సబ్ ప్లాన్ నిధుల నుండి షుమారు రు.500 కోట్లు మొబిలైజేషన్ చేసి కేటాయించాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది.

**ఉ. 11.20**

అధ్యక్షా, ఈ ఆలోచన గత ప్రభుత్వం చేయలేదు. ఈ ప్రభుత్వం ప్రత్యేకంగా ఈ విషయాన్ని గుర్తించి మైదాన ప్రాంతాల్లో కూడా ఏజన్సీని ఏర్పాటు చేయడానికి నిర్ణయం తీసుకొని దానికి కావలసిన ఉత్తర్వులను కూడా గౌ. ముఖ్యమంత్రి గారు ఇవ్వడం జరిగింది. అయితే ప్రతి జిల్లాకూ కావాలనే డిమాండ్ వుంది. గతంలో ఇలాంటి కార్యక్రమాలు ఎప్పుడూ లేవు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రత్యేకంగా తీసుకుంటున్నది. ఈ మధ్య గౌరవ ముఖ్యమంత్రి గారు గుంటూరు జిల్లా పర్యటనకు వెళ్లినప్పుడు మాకూ ఒక మైదాన ప్రాంత గిరిజన ఏజన్సీ కావాలన్న డిమాండు వచ్చింది. దానిని పరిశీలించవలసిందిగా గౌరవ ముఖ్యమంత్రి గారు మా శాఖను ఆదేశించడం జరిగింది. ఇదే కాకుండా దేవర కొండ లాంటి ప్రాంతాలలోని లంబాడా గిరిజనులు తమ కన్నబిడ్డల్ని అమ్ముకుంటున్నట్లు, అట్లాగే కదిరి, రాయచోటి, మదనపల్లి ప్రాంతాలలో హ్యుమన్ ట్రాఫికింగ్ లాంటి సంఘ వ్యతిరేక కార్యక్రమాలు జరుగుతున్నట్లు ప్రభుత్వ దృష్టికి రావడంతో దానిపై ఒక స్ట డీ టీంను నియమించిన మీదట ఆ టీం రు. 26.40 కోట్ల ప్రత్యేక ప్యాకేజీతో విద్య, వైద్యం, ఐసిడిఎస్ లాంటి వివిధ డిపార్టుమెంట్ల ద్వారా ప్రత్యేక ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలన్న రెకమెండేషన్‌కు అనుగుణంగా రు. రెండు కోట్ల 74 లక్షలు దేవర కొండ ప్రాంతానికి కేటాయిస్తూ అందులో రు. ఒక కోటి 50 లక్షలు రిలీజ్ చేయడం జరిగింది. అట్లాగే కదిరి ప్రాంతానికి రు. 2 కోట్ల 90 లక్షలు కేటాయించి ఆ ప్రాంతంలోని గిరిజనులలో వెనుకబాటుతనాన్ని తగ్గించేందుకు మరియు అక్కడి గిరిజన అమ్మాయిల ట్రాఫికింగ్ మరియుశిశువుల విక్రయం లాంటి సంఘ వ్యతిరేక కార్యక్రమాలను తొలగించేందుకు, వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పడేందుకు వచ్చే సంవత్సరంలో కూడా ఇతోధిక నిధులు కేటాయించేందుకు తప్పకుండా చర్యలు తీసుకోవడం జరిగుతుంది.

శ్రీ ఆర్.రవీంద్ర కుమార్ః అధ్యక్షా, మంత్రిగారు మైదాన ప్రాంతాల గిరిజన అభివృద్ధి ఏజన్సీకి సంబంధించి ఎస్టాబ్లిష్మెంట్ కోసం బడ్జెట్లో రు. 2 కోట్లు అలకేట్ చేశామంటున్నారు. సరే. అది ఒక రకంగా అభినందించదగ్గ విషయమే. అయినప్పటికీ నేను చాలా రోజుల నుంచి ఇదే శాసనసభలో అడుగుతున్నాను. దేవరకొండ ప్రాంతానికి సంబంధించి 1995లో శాసనసభా కమిటీ పర్యటనకు వెళ్లింది. అప్పుడు అందులో నోముల నర్సింహయ్య గారు కూడా సభ్యులనుకుంటాను. ఆ ప్రాంతంలోని గిరిజనుల పరిస్థితి చాలా దారుణంగా వుందని, వారికి విద్య,వైద్యం, రోడ్లు, త్రాగునీరు లాంటి మౌలిక వసతులు కూడా లేవని ప్రభుత్వానికి ఒక నివేదిక ఇచ్చింది. మా ప్రాంతంలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు ముంపుకు గురైన అనేక గ్రామాలు కొండల్లో, గుట్టల్లో వున్నాయి. ముఖ్యంగా చెన్నంపల్లి, పెద్ద అడిశర్లపల్లి మండలాలు పూర్తిగా గుట్టలో, కొండల్లో వుండటం వల్ల అక్కడి ప్రజలకు త్రాగు నీరు, రోడ్లు లాంటివి కూడా లేక మనుషులు తిరగలేని పరిస్థితి వుంది. అక్కడ ఏదైనా అనుకోని ఇన్సిడెంట్ జరిగితే అక్కడి ప్రజలు 70 కిలోమీటర్ల దూరం కొండల్లో, గుట్టల్లోనే నడుస్తూ క్రిందకు రావాల్సివుంటుంది. దానికి సంబంధించి రు. 26 కోట్ల 40 లక్షల ప్రత్యేక ప్యాకేజీతో కార్యక్రమాలను అమలు చేయాలని జిల్లా కలెక్టర్ గారు ప్రతిపాదనలు పంపించడం జరిగింది. నేను 2004లో శాసనసభ్యునిగా తొలిసారి ఆ అంశంపై ఇదే సభలో ఒక ప్రశ్న వేసినప్పుడు మంత్రి గారు దాని అమలుపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇప్పటికి నాలుగు సంవత్సరాలైంది. రెండున్నర కోట్లు శాంక్షన్ ఇచ్చామంటున్నారు. శాంక్షన్ ఇచ్చిన మాట నిజమే. కాని అందులో రు. 64 లక్షలు మాత్రమే రిలీజ్ చేయడం జరిగింది. కాని మంత్రి గారు కోటిన్నర రిలీజ్ చేశామంటున్నారు. రెండు కోట్లు శాంక్షన్ చేసి కేవలంరు. 64 లక్షలు మాత్రమే రిలీజ్ చేయడం దారుణం. దేవర కొండ ప్రాంతానికి సంబంధించి రు. 26 కోట్ల ప్యాకేజీ కార్యక్రమం వుందా లేదా తెలపాలని గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్ః అధ్యక్షా, రు. 26 కోట్ల 40 లక్షల ప్రత్యేక ప్యాకేజీ క్రింద కార్యక్రమాలు అమలు చేస్తే బాగుంటుందని అప్పటి కలెక్టర్ ప్రదిపాదనలు పంపిన మాట వాస్తవమే. కాదనటం లేదు. అయితే వివిధ డిపార్టుమెంటులన్నీ కలిపి ఆ ప్రాంతంలో గిరిజనుల అభివృద్ధికి ఆ కార్యక్రమాలు చేస్తేవారిని పైకి తీసుకురావటానికి అవకాశముంటుందని నివేదిక పంపించారు. దానికి అనుగుణంగానే మా శాఖ ఈ ఆర్థిక సంవత్సరంలో రు. 2 కోట్ల 74 లక్షలు బడ్జెట్లో కేటాయించడం జరిగింది. ఈ సంవత్సరం కొంత రిలీజ్ చేసి మిగతాది వచ్చే సంవత్సరంలో రిలీజ్ చేయడం జరుగుతుంది. ఇదే కాకుండా కదిరి ప్రాంతంలోని పేద అమ్మాయిలు ముంబై, పుణె లాంటి దూర ప్రాంతాలకు ట్రాఫికింగ్ లాంటి సంఘ వ్యతిరేక కార్యక్రమాలకు గురవుతున్న పరిస్థితుల్లో వారిని ఆనుకోవటానికి రు. 2 కోట్ల 90 లక్షలు ఆ ప్రాంతానికి నేను స్వయంగా వెళ్లి లాభోక్తలను గుర్తించి ఇవ్వడం జరిగింది. అట్లాగే రాయచోటి, మదనపల్లి ప్రాంతాలలో కూడా ట్రాఫికింగ్ లాంటి సంఘ వ్యతిరేక కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిసి అక్కడ కూడా నిధులు ఇచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నాము. మైదాన ప్రాంతాలలోని గిరిజన తండాలలోనూ, గూడేలలోనూ అభివృద్ధి కార్యక్రమాలు మెయిన్ గ్రామాలలో జరుగుతున్నప్పటికీ వాటి వరకు అవి చేరడం లేదన్న ఉద్దేశంతో 500 జనాభా వున్న గిరిజన తండాలను, గూడేలను గ్రామపంచాయతీలుగా మార్చాలన్న ఉద్దేశం ఈ ప్రభుత్వానికి వుంది. వాటికి సంబంధించి ఏయే తండాలను ఏయే గూడేలను కలపాలి అన్న విషయాలను భౌగోళికంగాపరిశీలించి, స్టడీ చేసి ప్రతిపాదనలను పంపచమని ఆదేశించడం జరిగింది. త్వరలో దాని మీద నిర్ణయం తీసుకొని కచ్చితంగా రాబోయే ఎన్నికల నాటికి వాటిని గ్రామపంచాయతీలుగా మార్చి ఎన్నికలు కూడా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటాము.

అట్లాగే మైదాన ప్రాంతాలలో గిరిజన అభివృద్ధి ఏజన్సీలను ఏర్పాటు చేయడం ఈ ప్రభుత్వ లక్ష్యం. అదేవిధంగా రు. 500 కోట్ల ట్రైబల్ సబ్ ప్లాన్ ద్వారా నిధులను మొబిలైజ్ చేసి మైదాన ప్రాంతాల అభివృద్ధిక్ష ఖర్చు పెట్టాలన్నది కూడా ఈ ప్రభుత్వ లక్ష్యం. గౌరవ సభ్యులు రవీంద్ర కుమార్ గారు 70 కిలోమీటర్ల దూరం సరియైన రోడ్డు సౌకర్యం లేనందువల్ల కొండల్లో, గుట్టల్లో నడవాల్సివస్తుందని చెప్పడం జరిగింది. దానికి సంబంధించిన వివరాలిస్తే ప్రత్యేకంగా వచ్చే సంవత్సరంలో అక్కడ రోడ్డు సౌకర్యం కల్పించటానికి చర్య తీసుకుంటాము.

## నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు - వ్రాతపూర్వక సమాధానములు(అనుబంధము-1)

MR.SPEAKER: Both Short Notice Questions are postponed Tea break for Ffifteen minutes.

(The House then adjourned for Fifteen minutes tea break at 11.28 A.M.)

**(After Tea break, the House re-assembled at 12.16 p.m. with the Hon'ble Speaker in the Chair.)**

శ్రీ జి. దేముడు(చింతపల్లి) ః సార్, జీరో అవర్ టేకప్ చేయండి.

MR.SPEAKER: Reports of the Committee on Public Accounts are deemed to have been presented. All Papers are deemed to have been laid on the Table.

## కమిటీ నివేదికల సమర్పణ

SRI YANAMALA RAMAKRISHNUDU, CHAIRMAN, PUBLIC ACCOUNTS COMMITTEE: Speaker Sir, I beg to present:

1. "Eighth Report on the Reports of the Comptroller and Auditor General of India (Civil & Revenue Receipts) and Appropriation Accounts for the years 1996-97, 1997-98 1998-99 and the Report of C&AG of India (Civil) and Appropriation Accounts for the year 1999-2000 pertaining to Irrigation and CAD Department."
2. "Ninth Report on the Reports of the Comptroller and Auditor General of India (Civil) and Appropriation Accounts for the years 1996-97 and 1997-98 pertaining to Education Department.
3. "Tenth Report on the Reports of the Comptroller and Auditor General of India (Civil & Revenue Receipts) and Appropriation Accounts for the years 1999-2000 and 2000-2001 to Municipal Administration & Urban Development Department."

MR.SPEAKER: Reports Presented.

## సభా సమక్షములో ఉంచిన పత్రములు

1. "A copy of the Annual Report of the Andhra Pradesh Information Commission for the year 2007, as required under Section 25(4) of the Right to Information Act, 2005.
2. "A copy of the Report of Justice P.Ramakrishnam Raju, Commission of Inquiry together with the Memorandum of Action Taken thereon, in the matter of Inquiry into allotment of Government lands at Rs.1.00 Lakh Per Acre and Grant of Mining Lease in favour of M/s.Raghuram Cements Limited, Hyderabad dated the 29th day of August 2007, as required under Section 3 of the Commissions of Inquiry Act, 1952.

Now I have an announcement to make.

ప్రకటన

1. ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిలలో 25-3-08 నాడు పాసైన బిల్స్ గురించి

**ANNOUNCEMENT**

I am to announce to the House that I have received the following messages from the Leigslative Council:

1. In accordance with Rule 147 of the Ad-hoc Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Council, I return herewith a copy of the following Bills as passed in the Andhra Pradesh Legislative Assembly at its sitting held on 18-03-2008 and transmitted to the Andhra Pradesh Legislative Council for its recommendations duly signed by me and state that this House has no recommendations to make to the Andhra Pradesh Legislative Assembly in regard to the Bills passed by the Andhra Pradesh Legislative Council on 25th March, 2008:

    1. The Andhra Pradesh Land Reforms (Ceiling on Agricultural Holdings) (Amendment) Bill, 2008 (L.A.Bill No.1 of 2008).
    2. The Andhra Pradesh Medicare Service Persons and Medicare Service Institutions (Prevention of Violence and Damage to Property) Bill, 2008 (L.A.Bill No.2 of 2008).
    3. The Jawaharlal Nehru Technological University (Amendment) Bill, 2008 (L.A.Bill No.3 of 2008).
    4. The Andhra Pradesh Municipal Corporations (Amendment) Bill, 2008 (L.A.Bill No.5 of 2008).
    5. The Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 2008 (L.A.Bill No.6 of 2008).
    6. The Andhra Pradesh Municipal Laws (Second Amendment) Bill, 2008 (L.A.Bill No.7 of 2008).
    7. The Andhra Pradesh Municipal Laws (Third Amendment) Bill, 2008 (L.A.Bill No.8 of 2008).
    8. The Andhra Pradesh Municipal Laws and Urban Areas (Development) (Amendment) Bill, 2008 (L.A.Bill No.9 of 2008)
    9. The Andhra Pradesh Municipal Laws and Andhra Pradesh Urban Areas (Development) (Second Amendment) Bill, 2008 (L.A.Bill No.10 of 2008).
    10. The Andhra Pradesh Motor Vehicles Taxation (Amendment) Bill, 2008 (L.A.Bill No.11 of 2008).

It is signed by Dr.A.Chakrapani, Hon'ble Chairman, Andhra Pradesh Legislative Council. To further add to it, .

2. In accordance with Rule 147 of the Ad-hoc Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Council, I return herewith a copy of the Rajiv Gandhi University of Knowledge Technologies Bill, 2008 as passed in the Andhra Pradesh Legislative Assembly at its sitting held on 19-03-2008 and transmitted to the Andhra Pradesh Legislative Council for its recommendations duly signed by me and state that this House has no recommendations to make to the Andhra Pradesh Legislative Assembly in regard to the Bills passed by the Andhra Pradesh Legislative Council on 26th March, 2008.

signed by Dr.A.Chakrapani, Hon'ble Chairman, Andhra Pradesh Legislative Council.

## 2. 27-3-09 తేదీ నాడు రవీంద్ర భారతిలో జరుగు సాంస్కృతిక కార్యక్రమాలను గురించి

I am to announce to the House that in connection with the 22nd Legislators' Sports and cultural Meet, 2008, the Cultural Programmes will be held from 6.30 p.m. onwards on Thursday, the 27th March, 2008 at Ravindra Bharathi Auditorium, Hyderabad.

All the Hon'ble Members of Legislative Assembly are therefore, requested to attend the cultural programme where we will see the legislators at their colourful best.

## 2008-09 సంవత్సరానికి ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థనపై 18వ మరియు ఆఖరి రోజు ఓటింగు

| | | | |
|---|---|---|---|
| అభ్యర్థన నెం. **1** | **(1)** | – | రాష్ట్ర శాసన మండలి |
| అభ్యర్థన నెం. **IX** | **(9)** | – | ద్రవ్య పాలన, ప్రణాళిక, సర్వేలు, గణాంకాలు |
| అభ్యర్థన నెం. **II** | **(2)** | – | గవర్నరు, మంత్రి మండలి |
| అభ్యర్థన నెం. **IV** | **(4)** | – | సాధారణ పరిపాలన, ఎన్నికలు |
| అభ్యర్థన నెం. **III** | **(3)** | – | న్యాయ పాలన |
| అభ్యర్థన నెం. **XIX** | **(19)** | – | సమాచార, పౌర సంబంధాలు |

(ప్రతిపాదించబడినవి)

SRI K.ROSAIAH: Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.55,04,45,000/- under Demand No. I(1) – State Legislature.

"That the Government be granted a sum not exceeding Rs.7881,10,82,000/- under Demand No. IX (9) – Fiscal Administration, Planning, Surveys and Statistics."

SRI K.ROSAIAH (on behalf of the Chief Minister): Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.11,61,00,000/- under Demand No.II (2) – Governor and Council of Ministers."

"That the Government be granted a sum not exceeding Rs.238,74,47,000/- under Demand No.IV(4) – General Administration and Elections."

SRI K.RAMAKRISHNA: (on behalf of the Minister for law Courts Technicalo Education and I.T.I.S) Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.314,04,59,000/- under Demand No.III(3) – Administration of Justice."

SRI ANAM RAMNARAYANA REDDY: Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.120,01,69,000/- under Demand No.XIX(19) – Information and Public Relations."

MR. SPEAKER : Demands moved. Cut Motion Nos.1277 to 1309 are deemed to have been moved. (అనుబంధము-2)

మ. 12.20

## జీరో అవర్

శ్రీమతి జి. జయలక్ష్మమ్మ(ధర్మవరం): అధ్యక్షా, అనంతపురం జిల్లా నిత్య కరవు కాటకాలకు నిలయమని గుర్తెరిగి పెన్నా అహోబిళం వద్ద 11.10 టి.ఎం.సిల సామార్థ్యం గల రిజర్వాయరు నిర్మించారు. తద్వారా కూదెరు, శింగనమల, అనంతపురం, రాప్తాడు, ధర్మవరం, చెన్నేకొత్తపల్లి, బత్తలపల్లి, నార్పల మరియు తాడిమర్రి మండలాలకు త్రాగునీరు, సాగునీరు సరఫరా చేయుటకు నిర్దేశించి రాజర్వాయరు నిర్మించినారు. ఈ రిజర్వాయరు ద్వారా ధర్మవరం బ్రాంచి కాలువ మరియు పప్పూరు బ్రాంచి కాలువ కూడా పుర్తి చేయబడినది. పై కాలువల ద్వారా 55 చెరువులకు నీరు వదిలి 7,500 ఎకరాలకు సాగునీరు మరియు కాలువల ద్వారా 50,000 ఎకరాలకు సాగునీరు అందించుటకు మరియు దాదాపు 9 మండలాల ప్రజలకు త్రాగునీరు సరఫరా చేయుటకు నిర్దేశించి నిర్మించారు. తుంగభద్ర డ్యాం నుండి 5 టి.ఎం.సిల నీరు పి.ఎ.బి.ఆర్.కు కేటాయించడమైనది. 1994 నుండి అరకొర నీటిని మాత్రమే కొన్ని చెరువులకు వదులుతున్నారు. ఇంతవరకు పూర్తి స్థాయిలో 5 టి.యం.సిల నీటిని వదిలింది లేదు. అన్ని చెరువులు నిండిన దాఖలాలు కూడా లేవు. ధర్మవరం కాలువ ద్వారా ఇంతవరకూ పూర్తి స్థాయిలో చెరువులకు నీరు అందకుండా ఉంది. పూర్తి స్థాయి నీటి విడుదల కొరకు ఎన్నో ఉద్యమాలు జరిగినప్పటికీ ప్రభుత్వ స్పందన కనిపించటం లేదు.

శ్రీ జె.సి. దివాకర్‌రెడ్డి: అధ్యక్షా, అయిదు టి.యం.సిలు అనే మాట కాదు. ఆ మధ్యలో చెరువులకు నీళ్లు అందించాము. డబ్బు కూడా రిలీజ్ అయ్యింది. ఇంకా ఫర్ధర్‌గా ఏదైనా ఉంటే , దానిని కన్సిడర్ చేసి పనులు చేయిస్తాము.

శ్రీ కె. లక్ష్మణమూర్తి (నాగూరు): అధ్యక్షా, వైజాగ్ గిరిజన ప్రాంతానికి సంబంధించిన అంశం. నాగూరు నియోజకవర్గం గుమ్మలక్ష్మీపురం గ్రామంలో ఆరు పంచాయతీలలోని నలభై గ్రామాలకు సంబంధించి 12 వేల మందికి ఇవ్వాల్టి వరకూ వైద్యం అందడం లేదు. 2006 వ సంవత్సరంలో కేవలం నెల రోజులలోనే నలభై అయిదు మంది చనిపోయారు. ఆ విషయాన్ని సంబంధిత మంత్రి గారి దృష్టికి, ప్రభుత్వం దృష్టికి కూడా తీసుకురావడం జరిగింది. ప్రభుత్వం స్పందించి డైరెక్టర్ అఫ్ హెల్త్‌ని వివరణ కోరింది. ఆ తరువాత డి.యం అండ్ హెచ్.ఒను రిపోర్ట్ తెప్పించమని కూడా అన్నారు. ఏరువాడ గ్రామంలో పి.హెచ్.సి పెడితే 12 వేల మంది జనాభాకు వైద్యం అందుతుందని ఆ రోజు చెప్పడం జరిగింది. జిల్లా డి.యం అండ్ హెచ్.ఒ గారు అక్కడ పి.హెచ్.సి ఏర్పాటుచేయడానికి అవకాశం ఉందని చెప్పినా ఇప్పటివరకూ ఏ చర్యా తీసుకోలేదు. గుమ్మలక్ష్మీపురం లోని ఏరువాడ గ్రామంలో పి.హెచ్.సిని ఏర్పాటు చెయ్యడానికి ప్రభుత్వం కృషి చెయ్యాలని, గిరిజనులకు వైద్య సౌకర్యాన్ని అందించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. తగు చర్యలు తీసుకుంటాము.

శ్రీ చాడా వెంకట్‌రెడ్డి: అధ్యక్షా, ఇది రెవెన్యూ మినిస్టర్‌కి సంబంధించినది. గత సంవత్సరం నుండీ ఈ రాష్ట్రంలో సాగు భూముల కోసం, ఇళ్ల స్థలాల కోసం భూపోరాటాలు ఉధృతంగా సాగుతున్నాయి. అనేక గ్రామాలలో, నగరాలలో ఈ పోరాటాలు జరుగుతున్నాయి. ఈ పోరాటాలలో భాగంగా అనేక మందిపై కేసులు పెట్టారు, కొంత మంది పై లాఠీ ఛార్జ్ చేశారు, కొంతమంది చిత్రహింసలకు గురిచేశారు, జైళ్లకు కూడా పంపించారు. ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని అనేక సార్లు చెప్పాము. రంగారెడ్డి జిల్లా రాజవరం లోని ఇళ్ల స్థలాలకు సంబంధించి, చినగంజాంలోని స్నో వైట్ కంపెనీకి సంబంధించిన ప్రభుత్వ భూముల గురించి అనేక సార్లు చెప్పాము. దున్నపోతు మీద వర్షం పడుతున్నట్లుగా ప్రభుత్వ వైఖరి ఉంది. ఏమీ పట్టించుకోవడం లేదు. ప్రభుత్వం తక్షణమే స్పందించాలని కోరుతున్నాను. భూ కమీషన్‌ని వేశామని చెప్పారు. అది పనిచెయ్యడం లేదు. ఈ పోరాటాలకు సంబంధించి ఎక్కడెక్కడ ఆక్రమణలు జరిగాయో వాటిపై ఒక శ్వేతపత్రాన్ని విడుదల చెయ్యాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇంకా పోరాటాలు ఉధృతం అయ్యే అవకాశం ఉంది. దానికి ప్రభుత్వం బాధ్యత వహించవలసి వస్తుందని తమరి ద్వారా మంత్రి గారికి తెలియపరుస్తున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. నిన్నో, మొన్నో ఇక్కడే రెండు చట్టాలను ఆమోదించాము. కమిటీ సిఫార్సులను ప్రభుత్వం పట్టించుకోలేదని చెబుతున్నారు. చట్టాలను ఆమోదించి కూడా సభ్యులు ఆ విధంగా మాట్లాడడంలో అర్థం లేదని భావిస్తున్నాము. అయినా ఇతర విషయాలు వారు చెప్పారు, అవన్నీ పరిశీలిస్తాము.

جناب سید احمد پاشاہ قادری: جناب اسپیکر صاحب! ہماری ریاست کے مختلف علاقوں میں اور شہر حیدرآباد میں road widening کے کام چل رہے ہیں۔ میں اس سلسلہ میں ایک وضاحت ضروری سمجھتا ہوں کہ جب حیدرآباد منسپل کارپوریشن میں پچھلے کئی برسوں سے ہماری majority تھی تو ہم نے ایک پالیسی بنائی تھی کہ road widening میں مذہبی مقامات کو نقصان پہنچائے بغیر کشادگی کریں گے۔ آج ہمارا مطالبہ یہی ہے کہ Roads & Buildings Deparatment کی طرف سے جتنی جگہوں، اسٹیٹ ہائی وے، نیشنل ہائی وے پر جو سڑکوں کی کشادگی کا کام ہورہا ہے، وہاں پر جو مساجد آرہے ہیں، ان کا تحفظ کیا جائے۔ پوچمپاڈ پراجکٹ کے پاس ایک مسجد کے بالکل قریب تک road widening کی گئی۔ اس سلسلہ میں ہمارے اکبرالدین اویسی صاحب نے حکومت کو اور منسٹر صاحب کو توجہ دلائی ہے۔ ایسے ہی انٹرنیشنل ایرپورٹ کے راستوں میں بہت ساری مساجد ہیں، جیسے مسجد نوری ہے اور دیگر مساجد ہیں جن کا تحفظ بے حد ضروری ہے۔ حیدرآباد میں بھی سڑکوں کی کشادگی کا کام جاری ہے۔ آج صبح ہی کی بات ہے کہ یہ اطلاع ملی کہ علی آباد میں road widening کے عنوان پر کسی مسجد کو نقصان پہنچایا گیا۔ اکبر صاحب کی ہدایت پر میں نے وہاں کا دورہ کیا، تو حسینی مسجد، چنے کی بھٹی، علی آباد میں شرپسندوں نے مسجد کے دروازہ کو نقصان پہنچایا، اور اس دروازہ کو شہید کرنے کی کوشش کی۔ ہم نے وہاں کا دورہ کیا۔ ہم مطالبہ کرتے ہیں کہ حکومت پولیس کو سختی سے ہدایت دے کہ وہ شرپسندوں کے خلاف سخت کارروائی کریں۔ اس کیس میں پولیس کو ان خاطیوں کے خلاف سختی سے ایکشن لینا چاہئے جو شہر کی پرامن فضاء کو مکدر کرنا چاہ رہے ہیں۔ میں یہی کہنا چاہتا ہوں کہ جہاں کہیں بھی road widening ہو، اگر مساجد، درگاہوں اور عاشورخانوں کے تحفظ کا لحاظ کرتے ہوئے سڑکوں کی کشادگی کا کام کریں، تو میں سمجھتا ہوں کہ کسی کے بھی مذہبی جذبات مجروح نہیں ہوں گے۔ علی آباد کے واقعہ میں بھی جو افواہیں پھیلائی گئیں، اس کے خلاف شرپسندوں کی کارروائی ہمارے سامنے آئی ہے۔ اس کے تعلق سے ہم چاہتے ہیں کہ ایسے شرپسند لوگ جو شہر کی پرامن فضاء کو خراب کرنا چاہ رہے ہیں، حکومت ان کے خلاف کارروئی کرے۔ میں یہ چاہوں گا کہ مساجد، درگاہوں اور عاشورخانوں کے تحفظ کے لئے حکومت تیقن دیکر عملی طور پر اقدام کرے کہ سڑکوں کی کشادگی میں مذہبی مقامات کا تحفظ ہوگا۔ شکریہ۔

ఉ.12.30

శ్రీ కోనేరు రంగారావు: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. తగిన చర్యలు తీసుకొనుటకు అధికారులకు ఆదేశాలిస్తామని తెలియజేస్తున్నాను.

శ్రీ కొమిరెడ్డి రాములు(మెట్‌పల్లి): అధ్యక్షా, నేను ప్రస్తావిస్తున్న అంశం పంచాయతీరాజ్ శాఖామంత్రిగారికి సంబంధించినది. కరీంనగర్ జిల్లా మెట్‌పల్లి నియోజకవర్గంలోని ఆరు మండలాలలోని రోడ్లు అన్నీ అధ్వాన్నంగా ఉన్నాయి. త్వరలో పార్లమెంటు ఉపఎన్నికలు జరగబోతున్నాయి. అన్ని పార్టీలకు చెందిన నాయకులు జిల్లాకు వస్తారు. మీరు కూడా వస్తారు. కావున పంచాయతీరాజ్ శాఖా మంత్రిగారు మెట్‌పల్లి నియోజకవర్గంలోని పంచాయతీ రాజ్ రోడ్లు, బ్రిడ్జిల విషయమై సమీక్షించి, వాటికి అవసరమైన నిధులు విడుదలచేసి రిపేర్లు చేయించాలని కోరుతున్నాను. సుమారు పది నుంచి పదహేను కోట్ల రూపాయల నిధులు

ఇచ్చినట్లయితే ఈ పనులన్నీ పూర్తవుతాయి. లేకపోతే పనులు జరగకుండా పనులన్నీ అలాగే పెండింగ్‌లో ఉంటాయి. This is my special appeal to the Hon'ble Minister for Panchayatraj. I am requesting and inviting him to my constituency to see all these roads.

శ్రీ జె.సి.దివాకరరెడ్డిః అధ్యక్షా, వారు చాలా చిన్న మొత్తం అనగా పదిహేను కోట్ల రూపాయలు మెట్‌పల్లి నియోజకవర్గంలోని పంచాయితీరాజ్ రోడ్లు, వంతెనల రిపేర్లకు అడిగారు. అది చిన్న మొత్తం కావున నేను మా శాఖాధికారులను పిలిపించి మాట్లాడతానని మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీమతి డి.కె.అరుణ(గద్వాల)ః అధ్యక్షా, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 23 జిల్లాలో ఎస్సీ ఉపకులం అయిన హొలియ దాసరులకు కులధ్రువీకరణ పత్రాల గురించి అడుగుతున్నాను. ముఖ్యంగా గమనించవలసిన విషయమేమంటే హొలియ దాసరుల జీవన విధానం, వారి ఆచార వ్యవహారాలు చాలా భిన్నంగా ఉంటాయి. ఆ కులంలోని పురుషులు హరికథలు, వీధినాటకాలు, భాగవతాలు, యక్షగానాలు లాంటి ఆటపాటల ద్వారా వీరు సీతారచికలు, తాళాలు, మద్దెలు తదితర వాయిద్య సామాగ్రితో భుజకిరిటాలను ధరించి, ముఖాలకు రంగు పూసుకొని జానపద కళలను ప్రదర్శిస్తారు. గత కాలంలో వీరికి ప్రజలనుంచి విశేష ఆదరణ లభించింది. వీరి బతుకుదెరువుకోసం అవసరమైన ధాన్యాన్ని, డబ్బులను, ఇతర వస్తువులకు ప్రజలు హొలియదాసరి కళాకారులకు సంభావనగా ప్రజలు ఇచ్చేవారు. పూర్వకాలంలో వారు ఆ విధమైన ఆసరాతో చాలా సుఖంగా జీవనం సాగించేవారు. పురుషులు అడవిలోని చిన్న చిన్న జంతువులను వేటాడి తినేవారు. ఆ విధంగా వారు రోజుకొక గ్రామానికి వెళ్లి నాటకాలు ప్రదర్శించి సంచార జాతులుగా జీవనం సాగించేవారు. పురుషులతో సమానంగా మహిళలు కూడా తాటిబుట్టలు తలమీద పెట్టుకొని ఊరూరా తిరుగుతూ తాటిగిలకలు, కిసురుకాయలు, ముడిదారాలు, జీడిగింజలు అమ్ముకొనేవారు. ప్రస్తుతం మారుతున్న జీవన విధానంలో వారు ఆ వస్తువులకు బదులుగా కంపెనీలు తయారుచేస్తున్న దువ్వెనలు, అద్దాలు, పిన్నులులాంటి చిన్న చిన్న వస్తువులు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఎస్సీ ఉపకులమైన హొలియదాసరులు తెలంగాణ ప్రాంతంలోనే ఉన్నారని ప్రభుత్వం కూడా ఇంతకు ముందే గుర్తించింది. వారి జీవన విధానాన్ని, ఆచార వ్యవహారాలను గమనించి ప్రభుత్వం వారికి ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలు కూడా జారీచేసింది. వారి కులం పేరులో దాసరి అని ఉండడంవలన వారిని కొన్ని చోట్ల వెనుకబడిన కులాలుగా చూపిస్తున్నారు. మాల దాసరి అని ఉన్నవారిని ఎస్సీలుగా గుర్తిస్తున్నారు. ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని హొలియదాసరులను ఎస్సీలుగా గుర్తించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డిః అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. పరిశీలించడం జరుగుతుంది.

శ్రీ బాజిరెడ్డి గోవర్ధన్(బన్సవాడ)ః అధ్యక్షా, నేను ప్రస్తావిస్తున్న విషయం భారీ నీటిపారుదల శాఖామంత్రిగారికి సంబంధించింది. నిజామాబాద్ జిల్లాలోని నిజాంసాగర్ ప్రాజెక్టు నిర్మించి ఇప్పటికి సుమారు డెబ్బై, ఎనభై సంవత్సరాలు అయింది. ఈ ప్రాజెక్టు ఆయకట్టు నిజామాబాద్ జిల్లాలోని ఏడు శాసనసభ నియోజకవర్గాలలో విస్తరించి ఉంది. సాగునీరే కాకుండా నిజామాబాద్, బోధన్ పట్టణాలకు తాగునీరు కూడా అందించే ప్రాజెక్టు. నిజామాబాద్ జిల్లాలోని దాదాపు రెండు లక్షల ఎనభై వేల ఎకరాలకు నీరందించడానికి ఉద్దేశించిన ప్రాజెక్టు ప్రస్తుతం చాలా దుస్థితిలో ఉంది. ఈ ప్రాజెక్టు కింద ఉన్న ప్రధాన కాల్వలు, డిస్ట్రిబ్యూటరీ కాలువలు, చెరువులు చాలా శిథిలావస్థలో ఉన్నాయి. ఈ ప్రాజెక్టు ఆయకట్టును స్థిరీకరించడంతో భాగంగా

గౌరవ ముఖ్యమంత్రిగారు ఎనభై వేల ఎకరాలకు ఆలీసాగర్, గుత్ప, రాజారాం ఎత్తిపోతల పథకాలద్వారా నీరందించడం జరిగింది. అయినా ఇంకా దాదాపు తొంభై వేల ఎకరాల ఆయకట్టుకు నీరు అందక నిర్వీర్యమై పోయింది. ఈ ప్రాజెక్టు ద్వారా నీరు అందించడానికి గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా గతంలో హామీ ఇచ్చారు. ఈ ప్రాజెక్టును ఆధునీకరించి, కాలువలకు, చెరువులకు మరమ్మత్తులు నిర్వహిస్తే దాదాపు నాలుగు టీఎంసీల నీరు ఆదా అయి సుమారు యాభై వేల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించడానికి ఆస్కారం ఉంటుంది. అందుకోసం ఈ బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తారని ఆశించాం కానీ నిధులు కేటాయించలేదు. ఇప్పటికైనా అప్రాప్రియేషన్ బిల్లులోనైనా ఈ ప్రాజెక్టు మరమ్మత్తులకు నిధులు కేటాయిస్తే బాగుంటుందని మా అభిలాష. అదే విధంగా నిజాంసాగర్ వరదనీరు కూడా తగ్గింది కాబట్టి నల్లవాగు డైవర్షన్ స్కీంను కూడా తయారుచేసి అధికారులు సిద్ధంగా ఉంచుకున్నారు. ఆ అంశం కూడా ముఖ్యమంత్రిగారి హామీలో ఉంది. కావున ఆ అంశాన్ని కూడా టేకప్‌చేస్తే రెండు టీఎంసీల నీరు నిజాంసాగర్‌కు రావడానికి అవకాశముంది కావున ఆ అంశాన్ని కూడా పరిశీలించి, ఆమోదించి, జిల్లా ప్రజలను ఆదుకోవాలని మరొకసారి కోరుతున్నాను.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డిః అధ్యక్షా, గౌరవసభ్యులు ప్రస్తావించిన చాలా ప్రధానమైన అంశాలను డిమాండ్స్‌పై జరిగే చర్చలో చర్చించి ఉంటే సభ్యులు ఫోకస్ చేసే అవకాశం ఉంది. It is very unfortunate. ఈ అంశాన్ని జీరో అవర్‌లో సభ్యులు ప్రస్తావించారు. సంబంధిత మంత్రిగారికి ఈ విషయాన్ని తెలియజేస్తాను.
మ.12.40

శ్రీ వై.కిష్టారెడ్డి (కల్వకుర్తి): అధ్యక్షా, ఇది మైనర్ ఇరిగేషన్‌కు సంబంధించిన ప్రధానమైన సమస్య. సాగు నీటి సౌకర్యం తక్కువగా ఉన్నటువంటి మహబూబ్‌నగర్ జిల్లాలో గుట్టలు, వాగులు, వంకలు ఎక్కువగా ఉన్నాయి. మైనర్ ఇరిగేషన్‌ని అభివృద్ధి పరచడానికి చాలా అవకాశం ఉంది. ఈనాడు మహబూబ్‌నగర్ జిల్లాలో 100 ఎకరాల పైన ఆయకట్టు కల్గినటువంటి 679 చెరువులు ఉన్నాయి. దాని క్రింద 150624 ఎకరాలు సాగులో ఉన్నాయి. అందులో త్రిపురలో 226 చెరువుల మరమ్మత్తు చేపట్టడం జరిగింది. అక్కడ కొత్త చెరువుల నిర్మాణం కూడా పెద్దయెత్తున చేపట్టడం జరిగింది. నిధులు ఉన్నప్పటికీ, అవకాశం ఉన్నప్పటికీ గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. పైలట్ ప్రాజెక్ట్ క్రింద నిధులు పెద్ద మొత్తంలో ఇవ్వడం ద్వారా మహబూబ్‌నగర్ జిల్లాను గుర్తించడం జరిగింది. వరల్డ్ బ్యాంకు ద్వారా కూడా పెద్ద మొత్తంలో నిధులు వచ్చాయి. మహబూబ్‌నగర్ జిల్లాలో 3 డివిజన్ కార్యాలయాలున్నాయి. ఒకటి మహబూబ్‌నగర్, వనపర్తి, నార్కల్‌లో. అక్కడ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు లేరు. ఇన్‌ఛార్జులు పని చేస్తున్నారు. అక్కడ 3 డివిజన్ల మీద 43 అసిస్టెంట్ ఇంజనీర్ల పోస్టులు ఉంటే 20 మంది మాత్రమే పని చేస్తున్నారు. దాదాపు 23 ఖాళీలున్నాయి. నిధులున్నప్పటికీ అవకాశం ఉన్నప్పటికీ మంజూరైన పనులు పూర్తి చేయలేని పరిస్థితి మైనర్ ఇరిగేషన్‌లో ఏర్పడింది. ఇంకా కొత్త చెరువుల నిర్మాణానికి, కొత్త ప్రతిపాదనలు చేయడానికి ఎస్టిమేషన్లు తయారు చేయడానికి అధికారులకు వీలుకాని విచిత్రమైన పరిస్థితి మహబూబ్‌నగర్ జిల్లాలో ఉంది. మీ ద్వారా నేను గౌరవ మంత్రి గారికి వినయపూర్వకంగా విజ్ఞప్తి చేస్తున్నాను. అక్కడ ఖాళీలను వెంటనే భర్తీ చేసి మంజూరైన పనులను పూర్తి చేయడానికి తగు నిర్ణయం తీసుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి : అధ్యక్షా, కిష్టారెడ్డి గారు చెప్పిన విషయాలు నోట్ చేసుకున్నాం. తగు చర్యలు తీసుకొంటాం.

శ్రీ బి.సారయ్య (వరంగల్)ః అధ్యక్షా, 1985లో వరంగల్‌లో రీజనల్ కంటి హాస్పటల్ మంజూరైంది. 1991 లో గౌరవ ముఖ్యమంత్రి డా.చెన్నారెడ్డి గారి చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరిగింది. థర్డ్ ఫేజ్ కోసం గౌరవ ముఖ్యమంత్రి డా.రాజశేఖర్ రెడ్డి గారి దృష్టికి ఆనాడు ఆరోగ్యశాఖా మంత్రి గా ఉన్న పెద్దలు రోశయ్య గారి దృష్టికి తీసుకు వచ్చినప్పుడు తప్పకుండా థర్డ్ ఫేజ్ ఇస్తామని ప్రామిస్ చేయడం జరిగింది. ఆ ప్రామిస్ అలాగే మిగిలి పోయింది. ప్రస్తుత ఆరోగ్యశాఖా మంత్రి గారికి కూడా మరలా చెప్పడం జరిగింది. ఈ రీజనల్ కంటి హాస్పటల్ వస్తే తెలంగాణా ప్రాంతానికి సంబంధించిన కరీంనగర్, వరంగల్, అదిలాబాద్, ఖమ్మం ఇతర ప్రాంతాలకు సంబంధించిన నిరుపేదలు అందరికీ అవకాశం ఉంటుంది కనుక తప్పకుండా థర్డ్ ఫేజ్ మంజూరు చేసి నిరుపేదలైన వారందరికీ సహకరించాలని మీ ద్వారా ఆరోగ్యశాఖా మంత్రి గారికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. తగు చర్యలు తీసుకొంటాము.

శ్రీ కె.అచ్చన్నాయుడు(హరిశ్చంద్రాపురం) ః అధ్యక్షా, ఇది అత్యవసర ప్రజా ప్రాముఖ్యత కల్గిన విషయం. శ్రీకాకుళం జిల్లా, టెక్కలి రెవిన్యూ డివిజన్ హెడ్‌క్వార్టరులో అగ్నిమాపక కేంద్రం ఉంది. ఆ వాహనం సంవత్సరం కాలం నుంచి పూర్తిగా పని చేయడం లేదు. ఈ 5, 6 మాసాల్లో సుమారుగా 4500 ఇళ్లు అగ్నికి ఆహుతి అయ్యాయి. దానికి వాహనం లేకపోవడం వలన, ప్రక్క ప్రాంతంలో ఉన్న వాహనాలు రావడానికి ఆలస్యమై నందువల్ల 4500 ఇళ్లు ఈ 4, 5 మాసాలుగా అగ్నికి ఆహుతి అయ్యాయి. చాలా వరకు అక్కడ అధికారుల దృష్టిలో పెట్టాం, కలెక్టర్ గారి దృష్టిలో పెట్టాం. డివిజనల్ ఫైర్ ఆఫీసర్ దృష్టిలో పెట్టినా సరే అలంకార ప్రాయంగా అగ్నిమాపక కేంద్రం ఉంది తప్పితే అక్కడ ప్రజలకు ఏ మాత్రం ఉపయోగకరంగా లేదు. నేను ఇక్కడ సభలో హోమ్ మినిస్టర్ గారి దృష్టిలో పెట్టాలనుకున్నాను, కానీ ఆయన సభలో లేరు. ఇది చాలా ప్రాముఖ్యత గల విషయం. వెంటనే టెక్కలి డివిజన్ హెడ్ క్వార్టర్‌లో ఒక కొత్త వాహనాన్ని వెంటనే మంజూరు చేసి అక్కడ ఉన్న ప్రజానీకానికి ఉపయోగ పడే విధంగా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని మీ ద్వారా ప్రభుత్వం దృష్టిలో పెడుతున్నాను.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి ః గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను.

శ్రీ తోట నర్సింహం (జగ్గంపేట) ః అధ్యక్షా, మా తూర్పుగోదావరి జిల్లాకు సంబంధించి ఏలేరు రిజర్వాయరు ఉంది. దానికి సంబంధించి గత ఎన్నో సంవత్సరాలుగా ఏలేరు ప్రాజెక్టును ఆధునీకరించాలని, దాదాపుగా 67 వేల ఎకరాలకు సంబంధించిన, ఆయకట్టుకు సంబంధించిన ఏలేరును ఆధునీకరించాలని ఎన్నో సంవత్సరాలుగా ప్రభుత్వం దగ్గర ప్రతిపాదన ఉండడం మొదటి విడతగా దానికి రు.38 కోట్లు ఖర్చవుతుందని అంచనాలు తయారు చేసారు. తరువాత డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తరువాత చాలా ప్రత్యేక దృష్టి పెట్టి దీన్ని ఆధునీకరించాలని రైతు ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు అందరూ కోరడంతో దాన్ని అంచనాలు తయారు చేసి రు.70 కోట్ల నుండి రు.153 కోట్ల ఖర్చవుతుందని అంచనాలు తయారు చేయడం జరిగింది. మేజర్ ఇరిగేషన్ మంత్రివర్యులు ప్రవేశపెట్టిన బడ్జెట్ కేటాయింపుల్లో ఏలేరు రిజర్వాయర్‌కు బడ్జెట్ కేటాయింపు జరుగలేదు. ఏలేరుకు సంబంధించిన రైతాంగాన్ని దృష్టిలో పెట్టుకొని రు.153 కోట్లను తక్షణమే విడదల చేయాలని గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను. 365 రోజులూ నీరిచ్చే సౌకర్యం ఉన్న కాలువలన్నీ

మూసుకు పోయి, నీరు వచ్చే పరిస్థితి లేనందువల్ల చాలా అస్తవ్యస్తంగా ఉంది.  కనుక దానికి మోడర్నైజేషన్‌కు సంబంధించిన రు.153 కోట్లను కూడా తక్షణమే విడుదల చేయాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి  :  అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని సంబంధిత మంత్రి గారి దృష్టికి తీసుకువెళతాను.

శ్రీ సి.హెచ్.జగ్గిరెడ్డి (ఎచ్చెర్ల) :  అధ్యక్షా, తూర్పుగోదావరి జిల్లా కొత్తపేట నియోజక వర్గంలో ఏరియా హాస్పటల్ ఒకటుంది. దానికి సుమారుగా 3 సంవత్సరాలుగా వైద్యులు లేకపోయిన సందర్భంలో ఆ ప్రాంతంలో ఉన్న వారందరూ చాలా ఇబ్బందులు పడే పరిస్థితి ఉంది. దీని గురించి చాలా సార్లు పత్రికల్లో వచ్చిన ప్రజలు పడుతున్న ఇబ్బందులను సంబంధిత మంత్రి గారికి, అక్కడ ఉన్న కమీషనర్ గారికి అందరి దృష్టికీ తీసుకు వెళ్లడం జరిగింది.  అవసరమయితే మేము కూడా డొనేట్  చేసి రు.10000/- జీతంగా ప్రైవేట్ గా నియమించే డాక్టర్‌కి మేము కూడా ఇస్తామని పత్రికా ప్రకటన ఇవ్వడం జరిగింది. దీని మీద సంబంధిత మంత్రి వర్యులు ఇక్కడ లేరు కనుక ఎవరైతే ఈ సమస్యను రాసుకొన్నామని సంబంధిత మంత్రులు ఎవరైతే చెబుతారో వారు చాలా గట్టిగా ఈ విషయాన్ని రాసుకొని మాకు సివిల్ సర్జెన్‌ను ఇప్పించే ఏర్పాటు చేయమని సభాముఖంగా కోరుకుంటూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి  :  అధ్యక్షా, డాక్టర్ల రిక్రూట్‌మెంట్ జరుగుతోంది.  అది జరిగేటప్పుడు అక్కడ డాక్టర్‌ను నియమించేలా సంబంధిత మంత్రిగారితో మాట్లాడతాను.

శ్రీ కె.మురళీ మోహన్ (పాతపట్నం) :  అధ్యక్షా, నా నియోజక వర్గం, ఎచ్చెర్ల, శ్రీ కాకుళం జిల్లాలో ఉంది.  విశాఖపట్టణానికి 70 కిలోమీటర్లలో ఉండడం, అక్కడ ఫార్మాసిటీ పైడి గ్రామంలోకి రావడం జరిగింది. ఈ ఫార్మాసిటీ చాలా వరకూ అరవింద్, డా.రెడ్డీస్ ల్యాబ్ లాంటి కంపెనీలు ఉన్నా చాలా పొల్యూటెడ్ గా ఉన్నాయి. నీరు పైపు లైను వేసుకోవడం జరిగింది. ఈ పైపు లైను ద్వారా మొత్తం కనీసం ఈ పొల్యూషన్ తగ్గించడానికి మెషినరీ పెట్టాం అని చెబుతున్నారు కానీ ఆ కెమికల్స్ అన్నీ సముద్రంలోకి కలిసి పోవడం, మత్స్యకార సంపద అంతా నాశనమైపోయింది.   మా చిలకపాలెం జంక్షనలో కూడా నాగార్జున అగ్రికెమ్ అనే కంపెనీ పెట్టడం జరిగింది.  అది స్టేజ్ 1, స్టేజ్ 2 పెట్టడం జరిగింది.  అక్కడ కూడా పొల్యూషన్ ఉంది. దీన్ని ఏ విధంగా పొల్యూషన్ లేకుండా చేస్తారో తగు చర్యలు తీసుకోవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకు వస్తున్నాను.

శ్రీ శత్రుచర్ల విజయరామరాజు  :  స్పీకర్ సార్, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకొన్నాను. తప్పకుండా చర్యలు తీసుకొంటాం.

శ్రీ కె.మోహన్ రావు  :  అధ్యక్షా, శ్రీకాకుళం జిల్లా, పాతపట్నం నియాజక వర్గంలో, పాతపట్నం మండంలంలో రొగడ ఎత్తిపోతల పథకం 1992 లో గౌరవ రెవిన్యూ మంత్రి గారు అప్పుడు కూడా మంత్రి గా ఉండి ప్రారంభోత్సవం చేయడం జరిగింది.   మిలియాపుట్ లో కూడా 1994 లో ప్రారంభించడం జరిగింది. నాటి నుంచి నేటి వరకూ ఒక చుక్క నీరు కూడా రైతులకు అందుబాటులో లేదు.  రైతులు కో ఆపరేటివ్ సొసైటీల ద్వారా అప్పులు తెచ్చి, వారి కంట్రిబ్యూషన్‌గా ప్రభుత్వానికి డబ్బు కట్టారు.  ఆ డబ్బు అప్పు అలాగే పెరిగి, పెరిగి భూములు కూడా కోర్టులో డిక్రీలు ఇచ్చి, ఆ డిక్రీలు అమలు కాకుండా పోయాయి. ఈ రెండు

ప్రాజెక్టుల నుంచి ఒక చుక్క నీరు కూడా రైతులకు అందే పరిస్థితి లేదు. ఇది రైతు ప్రభుత్వం అని చెబుతున్నారు. రైతు ప్రభుత్వం అని మాటల వరకే గానీ చేతలకు, రైతులకు ఏ సహాయం జరగలేదు. ఇవాళ వారు అప్పులతో బాధపడుతున్నారు. వాళ్ల మీద కోర్టులు కూడా డిక్రీ వేయడం జరిగింది. ఇటువంటి పరిస్థితుల్లో ఈ ప్రభుత్వం వచ్చి నాలుగు సంవత్సరాలు అయింది. ఇంత వరకూ కూడా వాటి గురించి ఏ విధమైన చర్యలు తీసుకోలేదు. గౌరవ రెవిన్యూ మంత్రి గారు, ఇన్ ఛార్జ్ మంత్రి గారు కూడా ఇక్కడ ఉన్నారు. తక్షణం తగు చర్య తీసుకొని వాటని ప్రారంభం చేయమని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ శత్రుచర్ల విజయరామరాజు : అధ్యక్షా వారు చెప్పిన సమస్య మాకు తెలుసు. మేము చర్యలు తీసుకొంటున్నాం. కానీ 4 సంవత్సరాలు, రైతు ప్రభుత్వం ఇవన్నీ అసంబద్ధమైన మాటలు. రైతులు ఎటు ప్రక్క ఉన్నారో రేపు ఎన్నికల్లో తెలుస్తుంది.

మ.12.50

శ్రీ నారాయణరావు పటేల్ : అధ్యక్షా, మీద్వారా మేజర్ ఇరిగేషన్ మినిస్టర్ గారి దృష్టికి తీసుకువచ్చేదేమంటే గత 18 మాసాల క్రితం గౌరవ ముఖ్యమంత్రిగారు సుద్దవాగు ప్రాజెక్టు ప్రారంభించడం జరిగింది రు. 150 కోట్ల రూపాయల ఖర్చు తో పూర్తి చేసుకున్న ఆ ప్రాజెక్టు రెండు టిఎంసి నీళ్లు నిల్వచేసుకునే సామర్థ్యం కలది. ఈ ప్రాజెక్టు ద్వారా దాదాపు 14 వేల ఎకరాలకు నీళ్లు అందిస్తోంది. ఆర్ అండ్ ఆర్ ఇవ్వలేదని ఆ గ్రామస్థులు పూర్తి స్థాయిలో నీరు నిల్వ చెయ్యడానికి ఒప్పుకోవడం లేదు. వాళ్లు నీళ్లు నిల్వ చేస్తే గ్రామస్థులు వచ్చి గేట్లు ఎత్తివేయడం జరుగుతోంది. కాబట్టి ఆర్ అండ్ ఆర్ పాకేజి డబ్బులు త్వరలో ఇప్పించాలని నేను తమద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ మాగంటి వెంకటేశ్వరరావు : నోట్ చేసుకున్నాం సార్, తగు చర్యలు తీసుకుంటాము.

جناب محمد معظم خاں: اسپیکر صاحب! میں آپ کے ذریعہ منسپل منسٹر صاحب سے کہنا چاہ رہا ہوں کہ میری آصف نگر constituency کے بارے میں پچھلے چار سال سے میں ڈی آر سی میٹنگ کے اندر اور اس اسمبلی کے اندر زیرو اور میں یہ مسئلہ اٹھایا ہوں کہ میرے علاقے میں ماکاپور کا ایک نالہ ہے۔ پچھلے چار سال سے ہر وقت، ہر میٹنگ کے اندر میں ماکاپور نالے کو بنانے کے لئے کہہ رہا ہوں۔ منسپل کارپوریشن ہر مرتبہ ایک امید دلاتے ہیں کہ ہم فوراً ماکاپور نالے کی تعمیر کریں گے۔ آج چار سال گذر چکے ہیں لیکن آج تک اس ماکاپور نالے کی تعمیر نہیں ہوئی ہے۔ تقریباً پچاس ہزار عوام جو سید نگر، فرسٹ لانسر، احمد نگر، اویسی پورہ اور اطراف کے علاقوں میں رہتے ہیں، اس سے متاثر ہوتے ہیں۔ جب کبھی بارش ہوتی ہے، یہ نالہ جبلی ہلز، بنجارہ ہلز کی طرف سے بہتے ہوئے نشیبی علاقے میں آتا ہے جس کی وجہ سے ساری بستیاں متاثر ہو رہی ہیں۔ میں ہر وقت گذارش کرتا رہا کہ آپ ماکاپور نالے کا کام جلد کرائیے، مگر آج تک منسپل کارپوریشن آف حیدرآباد یا گریٹر حیدرآباد منسپل کارپوریشن نے کوئی کام نہیں کیا ہے۔ میں آپ کے ذریعہ منسپل منسٹر صاحب سے گذارش کرتا ہوں کہ ماکاپور نالے کا کام آپ جلد سے جلد شروع کرائیے۔

శ్రీ కోనేరు రంగారావుః అధ్యక్షా, నోట్ చేసుకుని అధికారులకు తగు ఆదేశాలు ఇచ్చి చర్యలు తీసుకుంటాము.

శ్రీ పి. దొరబాబు (పిఠాపురం)ః అధ్యక్షా, నా నియోజకవర్గంలో డిగ్రీ కాలేజి గురించి గత 10,15 సంవత్సరాలుగా శాసనసభ్యుడిగా ఇక్కడకు వచ్చి కాలేజీ తెప్పిస్తామని మాట ఇవ్వడం జరిగింది. కానీ అనివార్య కారణాల వల్ల దానిని పెండింగ్ పెట్టడం జరిగింది. కావున డిగ్రీ కాలేజి ఇప్పించాలని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్.రఘు వీరా రెడ్డి ః నోట్ చేసుకున్నాం సార్.

శ్రీ ఎస్.సి.వి. నాయుడు (శ్రీకాళహస్తి)ః అధ్యక్షా, మీ ద్వారా మునిసిపల్ శాఖామాత్యులకు చేసే విజ్ఞప్తి ఏమిటంటే మా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో శ్రీకాళహస్తీశ్వర దేవాలయం ప్రముఖ పుణ్యక్షేత్రం . ఈ పట్టణంలో మొన్న నవంబర్, డిసెంబర్‌లలో కురిసిన వర్షాలకు రోడ్లన్నీ పాడైపోగా వాటిని అధికారులు వాటికి ఎస్టిమేట్ చెయ్యడం జరిగింది. రెవెన్యూ మినిస్టర్‌గారిని అడిగితే వారు అది ఇప్పుడు డిజాస్టర్ మేనేజ్‌మెంట్ లో కాకుండా ఏ శాఖకు ఆ శాఖే చూసుకోవాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందని చెప్పారు. కావున మునిసిపల్ శాఖామాత్యులు వెంటనే చర్య తీసుకుని సుమారు నాలుగు కోట్ల రూపాయలతో ఆ రోడ్లన్నీ మరమ్మత్తులు చెయ్యవలసిందిగా కోరుతున్నాను. బంగాళాఖాతంలో డిప్రెషన్ వచ్చిందంటే వెంటనే చిత్తూరు జిల్లా తూర్పు ప్రాంతాలకు తుఫానులు వస్తూంటాయి. అండర్‌గ్రౌండ్ డ్రైనేజిలకోసం ఇరవైకోట్ల రూపాయల వరకు ఖర్చు అవుతుందని ప్రతిపాదనలు పంపించాము. ముఖ్యమంత్రిగారికి కూడా విన్నవించడం జరిగింది. దయచేసి మునిసిపల్ శాఖామాత్యులు ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వెంటనే మంజూరు చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కోనేరు రంగారావు ః అధ్యక్షా, నోట్ చేసుకున్నాం, తప్పకుండా వెంటనే చర్యలు తీసుకుంటాము.

శ్రీ పి రంగనాయకులు (హిందూపూర్)ః అధ్యక్షా, ఇది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని చేనేత కార్మికుల సమస్య గురించి సార్. చేనేత కార్మికులు వారి జీవన ప్రమాణాలు చాలా అధ్వాన్నంగా ఉన్నాయి. గతంలో రైతులతోపాటు ఆత్మహత్యలు చేసుకున్న చేనేత కార్మికులకు కూడా పాకేజి ప్రకారం లక్షా యాభైవేలు ఇస్తామని గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 450 మంది చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ముఖ్యంగా హిందూపూర్ నియోజకవర్గంలో 7,8 మంది ఆత్మహత్య చేసుకున్నారు. నాలుగు సంవత్సరాలు గడచినా కూడా ఇంతవరకూ వారికి వాగ్దానం చేసిన ప్రకారం పాకేజీ ఇవ్వలేదు. ఇప్పటికైనా ముఖ్యమంత్రిగారు దృష్టి పెట్టి ఎంతమంది చేనేత కార్మికులు చనిపోయారో వారందరికీ కూడా తగిన సహాయం చెయ్యవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : ఆత్మహత్యలు చేసుకున్నటువంటి చేనేత కార్మికులకు అందరికీ ప్యాకేజీ ఇస్తున్నాము. ఒకవేళ స్పెసిఫిక్ గా ఎవరైనా తమకు రాలేదని మా నోటీసుకు తీసుకువస్తే మేము తప్పకుండా ఇస్తాము.

శ్రీమతి పి. సుజాత (ఆచంట): థాంక్యు సార్. మా నియోజక వర్గంలో 2006-07 సంవత్సరంలో సంభవించిన అధిక వర్షాలు, వరదల వల్ల ఎలమంచిలి మండలం పూర్తిగా మునిగిపోయింది. కానీ అక్కడ పంటల భీమా పథకం వర్తింప చెయ్యలేదు. దాని గురించి రైతులు మరియు అఖిల పక్షసభ్యులు ధర్నా చెయ్యడం జరిగింది. ఈ విషయం గురించి గౌరవ ముఖ్యమంత్రిగారికి, సంబంధిత మంత్రులకు తెలియబరచడం జరిగింది. గత సంవత్సరం అక్టోబర్‌లో నర్సాపూర్ నియోజకవర్గంలోని మొగల్తూరు లో జరిగిన మీటింగుకు గౌరవ ముఖ్యమంత్రిగారు రావడం జరిగింది. అక్కడ రైతులందరూ అడిగితే ఇప్పుడు ఇన్సూరెన్సు పథకం అంటే కష్టం, కానీ ఇన్‌పుట్ సబ్సిడీ రూపంలో వెంటనే గ్రాంట్స్ మంజూరు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఇప్పటికి దాదాపు ఆరునెలలు అయింది, అలాంటిదేమీ ఇంతవరకు శాంక్షన్ చెయ్యలేదు. రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు. దయచేసి ఆ హామీని నెరవేర్చవలసిందిగా తమ ద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి : అధ్యక్షా, ఇన్సూరెన్స్ అనేది ముందు ప్రీమియం కడితేనే ఇన్సూరెన్సు వస్తుంది. ఒకవేళ వారు ప్రీమియం కట్టారా? లేదా? అనేటువంటి విషయాన్ని నేను గౌరవ సభ్యులనడిగి తెలుసుకుంటాను. ఒకవేళ అది లేకపోతే ఇన్‌పుట్ సబ్సిడీ అనేది వారికి ఎందుకు అందలేదో నేను వివరాలు తెప్పించుకొని తగు చర్యలు తీసుకుంటాను.

శ్రీ ఎమ్ నరసింహ (ఇబ్రహీంపట్నం): అధ్యక్షా, హైవే రోడ్లకు సంబంధించి, సరూర్‌నగర్ మండలం గుర్రంగూడ నుండి మాల్ వంకు 4 లైన్స్ రోడ్లు వెయ్యాలని సంబంధిత గౌరవ మంత్రివర్యులకు విన్నవించడం జరిగింది. నాగార్జున సాగర్ ప్రముఖ పర్యాటక కేంద్రం . ఇక్కడ నుండి రోజు లక్ష వెహికిల్స్ వెడుతూ ఉంటాయి. అంతేకాకుండా ఈ ప్రాంతంలో 20 ఇంజినీరింగ్ కాలేజీలు ఉన్నాయి. దాదాపు గత నాలుగు సంవత్సరాలలో యాక్సిడెంట్స్‌లో జరిగి 450 మందికి కాళ్లు, చేతులు విరిగిన సంఘటనలు జరిగాయి. సుమారు 209 మంది చనిపోవడం జరిగింది. ఇంతకుముందే మేము మంత్రివర్యులకు చెప్పాము. అటు శ్రీశైలం రోడ్డు, ఇటు నాగార్జునసాగర్ రోడ్డు 4 లైన్స్ చెయ్యమని కోరడం జరిగింది. అదే విధంగా ఔటర్ రింగ్‌రోడ్డు, ఇంటర్‌నేషనల్ ఎయిర్‌పోర్టు మానియోజకవర్గంలోకి వచ్చింది. కాబట్టి రోడ్లు రిపేరు చేయించి, 4 లైన్స్ వేయించవలసిందిగా తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

మ.1.00

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను,తగు చర్యలు తీసుకుంటాము.

శ్రీ డి.రమేష్(మదనపల్లె): అధ్యక్షా, మదనపల్లి నియోజకవర్గంలో త్రాగునీటి పరిస్థితి చాలా అధ్వాన్నంగా వుంది. అక్కడ దాదాపు 600 ట్యాంకర్సు తిరుతున్న గాని నీళ్లు అందని పరిస్థితి వున్నది. ప్రభుత్వం అకస్మాత్తుగా ట్యాంకర్సు నిలిపివేశారు. ప్రజలు చాలా ఇబ్బందికరమైన పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. మదనపల్లి

నియోజకవర్గంలో చేనేత కార్మికులు ఎక్కువ ఉండి ఉన్నారు. చేనేత కార్మికులు గిట్టుబాటు లేక వేరే మార్గాలకు ప్రయిత్నిస్తావున్నారు. అక్కడ ఒక ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి:అధ్యక్షా, మదనపల్లి శాసన సభ్యులు త్రాగునీటి గురించి చెప్పినారు, సంబందిత మంత్రిగారికి చెబుతాము.

శ్రీ వి.సుబ్బారావు(ప్రత్తిపాడు): అధ్యక్షా, ప్రత్తిపాడు నియోజకవర్గంలో ఏలేరు ప్రాజెక్టు వున్నది, ఏలేరు ప్రాజెక్టు నుంచి స్టీల్ ప్లాంటుకు నీరు సరఫరా అవుతుంది. సుమారు 70 వేల ఎకరాలకు సాగు నీరు ఆందించడం జరుగుతుంది. ఇంతవరకు దాని మీద ఏరకమ్మైన నిధులు వెచ్చించలేదు. గతంలో ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకొని వచ్చాము. 154 కోట్ల రూపాయలు వెచ్చించడానికి ముఖ్యమంత్రిగారు అంగీకరించారు. ఇరిగేషన్ మంత్రిగారి దృష్టికి కూడా తీసుకొని వెళ్లాము. ఇప్పుడు సీజన్ అయిపోతుంది తక్షణమే ఏలేరు ప్రాజెక్టుపై కార్యక్రమాలు చేపట్టాలని మీ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకొని వస్తున్నాను.

శ్రీ చిన్నం బాబూ రమేష్(ఎల్లవరం): అధ్యక్షా, ఎల్లవరం నియోజకవర్గంలో ఎస్.సి., బి.సి., ఇతర ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన వారు ఎంతో కాలం నుంచి అక్కడ నివాసం వుంటున్నారు. వారు ఉండడానికి ఇళ్లు లేవు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరుగుతుంది కాబట్టి వాళ్లకి ఇళ్లు మంజూరు చేసే లాగా చర్యలు తీసుకోవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పి.శ్రీనివాసులురెడ్డి(కొవ్వూరు): అధ్యక్షా, అక్టోబరు నెలలో మా నెల్లూరు జిల్లాలో కురిసిన భారీ వర్షాలు, వరదలవల్ల రైతులు అపారంగా నష్టపోయారు. రైతు సోదరులను ఆదుకుంటామని ప్రియతమ ముఖ్యమంత్రి డా. వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారు, మా జిల్లాకు వచ్చినప్పుడు రైతుల కోసం గత ప్రభుత్వం ఇచ్చిన కాంపెన్‌జేషన్‌కి మూడింతలు పెంచి ఇస్తామన్నారు. ప్రధానంగా రైతులు అరటి తోటలు ఇతర పంటలు, రొయ్యల కుంటలు,చేపలు కుంటలు వాటికి సంబంధించిన రైతులను ఆదుకొనేందుకు ప్రయత్నం చేస్తామని చెప్పి వారు హామీ ఇచ్చారు. ఇప్పటివరకు దాని మీద వారు సర్వే చేశారు. రైతులకు సంబంధించిన నష్టపరిహారం ఇవ్వడంలో చాలా జాప్యం జరుగుతుంది. ఇప్పటివరకు వరదలు సంభవించి 6 నెలలు అవుతుంది రైతులు చాలా అయోమయంలో ఉన్నారు. ఈ రోజు రైతులను ఆదుకోవలసిన బాధ్యత ప్రభుత్వంపైన వున్నది. గౌరవ మంత్రిగారు కూడా సభలోనే ఉన్నారు. తమరి ద్వారా వారికి విజ్ఞప్తి చేస్తున్నాను నష్టపరిహారం జాప్యాన్ని నివారించి తక్షణమే నిధులు కేటాయించి రైతులను ఆదుకోవలసిందిగా మీద్వారా మనవిచేస్తున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు:అధ్యక్షా,గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. అది పరిశీలించి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

MR.SPEAKER: Everybody has got due share. That is enough. I try to pickup. Leave something for tomorrow. Now, on the Government Resolution. Minister for Revenue.

# ప్రభుత్వ తీర్మానము

## 1999, పట్టణ భూ (గరిష్ఠ పరిమితి మరియు క్రమబద్ధ) రద్దు చట్టాన్ని గురించి

(ఆమోదించబడినది)

SRI DHARMANA PRSADA RAO: Sir, on behalf of the Hon'ble Chief Minister, Dr.Y.S.Rajasekhara Reddy, I beg to move -----

'whereas, the Urban land (ceiling & Regulation Act, 1976 (central Act 33 of 1976) has been in force in the State of Andhra Pradesh from 17-2-1976.

Whereas, the said Act has been repealed by Central Government by the Urban Land (Ceiling & Regulation) Repeal act, 1999 (Central act 15 of 1999).

Whereas, the Urban Land (Ceiling & Regulation) Repeal Act, 1999 applied to the State of Andhra Pradesh from the date on which the legislature of the State adopts this Act by passing of resolution under clause (2) of the Article 252 of the Constitution of India.

Now, therefore, this House hereby adopts the Urban Land (Ceiling & Regulation) Repeal Act, 1999 (Central act 15 of 1999)."

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, నేను మంత్రిగారిని స్పష్టంగా అడిగేది ఏమంటే పట్టణ భూ గరిష్ట పరిమితి క్రమబద్ధ చ ట్టానికి సంబంధించి గతంలో వున్న పెద్దలు చేశారు. చేసినప్పుడు అప్పుడు ఉన్న ప్రతిపక్షనాయకుడు ఇప్పుడు ఉన్న గౌరవ ముఖ్యమంత్రిగారికి తెలుసు. ప్రపంచ బ్యాంకు అర్బన్ ప్రాంతానికి సంబంధించి ఇవ్వడానికి సంబంధించి అగ్రిమెంటు అయినటువంటి అగ్రీడ్ లోన్సుకు సంబంధించి ఇది హార్డిల్సులో పెడుతుంది. కాబట్టి దీనిని రద్దు చేయాలనే ఆలోచన ఆరోజే వచ్చింది. నారిక్వెస్టు ఏమంటే ఇప్పుడైనా సరే క్రమబద్దీకరణకు సంబంధించి అంటే ఇంకా ఎన్ని వందల, వేల, లక్షల ఎకరాలు ఎంత భూమి వుంది? మన దగ్గర ఏమైనా పెండింగ్ వుందా? పెండింగ్ వుంటే మేము అనేది ఏమంటే మీరు ఈ గరిష్ట పరిమితి లేదని చెప్పేసి అంటే ఇక ఇప్పుడు అంతా, ఇంతో ఎప్పుడన్నా కట్టుకుందామని అనుకున్నవాడు, తీసుకుందామని అనుకున్నవాడికి ఏమి మిగలదు. పెద్ద వాళ్లే తీసుకొని పెట్టుకుంటున్నారు. ఇప్పుడు చుట్టుప్రక్కల పెట్టుకున్నట్లుగానే గరిష్ట పరిమితి అనేది లేకుండా పోతే ఎట్లా కరక్టు అవుతుంది? మీరు అందరికి అన్ని ఉన్నాయని అనుకుంటే వెస్టరన్ కంట్రీస్‌లో దేనికి గరిష్ట పరిమితి లేదు. ఆస్ట్రేలియాలో నల్గొండ, మెదక్, రంగారెడ్డి జిల్లాలు అంత ఒక్కడికే వున్నది అక్కడ.. ఇప్పుడు ఉన్న పరిస్థితులలో ఇది సరైనది కాదు. మీరు ఎత్తివేయడం అనేది ఒక తీర్మానం ద్వారా తీసుకురావడమే కాకుండా ఇది పూర్తిగా సామాన్య ప్రజలకు సంబంధించి పట్టణ ప్రాంతాలలో వుండి ఎంతో కొంత ఉపయోగం జరుగుతుంది. ఇప్పుడు మీకు తెలుసు సీలింగ్ ఉన్నందునే భూములు అన్ని అమ్మివేశారు. కారణాలతోటి అన్నిటిని డిక్లేర్ చేయడం కోసం కొన్ని అమ్మే ప్రయత్నం చేసి అమ్మివేశారు. గరిష్ట పరిమితి లేకపోతే మొత్తం ఏకీకృతం అయి పెద్ద వాళ్ల చేతుల్లోకి పోయి పేద వాళ్లకు ఏమి మిగలదు. అందుకని ఈ అంశాన్ని ఒకసారి పునరాలోచించండి మాకు లాభం కంటే నష్టం ఎక్కువ అవుతుంది అన్నా కూడా చూడండి, మీరు చర్చించండి, మీరు ఆల్ పార్టీస్‌తో చర్చిస్తారా, కొంతమంది మేధావులతో చర్చిస్తారా? ఒకసారి చర్చించి నిర్ణయం తీసుకోండి. అందుకని ఈ రకమైన తీర్మానానికి మేము వ్యతిరేకిస్తున్నాము.

శ్రీ జి.దేముడు:అధ్యక్షా, ఇప్పటివరకు ఎస్.సి., ఎస్.టిలకు మంచి చట్టాలే తెచ్చారు. ఈ చట్టాలు అన్ని పాలకవర్గంలో వున్న వాళ్లకు చుట్టాలుగా మారిపోయి చట్టాలకు ఏమాత్రం సెక్యూరిటి లేకుండా పోయింది. దీనివల్ల పట్టణాలలో వున్న పేద వాళ్ల దగ్గర ఉన్న భూములు పెద్దవాళ్లు కొనుక్కొని కొల్లగొట్టడానికి అవకాశం వుంది. కనీసం చిన్న, చిన్న గుడెసెల్లో ఉన్నవాళ్లు గుడెసెలు లేకుండా పోతారు. ఈ చట్టం గురించి మరొకసారి పునరాలోచించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పి.కేశవ్: అధ్యక్షా, ఈ రోజు ప్రభుత్వం తీర్మానం పెట్టింది దీనిని పునపరిశీలించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఎందుకంటే నిన్న సాయంత్రం జరిగిన చర్చలు తమరు చూశారు. పేద వారికి 2 సెంట్లు స్థలం ఇవ్వడానికి ఒక వైపు బ్యాన్ విధిస్తూ మరోవైపు, మంత్రిగారు చెబుతున్నారు బ్యాన్ పెట్టింది మీరే అని, ఆ రోజు ఉద్దేశ్యాలు ఏమిటి? ఈ రోజు ఉద్దేశ్యాలు ఏమిటి? దాని మీద డిస్కషన్‌లోకి పోతే చాలా బాగుంటుంది. వెళ్దాము దాని గురించి కాని దీనికే పరిమితం కాదల్చుకున్నాము.

మ.1.10

మిస్టర్ స్పీకర్: కేశవ్ గారు మాట్లాడండి.

శ్రీ పి. కేశవ్: స్పీకర్ సార్, ఈ రోజు ఏదైతే అర్బన్‌ల్యాండ్ రిపీల్ యాక్ట్ గురించి ప్రభుత్వం ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టిందో, దానిని పునరాలోచించుకోవాలని, ప్రభుత్వాన్ని కోరుతున్నాం. నిన్న సాయంత్రం జరిగినటువంటి చర్చలలోనే తమరు చూశారు. సార్, ఈ రోజు భూముల ధరలు పెరిగిపోయినట్టి నేపథ్యంలో, కొంత మంది చేతులలోనే ఈ రోజు భూములు మిగిలిపోయినవి. అటువంటిది వుండ కూడదని, ఆ రోజు స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ గారు ఒక స్ఫూర్తితో ప్రవేశ పెడితే, దానికి విరుద్ధంగా, ఈ రోజు ఇందిరమ్మ రాజ్యంలో ఇటువంటి నిర్ణయం తీసుకోవడమంటే, వీరికి ఇందిరా గాంధీ గారి మీద గాని, ఇందిరా గాంధీ గారి ఆశయాల మీద గాని, ఏ రకమైనటువంటి చిత్తశుద్ధి వుందనేది స్పష్టం అవుతుంది. ఏదో అభివృద్ధి పేరుతోనో, లేకపోతే, ప్రపంచ బ్యాంక్ షరతుల పేరుతోనో ఇటువంటి చట్టాలు తొలగించడం అంటే అది ప్రభుత్వ భూములను పెద్దలకు కట్టబెట్టడం అవుతుంది, తప్ప, ప్రభుత్వానికి రావాల్సినటువంటి భూములు, ప్రభుత్వానికి చెందాల్సినటువంటి ఆస్తులు, ప్రజలకు రావాల్సినటువంటి సంపద కొద్ది మంది చేతులలో కేంద్రీకృతమై, మరొక ఇంత కాలం భూస్వాముల క్రింద నలిగిపోతే, రేపు పొద్దున ధన సహాయం అనే వర్గం ఇప్పటికే తయారు అయింది. ఆ ధన సహాయం వర్గం పెట్టుబడిదారుల చేతులలో ఈ రోజు ఈ ప్రభుత్వం వుంది. ఈ ప్రభుత్వం పెట్టినటువంటి తీర్మానమే అని స్పష్టంగా చెబుతూ, సార్, దీనిని మేము పూర్తిగా వ్యతిరేకిస్తున్నాము.

جناب محمد معظم خاں: جناب اسپیکر صاحب! مجلس اتحادالمسلمین 2004ء سے، اربن لینڈ سیلنگ ایکٹ، جو مرکزی حکومت ہٹا چکی تھی، یہاں پر بھی اس کو ہٹانے کا مطالبہ اس ایوان میں کر رہی تھی۔ آج اس ایوان کے اندر اس ایکٹ کو جو ہٹایا گیا ہے، مجلس اتحادالمسلمین اس ایکٹ کو ہٹانے کا خیر مقدم کرتی ہے۔ مرکزی حکومت JNNURM کے جو فنڈس ریاستی حکومت کو دے رہی ہے، اس میں بھی یہی تھا کہ آپ اربن لینڈ سیلنگ ایکٹ ہٹائیے۔ آج حکومت نے جو اربن لینڈ سیلنگ ایکٹ ہٹایا ہے، مجلس اتحادالمسلمین اس کا خیر مقدم کرتی ہے۔

మ.1.20

ఇప్పుడు ఉన్న భూములన్నింటినీ మీరు అలానే వదిలేస్తారా? మీరు ప్రాస్పెక్టివ్ ఎఫెక్ట్‌తో చేస్తారా? రెట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్‌తో చేస్తారా? గవర్నమెంట్ ఆఫ్ ఇండియా దగ్గర భూములు ఎక్కడివి? భూములన్నీ రాష్ట్ర ప్రభుత్వాలకు చెందినవే. మన అవసరానికి గాను, ఆనాడు ఇందిరాగాంధీ గారు కేంద్రంలో చట్టం తెచ్చారు కాబట్టి, అంతకు ముందు పెద్ద ఎత్తున భూపోరాటాలు జరిగి నాలుగు వేల మంది చనిపోయి దానితో ప్రజల నుండి పెద్ద ఉప్పెన సంభవిస్తుందనే ఉద్దేశంతో భూసంస్కరణల చట్టం తీసుకువచ్చారు. మీరు ఏ విధంగా ఈ సమస్యను పరిష్కరిస్తారు. కోర్టులో ఉన్న కేసులన్నీ డ్రాప్ చేసుకుంటారా? ఏ పద్ధతులలో చేస్తారో చెప్పండి.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, ఇది చట్టంలో 10 (6 ) వరకు ప్రాసెస్ అయిన కేసుల్లో వచ్చిన ఎక్స్‌టెంట్ ప్రభుత్వానికి దఖలు పడుతుంది. 10(6) ఏమి చెబుతుందంటే 10(3) తర్వాత ఎక్కువగా ఉన్న భూమిని గుర్తించి ఫిజికల్ పొజిషన్ తీసుకోవడానికి 10(4), 10(5), 10(6) కొంత సమయం ఇచ్చి గెజిట్‌లో నోటిఫై చేసి భూములను ఎక్స్‌టెంట్ చేయవలసి ఉంటుంది. కోర్టులో పెండింగ్ ఉండి 10 (6) క్రింద ఉన్న భూములన్నీ ఓనర్స్‌కి చెందుతాయి. అటువంటి భూములు ప్రభుత్వానికి చెల్లవు. ప్రభుత్వ భూములకు సంబంధించి నోముల నర్సింహయ్య గారు కొన్ని విషయాలను చెప్పారు. అవన్నీ మా దృష్టిలో ఉన్నాయి. కొన్ని సర్‌ప్లస్ ల్యాండ్స్‌గా డిక్లేర్ చేయకముందే కొన్ని ఇళ్లు, కట్టడాలు వచ్చాయి. కొన్ని రిజిస్ట్రేషన్లు కూడా జరిగాయి. ఇటువంటి సందర్భాలలో గతంలో 455, 456 ప్రకారం భూములను ఇచ్చినప్పుడు కొంతమంది అప్లై చేసుకున్నారు. కొంతమంది తెలిసో, తెలయకో, ఈ ప్రాంతాలలో లేకనో అప్లై చేసుకొనే పరిస్థితులలో లేరు. ఇటువంటి సంఘటనలు అనేకం ప్రభుత్వ దృష్టికి వచ్చినప్పుడు వారందరిని కూడా కన్సిడర్ చేయడానికి ఒక జీవో ఇష్యూ చేసి వారిని రెగ్యులరైజ్ చేయాలనే ఆలోచన చేస్తు న్నాం. దీనికి ఒక పరిష్కారాన్ని ప్రభుత్వం కనుక్కుంటుంది. ప్రభుత్వ భూములు కొన్ని ప్రాంతాలలో ఉన్నాయి. ఇప్పటికే ఒక జీవో ఇష్యూ చేశాం. హైదరాబాద్ పరిసర ప్రాంతాలలోనే గాక రాష్ట్రమంతా కూడా ప్రభుత్వ భూములు తెలిసో, తెలియకో రిజిస్ట్రేషన్లు జరిగాయి. తీరా రికార్డులు చూస్తే అది ప్రభుత్వ భూమి క్రింద వచ్చింది. అప్పుడు ఎమ్ఆర్‌ఓలు వెళ్లి అది రెజ్యూమ్ చేసుకొనే పని చేస్తు న్నారు. ఈ నాలుగు సంవత్సరాలు కూడా ఈ పనిని పెద్ద ఎత్తున చేశాము. ప్రభుత్వ భూములను రెగ్యులరైజ్ చేయడానికి ఒక జీవోని విడుదల చేయడం జరిగింది. దానిలో 80 చదరపు గజాల భూమి వరకు ఫ్రీ ఆఫ్ కాస్ట్ ఇవ్వాలని పెట్టుకున్నాం. బిలో పావర్టీ లైన్‌లో ఉండేవారు 80 చదరపు గజాల భూమిని వారి ఇంటి కొరకు ఆక్యుపై చేసి ఉండి, కొన్ని రుజువులు ఉంటే వాటిని గుర్తించి వారికి ఇళ్లను ఫ్రీగా ఇవ్వాలనుకున్నాం. సేల్‌డీడ్, వారు ఆక్యుపేషన్ అయి ఉన్నా, ఎలక్ట్రిసిటీ కనెక్షన్ ఉన్నా, పంచాయితీ వారి రిసీప్ట్ ఉన్నా వారికి ఇళ్లను ఫ్రీ గా ఇస్తాం. దీని ద్వారా రాష్ట్రంలోని లక్షలాది మంది పేద ప్రజలు ఇళ్ల స్థలాలను

పొందే అవకాశం వస్తుంది. గత ప్రభుత్వాలు ఇటువంటి విషయాలపైన శ్రద్ధ పెట్టలేదు. తర్వాత ఎక్స్‌టెంట్స్ 200, 500, 1000 చదరపు అడుగుల స్థలాల ఆక్యుపై చేసినట్లయితే ఒక్కొక్క దానికి ఒక్కొక్క విధంగా రుసుములు చెల్లించేట్లుగా, ఒక మాట్రిక్స్ ఇచ్చాము. 2003 రిజిస్టర్డ్ విలువను బేసిక్ విలువ అంటాము. బేసిక్ విలువ మీద ఒక మాట్రిక్స్‌ను చాలా సులువుగా ఇవ్వడం జరిగింది. హైదరాబాద్ ప్రాంతంలో సర్‌ప్లస్ ల్యాండ్ మరియు గవర్నమెంట్ ల్యాండ్స్ కూడా ఉన్నాయి. ఇటువంటివి అన్నీ కూడా రెగ్యులరైజ్ చేసి లిటిగేషన్స్ క్లియర్ చేయాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. వీటన్నింటినీ ఒక పాజిటివ్ లైన్లో తీసుకురావడం వల్ల అందరికీ సమస్య పరిష్కారవవుతుందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ ఎడాప్షన్ అనేది తప్పని సరి. ఇది దేశ వ్యాప్తంగా ఈ విధానాన్ని అమలు చేయడమే నేడు కేంద్ర చట్టాన్ని ఎడాప్ట్ చేసుకోవడం. ఇది కేంద్ర చట్టము అయినప్పటికీ భూమి రాష్ట్రాలకు సంబందించినది కావున వీటిని రాష్ట్ర ప్రభుత్వాలే అమలు చేస్తాయి. దీనితో కేంద్రప్రభుత్వానికి సంబంధం లేదు. కాని కేంద్రప్రభుత్వం టైమ్ టు టైమ్ నాడు అర్బన్ బ్యాంక్స్ సీలింగ్‌ని ఈ చట్టం ద్వారా అడాప్ట్ చేసుకోమని కోరారు. నేడు వారు ప్రపంచ వ్యాప్తంగా వచ్చిన విధానాల మార్పులలో ఉత్పన్నమైన పరిస్థితుల నేపద్యంలో దీనిని రిపీల్ యాక్ట్ అడాప్ట్ చేసుకోమని కోరారు. ఆ నేపద్యంలో అన్ని రాష్ట్రాలు అడాప్ట్ చేశాయి. మేము కూడా అడాప్ట్ చేస్తాం. మిగిలిన రాష్ట్రాలలో చత్తీస్‌ఘడ్, పశ్చిమ బెంగాల్ 2009 లో అడాప్ట్ చేసుకుంటామని వారు కూడా చెప్పారు. దేశంలో ఇతర రాష్ట్రాలలో జరగని రిజల్యూషన్ కాదు కనుక యధాతదంగా ఈ రిజల్యూషన్‌ను ఆమోదించాలని కోరుతున్నాను.

శ్రీ పి.కేశవ్ః అధ్యక్షా, మంత్రిగారు సమాధానం ఎలా చెప్పారంటే, ఈ రిపీల్ యాక్ట్‌ను అడాప్ట్ చేసుకోవడం వల్ల పేదలకు భూమి అందుబాటులోకి వస్తుందన్నట్లుగా మాట్లాడారు. లిటిగేషన్ ఉండటం వలన భూమి పేదలకు దక్కలేదని, ఇది రిపీల్ చేసుకుంటే వస్తుందని చెపుతున్నారు. ఈ భూమి ఎవరికి దక్కుతుంది? ఇది అసలు ఎందుకు పెట్టవలసి వచ్చింది?

శ్రీ ధర్మాన ప్రసాదరావుః అధ్యక్షా, ఇప్పుడు ఇష్యూ చేసినటువంటి ఒక రెగ్యులరైజేషన్ స్కీము అన్ అసైండ్ గవర్నమెంట్ ల్యాండ్‌ను రెగ్యులరైజ్ చేసే స్కీము ఒకటి పదిహేను రోజుల క్రితం ప్రభుత్వం విడుదల చేసింది. దానిలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ భూములను ఆక్యుపై చేసుకున్న పేదలకు, 80 చదరపు గజాల వరకు ఫ్రీ ఆఫ్ కాస్ట్ ఇచ్చే అవకాశం ఉంది. నేను దాని గురించి చెప్పాను. పెద్ద ఎత్తున లక్షలాది మంది హౌసింగ్ ప్రోగ్రామ్ అమలు చేసినప్పుడు కూడా సమస్యలను పరిష్కారం చేయడానికి ఈ జీవోను విడుదల చేయడం జరిగింది.

శ్రీ పి.కేశవ్ః అధ్యక్షా, ఆ జీవో గురించి కూడా మాకు క్లారిటీ ఉంది. అలాంటి జీవోనే గత ప్రభుత్వం కూడా ఇవ్వడం జరిగింది. ఎక్కడయితే అవకాశం ఉందో అక్కడ రెగ్యులరైజేషన్ చేయడం జరిగింది. ఇక్కడ 80 గజాల స్థలం ఫ్రీ గా చేస్తున్నా, దీనిలో కొన్ని వేల గజాలు కూడా రెగ్యులరైజ్ చేసుకున్న సంఘటనలు ఉన్నాయి. దానివల్ల కూడా పెద్దలకు లాభం జరుగుతుంది. ఈ రిపీల్ యాక్ట్ గురించి మాట్లాడుతూ లిటిగేటెడ్ ఫ్రీ ల్యాండ్ ఉంటేనే ఎకనమిక్ బూస్ట్ వస్తుందని అన్నారు. ఈ నాలుగు సంవత్సరాలలో ఇన్ని లిటిగేటెడ్ ల్యాండ్స్ ఉన్నా ఎకానమి బూమ్ ఎలా వచ్చింది? ప్రభుత్వం తన వాదనను సమర్థించుకోవడానికి ఇలాంటివి ముందుకు తెస్తోంది. గ్రామీణ ప్రాంతాలలో ల్యాండ్ సీలింగ్ ఉంది. ల్యాండ్ ఫ్రాగ్మెంటేషన్ వల్ల ఎకానమీస్ ఆఫ్ స్కేల్ రావడం లేదని, ప్రొడక్టివిటీ పడిపోతోందని వాదన ఉంది. ఖచ్చితంగా ప్రభుత్వ వాదన సరిగా లేదు. మొన్న భూములను రక్షించలేము కాబట్టి భూములను అమ్మేస్తామని ముఖ్యమంత్రిగారు స్టేట్‌మెంట్ ఇచ్చారు.

భూములు లిటిగేషన్‌లో ఉన్నాయి కాబట్టి ఆ లిటిగేషన్లను వదులుకుంటున్నామని వీరు చెపుతున్నారు. వీరి సొంత భూములైతే లిటిగేషన్లను పరాయి వాళ్ల పాలు చేస్తారా? కాపాడుకోలేమని అమ్మేస్తారా? ప్రజలకు చెందవలసిన భూములను, ప్రభుత్వానికి ఒక సంరక్షకులుగా ఉండవలసిన వారు తమ స్వలాభం కోసం భూములను పెద్దలకు కట్టబెట్టే ప్రయత్నం పరోక్షంగా చేసినట్లే అవుతుంది. లిటిగేషన్ భూములలో హైదరాబాదులో చూస్తే గత మూడు నెలలుగా జరిగిన అనాథరైజ్డ్ అగ్రిమెంట్స్ విలువలు లక్షలు, కోట్లలోకి పోతున్నాయి. ఈ ల్యాండ్ సీలింగ్ రిపీల్ చేయబడుతోందనేది పెద్దలకు, దళారీలకు తెలుసు. ఇవన్నీ కూడా పెద్దవారికి లాభం చేకూరడానికి చేసిన చర్యలు కావున ఖచ్చితంగా వ్యతిరేకించాలి. ఇది ప్రభుత్వానికి నష్టం కలిగించే చర్య. పేదలకు నష్టం కలిగించే చర్య. ఇప్పుడు మీరు ఏమి సంకేతం ఇచ్చారు. ప్రభుత్వంతో విభేదం కొనసాగిస్తే మాకు లాభం కలుగుతుందనే సంకేతం ఈ రోజు సమాజానికి ఇచ్చారు. డబ్బులు కట్టకపోతే రుణాలు మాఫీ అవుతాయనే సంకేతాన్ని మీరు ఇచ్చారు. డబ్బులు కట్టిన వారికి కూడా లాభం జరుగుతుందనే సంకేతం, భూములు సరెండర్ చేసిన వారికి కూడా లాభం జరుగుతుందనే సంకేతం మీరు ఇవ్వడం లేదు. ఎవరయితే తప్పుడు విధానాలు అవలంబిస్తారో, ఎవరయితే అక్రమాలు చేస్తారో వాళ్లను మాత్రమే ఈప్రభుత్వం రక్షిస్తుంది అనే సంకేతాన్ని మీరు ఇచ్చారు. ఇది చాలా తీవ్రమైనదిగా మేము పరిగణిస్తున్నాము. మేము కోరేది ఒక్కటే. వందల కోట్లు కాదు, వేల కోట్ల రూపాయల విలువైన భూములను వారి బంధువులకు, హితులకు, సన్నిహితులకు లాభం చేకూరే విధంగా గత మూడు, నాలుగు నెలలుగా హైదరాబాదులో ట్రాన్సాక్షన్స్ జరుగుతున్నాయి. హైదరాబాదులో పేదలకు రెండు సెంట్ల భూమిని ఇవ్వమంటే ఇవ్వడం లేదు. కానీ పెద్దవారికి వేల, కోట్ల రూపాయల భూములను కట్టపెడుతున్నారు. ఈ ల్యాండ్ సీలింగ్ చట్టాన్ని తొలగించడమంటే, వీరు ఇన్ని రోజులూ చెప్పిన నీతి సూత్రాలు చెప్పారు. ఇందిరమ్మ రాజ్యం అని గొప్పలు చెప్పుకున్నవారు ఈ రోజు ఏమి సమాధానం చెపుతారు. ఇది పేదల వ్యతిరేక చర్య. ఇది ప్రజలు రాష్ట్రప్రభుత్వం మీద పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేసే చర్య. దీనిని మేము తీవ్రంగా వ్యతిరేకిస్తూ వాక్ అవుట్ చేస్తున్నాం.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు సభ నుండి వాక్ అవుట్ చేశారు)

**మ.1.30**

శ్రీ జి. కిషన్ రెడ్డి : సార్, మిగతా రాష్ట్రాలతో పోల్చి చూస్తే, మన దేశంలోని అన్ని రాష్ట్రాల్లో కంటే భూసంస్కరణలు మొట్టమొదటగా అమలు చేసిన రాష్ట్రం మనది. అభ్యుదయ భావాలతో ఆంధ్రప్రదేశ్‌లో భూసంస్కరణలు అమలు పరుస్తూ పట్టణ భూగరిష్ఠ పరిమితి చట్టాన్ని మన రాష్ట్రం అమలు చేసింది. పట్టణ భూగరిష్ఠ పరిమితికి సంబంధించి కేంద్రంలో చేసిన దాన్ని రిపీల్ చేస్తూ మనం ఏదయితే అమలు చేయబోతున్నామో, దాని వల్ల కొన్ని లక్షల కోట్ల రూపాయలకు సంబంధించిన విషయం కాబట్టి ఈ తీర్మానాన్ని తీసుకుని వచ్చే ముందు కొద్దిగా అన్ని రాజకీయ పార్టీలను పిలిచి మాట్లాడి ఉండి ఉంటే బాగుండేది. ఈ చట్టం ద్వారా ఎంత భూమి ప్రభుత్వ కంట్రోల్‌లోకి వస్తుంది, ఎంత భూమి వదిలివేస్తున్నాము అనే విషయాలు ఏవీ చెప్పకుండా రెండు, మూడు లైన్ల తీర్మానాన్ని ఆమోదించమంటూ ప్రభుత్వం తొందరపాటుగా చేస్తోంది. శాసనసభ సమావేశాలు ప్రారంభమై నెలా పది రోజులు దాటింది. కనీసం అప్పటి నుండి చెప్పినా కూడా ఈ తీర్మానం గురించి చెప్పి, ఒక మీటింగు పెట్టి, ఈ విధంగా తీర్మానం తీసుకుని రాబోతున్నాము, మా దగ్గర ఈ వివరాలున్నాయి, మీ అభిప్రాయాలు చెప్పండని అడిగి ఉంటే బాగుండేది. కాని ఏమీ చేయకుండా, ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా ఈ విధంగా తీర్మానం ప్రవేశపెట్టడం ఏ మాత్రం బాగోలేదు. కాని బయట చాలా మంది రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు ఈ చట్టం పోతున్నది, కాబట్టి మేము అగ్రిమెంట్లు

చేసుకుంటాము, మేము అక్కడ ఇన్ని ఎకరాల భూమి ఆక్రమించేసుకుంటున్నామని చాలా రోజుల నుంచి అంటున్నారు. కాని ఈ సభకు మాత్రం అటువంటి ముందస్తు సమాచారమే లేదు. అటువంటి ఇన్‌ఫర్మేషన్ ఇచ్చి, ఇదిగో మేము ఇన్ని ఎకరాల భూమిని క్లియర్ చేయబోతున్నాము, ఇన్ని ఎకరాలు ప్రభుత్వం నుండి విడుదల కాబోతున్నదని, కోర్టు కేసుల్లో ఇన్ని వందల ఎకరాల భూమి ఉంది అని ఎటువంటి ఇన్‌ఫర్మేషన్ ఇవ్వలేదు. మమ్మల్నిందర్నీ డార్క్‌లో పెట్టి, ఏదో 1999 సం.లో వచ్చిన చట్టాన్ని ఈ రోజు మేము రిపీల్ చేస్తున్నామని, మేము అడాప్ట్ చేసుకుంటున్నామని చెపుతున్నారు. ప్రజలకు అనేక రకాలుగా అనుమానాలు రేకెత్తించే అవకాశం ఉంది. కాబట్టి ప్రభుత్వం తొందరపడకుండా మా అందరితో ఒక మీటింగ్ పెట్టి, ఆ లోపల కొంత ఇన్‌ఫర్మేషన్ ఇస్తే బాగుంటుందని తెలియచేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, నేను ఇంతకు ముందే చెప్పాను. కాకుల్ని కొట్టి గద్దలకు పెడుతున్న పరిస్థితి ఇది. ఆల్‌రెడీ భూముల్ని సరెండర్ చేసిన వారి నుండి తీసుకున్నారు పబ్లిక్ పర్పస్ కోసమో, మరో దాని కోసమో తీసుకుని యుటిలైజ్ చేసుకున్నారు. ఇప్పుడు ఉన్న దాన్ని మొత్తం ఫ్రీగా వదిలివేస్తున్నారు. అసలు ఏ ఒక్కడికి కూడా ఏ మాత్రం మిగలకుండా పోయే ప్రమాదం ఉంది. అందుకని మీరు రెట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్ చేస్తారా, ప్రాస్పెక్టివ్ ఎఫెక్ట్ చేస్తారా, ఏమవుతుంది, ఎంత అనేది అసలు మీ అధికారుల దగ్గరే వివరాలు లేవు. లక్షల కోట్లాది రూపాయల విలువ గల భూమి ప్రభుత్వానికి వచ్చింది, గరిష్ట పరిమితి చట్టం విధించడం వల్ల 1999 చట్టంతో. ఆ విధంగా వచ్చినటువంటి దాన్ని ఇప్పుడు ఇంత సునాసయంగా తీసేస్తున్నారంటే ఏమని అనిపిస్తుంది? What is the doubt ? బెనిఫిట్ ఆఫ్ డౌట్ ఎటు పోతుందండీ? అందుకోసమని ఇక్కడ, ఎంతో కొంత తప్పిదం జరుగుతున్నట్లుగా గోచరిస్తోంది. మీ తీర్మానానికి సంబంధించి మేము పదే పదే చెప్పాము. వద్దంటే మీరేమైనా ఆగుతారా? చేస్తారు. అందుకని లక్షల కోట్ల రూపాయల విలువ గల పట్టణ ప్రాంత భూముల్ని ఒక్క తీర్మానంతో అడాప్టు చేసేసి, రావలసింది ఎంత పోతున్నది చెప్పలేదు, వచ్చింది ఎంతో చెప్పలేదు. మీకు తెలుసు ఆల్‌రెడీ సరెండర్ చేశాడు, మీరు తీసుకున్నారు. 1999 తర్వాత సరెండర్ చేసింది తిరిగి నాకు ఇవ్వమని చెపుతాడు, లేదూ మీరు ఏదైనా పబ్లిక్ పర్పస్ కోసం తీసుకుంటే మీరు నష్టపరిహారం ఇవ్వవలసి వస్తాది. ఎందుకంటే, ఒకరికి ఒక న్యాయం, మరొకరికి ఇంకొక న్యాయం ఉండటానికి వీల్లేదు. Equality before the law, equal opportunities before the laws, మీ ఇష్టం వచ్చినట్లు చేయడానికి వీల్లేదు. మీరు డబ్బులు కట్టవలసి వస్తాది. అందుకని మీరు ఈ అంశాల్ని గమనించకుండా ఉండటం వల్ల మాత్రమే ఈ తీర్మానానికి సంబంధించి ప్రజలకు రావలసింది, ప్రజల ఆస్తిగా మిగిలేది , ఒక వైపు నుండేమో అమ్మేస్తిరి. లక్షల ఎకరాలు అమ్మేస్తిరి. రెండవ వైపు నుండి ఎవరిది వారికి ధారాదత్తం చేస్తున్నారు. ఏమండీ, వంద ఎకరాలు తీసుకుని ఏమైనా జన్మించినాడా? జన్మించినపుడు తల్లి దగ్గర నుండి తీసుకుని రాలేదు కదా ! ప్రకృతిసిద్ధంగా వచ్చిన ఆస్తిని వ్రాసి పెట్టుకున్నాడు. దోచి పెట్టుకున్నాడు. దాన్ని ఏదో రకంగా నియంత్రించి ఇస్తే, లక్షల కోట్ల రూపాయలు ఎట్లా పోతున్నది మీరు ఒక అంచనాకే రాకుండా, ఒక్క కలం పోటుతో ఈ ప్రజా ధనాన్ని ప్రజా ఆస్తిని దుర్వినియోగం చేయడానికి వీలు కల్పించే ఈ తీర్మానానికి మేం భాగస్వాములు కాలేము. అందుకే నిరశన వ్యక్తం చేస్తూ వాకౌట్ చేస్తున్నాము.

(సిపిఐ(ఎం) పార్టీకి చెందిన గౌ.సభ్యులు సభ నుండి వాకౌట్ చేసి వెళ్లిపోయారు)

శ్రీ జలగం వెంకట్రావు(సత్తుపల్లి) : సార్, కేశవ్‌గారు నా పేరు తీశారు. అది చాలా అన్యాయం. మా దగ్గర ఇంకా అక్రమంగా అర్బన్ సీలింగు భూములు ఉన్నాయని చెప్పారు. కేశవ్‌గారు గుర్తు పెట్టుకోవాలి.

1976లో మా నాన్నగారు అప్పటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావుగారే సంతకం పెట్టారు. ఆ చట్టం అమల్లో భాగంగా ముందుగా మా ఊర్లో ఏవయితే భూములు ఉన్నాయో వాటిని అర్బన్ ల్యాండ్ సీలింగ్ కింద ప్రభుత్వానికి అప్పజెప్పడం జరిగింది. ఆ రోజున ఫస్టు ఫైలు మీద సంతకం చేసింది మాది. కాబట్టి కేశవ్‌గారి మాటల్ని రికార్డుల నుండి తప్పనిసరిగా తొలగించాలి.

శ్రీ ఆర్. రవీంద్ర కుమార్ : అధ్యక్షా, అర్బన్ ల్యాండ్ సీలింగ్ రిపీల్‌కు సంబంధించి ఈ రోజు ఏదయితే తీర్మానం తీసుకుని వచ్చారో , గతంలో కూడా మేము సిపిఐ పార్టీగా అనేకమార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకుని వచ్చాము. పట్టణ ప్రాంతాల్లో నివశిస్తున్న పేదలకు సంబంధించి గుడిసెలకు సంబంధించి ఇళ్ల స్థలాల పంపిణీ గురించి గాని అనేకమార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకుని వచ్చాం. అదే విధంగా అనేకమార్లు భూపోరాటల ద్వారా అనేక కేంద్రాల్లో ప్రభుత్వ దృష్టికి తీసుకుని వచ్చి వాళ్లకు ఇళ్ల పట్టాలు ఇవ్వమని చెప్పి కూడా అనేకమార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకుని వచ్చాము. ఆ రోజున పేద వాళ్లకు సంబంధించిన ఈ సమస్య పరిష్కారం కాకుండానే, ఈ రోజు కొంత మంది పెద్ద వాళ్లని, ఉదాహరణకు మేము హఫీజ్‌పేటలో మా పార్టీ రాష్ట్ర శాఖ కార్యదర్శి ఆమరణ నిరాహార దీక్ష చేశారు. అక్కడ కొన్ని వందల ఎకరాలు బినామీ పేరుతో ఉండి, కొంత మంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు కూడా కొనుక్కొని అక్కడ పెద్ద పెద్ద అపార్టుమెంట్లు కట్టాలని ఆలోచనలో ఉన్నారు. వాటిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని పేద వాళ్లకు పంచి ఇవ్వాలని ప్రభుత్వ దృష్టికి తీసుకుని వచ్చారు. అలాంటి కార్యక్రమాలు ఏవీ చేయకుండా ఈ రోజు మరి ఈ తీర్మానంతో మరి కొంత మంది పెద్ద వాళ్లకు లాభం చేకూర్చాలనే ఆలోచనతో ఈ అర్బన్ ల్యాండ్ సీలింగ్ యాక్టులో కొద్దిగా మార్పు తీసుకుని వచ్చారు. ఇప్పటికీ కూడా మనందరికీ తెలుసు అధ్యక్షా. పట్టణ ప్రాంతాల్లో ప్రభుత్వ కార్యాలయాలు కట్టాలన్నా, హాస్పిటల్ కట్టాలన్నా, పాఠశాలలు, హాస్టళ్లు కట్టాలన్నా ప్రభుత్వ స్థలం దొరకడం లేదు. ఈ యాక్ట్ తీసుకుని రావడం వల్ల కొంత మంది పెద్ద వాళ్లకు లాభం కలిగే విధంగా ఉంది కాబట్టి, సిపిఐ పార్టీగా మేము కూడా వాకౌట్ చేస్తున్నాం.

(సిపిఐ పార్టీకి చెందిన గౌ.సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు)

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, తెలుగుదేశం పార్టీకి సంబంధించి కేశవ్ చెప్పిన దాంట్లో చట్టాలు గౌరవించిన వారికి నష్టం జరిగిపోతున్నది, చట్టాన్ని ధిక్కరించిన వారికి మేలు జరుగుతున్నదని అన్నారు. ఇటువంటి డెసిషన్స్ తీసుకునేటప్పుడు చట్టం ఫోర్స్‌లో ఉన్నప్పుడు కొంత మందికి అటు ఇటు ప్రయోజనం జరిగితే జరగవచ్చు. కాని వారి నాయకులు చంద్రబాబునాయుడుగారు ఇటీవల అనేక బహిరంగ సభల్లో మాట్లాడుతూ ఋణాలు తీసుకున్న వారెవ్వరూ తిరిగి కట్టొద్దని ఒక బాధ్యతాయుతమైన మాజీ ముఖ్యమంత్రిగా , తొమ్మిది సంవత్సరాలపాటు ముఖ్యమంత్రిగా చేసిన వ్యక్తి చెప్పడం శోచనీయం. అటువంటి పార్టీకి చెందిన సభ్యులు నేడు ఇలా మాట్లాడటం ఎంతో దురదృష్టకరం. నిన్న, మొన్న వాళ్ల నాయకులు చెపుతున్నారు పది పైసల వడ్డీకే ఋణాలిస్తాము తాము తిరిగి అధికారంలోకి వస్తే అని. బయట అందరూ నవ్వుతున్నారు. ఇది వారి పరిస్థితి అయితే, సిపిఐ, సిపిఐ(ఎం) పార్టీల విషయానికి వస్తే, గవర్నమెంట్ ఆలోచనకు అనేక పరిశీలనల తర్వాత అర్బన్ ల్యాండ్ సీలింగు చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం రిపీల్ చేసింది. దాన్ని అడాప్టు చేసుకోవడం వల్లనే మరింత భూమి మధ్యతరగతి ప్రజలకు అందుబాటులోకి వస్తుంది. ఈనాడు ఇళ్ల నిర్మాణం చాలా ఖరీదుతో కూడుకున్నది. భూమి ఖరీదు అయిపోయింది. ఇది మరింత అందుబాటులోకి రావాలంటే, ఈ చట్టాన్ని అడాప్టు చేసుకోవడం ద్వారానే మరింత అనుకూలంగా బీదలకు, మధ్య తరగతి ప్రజలకు అందుబాటులోకి వస్తుందనే భావన ప్రభుత్వానికి ఉంది. అంచేత ఇటువంటి చట్టాన్ని దేశంలో కేవలం ఈ ఒక్క

రాష్ట్రంలోనే అడాప్టు చేసుకోవడం లేదు. దేశంలోని అన్ని రాష్ట్రాలు అడాప్టు చేసుకుంటున్నాయి. నిన్ననే మహారాష్ట్ర అడాప్టు చేసుకున్నది. 2009లో వెస్ట్ బెంగాల్‌లో కూడా అడాప్టు చేసుకుంటామంటున్నారు. ఆ విధంగా వారొక కమిట్‌మెంట్ ఇచ్చారు. అంచేత ఇదేమి కొత్త కాదు. ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించినది మాత్రమే కాదు. ఇదే కాకుండా, ఇంకొక విషయాన్ని ఈ శాసనసభ ద్వారా పట్టణాలలో నివశిస్తున్న వారికి తెలియచేయాలనుకుంటున్నాను. తెలిసో తెలియకో గత సంవత్సరం 455, 456 జి.ఓ.లు ఇష్యూ చేసినపుడు రెగ్యులరైజేషన్ కోసం ఎవరైనా పెట్టుకోకుండా ఉండి ఉంటే, 10/6 తర్వాత ప్రభుత్వానికి దఖలు పడినటువంటి సర్‌ప్లస్ ల్యాండ్‌లో ఉన్న వాళ్లు కూడా భయపడవలసిన పని లేదు.

మ . 1 . 40

ప్రభుత్వం వారికి కూడా అనువుగా ఉండేవిధంగా స్కీము తెచ్చి , దానిని రెగ్యులరైజ్ చేసే ప్రయత్నం ప్రభుత్వ ఆలోచనలో ఉంది . దీనికి ఎవరూ భయపడాల్సిన అవసరం లేదు . దీనివలన పేదప్రజలకు మేలు జరుగుతుందని ప్రభుత్వం భావిస్తుంది కనుక యధాతథంగా ఎడాప్ట్ చేయడానికి ఆమోదించాలని కోరుతూ, టేకప్ చేయాలని మిమ్ములను విజ్ఞప్తి చేస్తున్నాను .

MR.SPEAKER: The question is:

"Whereas, the Urban Land (Ceiling & Regulation) Act, 1976 (Central Act 33 of 1976) has been in force in the State of Andhra Pradesh from 17.2.1976.

Whereas the said Act has been repealed by Central Government by the Urban Land (Ceiling & Regulation) Repeal Act, 1999 (Central Act 15 of 1999).

Whereas, the Urban Land (Ceiling & Regulation) Repeal Act, 1999 applied to the State of Andhra Pradesh from the date on which the Legislature of the State adopts this Act by passing of resolution under clause (2) of the Article 252 of the Constitution of India.

Now, therefore, this House hereby adopts the Urban Land (Ceiling & Regulation) Repeal Act, 1999 (Central Act 15 of 1999)."

(Pause)

The motion was adopted and the Resolution was passed.

## 2008-09 సంవత్సరానికి ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెటు) పై- చర్చ

| | | | |
|---|---|---|---|
| **అభ్యర్థన నెం. XI** | **(11)** | **-** | **రోడ్లు, భవనాలు, ఓడరేవులు** |
| **అభ్యర్థన నెం. XXXIII** | **(33)** | **-** | **భారీ, మధ్యతరహా నీటి పారుదల** |
| **అభ్యర్థన నెం. XXXIV** | **(34)** | **-** | **చిన్నతరహా నీటి పారుదల** |
| **అభ్యర్థన నెం. XXXV** | **(35)** | **-** | **ఇంధనం** |
| **అభ్యర్థన నెం. XXVII** | **(27)** | **-** | **వ్యవసాయం** |
| **అభ్యర్థన నెం. XXVIII** | **(28)** | **-** | **పశు సంవర్థనం, మత్స్యాగారం** |
| **అభ్యర్థన నెం. XXX** | **(30)** | **-** | **సహకారం** |
| **అభ్యర్థన నెం. XXXVIII** | **(38)** | **-** | **పౌరసరఫరాల నిర్వహణ** |
| **అభ్యర్థన నెం. XII** | **(12)** | **-** | **పాఠశాల విద్య** |

| | | | |
|---|---|---|---|
| అభ్యర్థన నెం. **XIII** | **(13)** | – | ఉన్నత విద్య |
| అభ్యర్థన నెం. **XIV** | **(14)** | – | సాంకేతిక విద్య |
| అభ్యర్థన నెం. **XV** | **(15)** | – | క్రీడలు, యువజన సేవలు |
| అభ్యర్థన నెం. **XVI** | **(16)** | – | వైద్యం, ఆరోగ్యం |
| అభ్యర్థన నెం. **XVII** | **(17)** | – | పురపాలక, పట్టణాభివృద్ధి |
| అభ్యర్థన నెం. **XXXI** | **(31)** | – | పంచాయితీరాజ్ |
| అభ్యర్థన నెం. **XXXII** | **(32)** | – | గ్రామీణాభివృద్ధి |
| అభ్యర్థన నెం. **V** | **(5)** | – | రెవిన్యూ, రిజిస్ట్రేషను, సహాయం |
| అభ్యర్థన నెం. **VI** | **(6)** | – | ఆబ్కారీ పాలన |
| అభ్యర్థన నెం. **VII** | **(7)** | – | వాణిజ్య పన్నుల నిర్వహణ |
| అభ్యర్థన నెం. **VIII** | **(8)** | – | రవాణా నిర్వహణ |
| అభ్యర్థన నెం. **X** | **(10)** | – | హోం పాలన |
| అభ్యర్థన నెం. **XX** | **(20 )** | – | కార్మిక, ఉపాధి కల్పన |
| అభ్యర్థన నెం. **XXVI** | **(26)** | – | దేవాదాయ సంస్థల నిర్వహణ |
| అభ్యర్థన నెం. **XXIX** | **(29)** | – | అడవులు, శాస్త్ర, సాంకేతిక విజ్ఞానం, పర్యావరణం |
| అభ్యర్థన నెం. **XXXVI** | **(36)** | – | పరిశ్రమలు, వాణిజ్యం |
| అభ్యర్థన నెం. **XXXVII** | **(37)** | – | పర్యాటక, కళలు, సంస్కృతి |
| అభ్యర్థన నెం. **XXXIX** | **(39)** | – | ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, కమ్యూనికేషన్లు |
| అభ్యర్థన నెం. **XL** | **(40)** | – | ప్రభుత్వరంగ సంస్థలు |
| అభ్యర్థన నెం. **1** | **(1)** | – | రాష్ట్ర శాసన మండలి |
| అభ్యర్థన నెం. **IX** | **(9)** | – | ద్రవ్య పాలన, ప్రణాళిక, సర్వేలు, గణాంకాలు |
| అభ్యర్థన నెం. **II** | **(2)** | – | గవర్నరు, మంత్రి మండలి |
| అభ్యర్థన నెం. **IV** | **(4)** | – | సాధారణ పరిపాలన, ఎన్నికలు |
| అభ్యర్థన నెం. **III** | **(3)** | – | న్యాయ పాలన |
| అభ్యర్థన నెం. **XIX** | **(19)** | – | సమాచార, పౌర సంబంధాలు |

(ఆమోదించబడినవి)

MR.SPEAKER: Now it is 1.30 p.m. We tried our best to bring in maximum demands for discussion.

The cut motion Nos.206 to 1309 are before the House. (అనుబంధము-3)

MR.SPEAKER: The question is:

"That the Government be granted a sum not exceeding Rupees 3,287 crores 16 lakhs 71 thousands under Demand No.11 - Roads, Buildings and Ports.

"That the Government be granted a sum not exceeding Rupees 19,285 crores 50 lakhs 66 thousands under Demand No.33-Major and Medium Irrigation.

"That the Government be granted a sum not exceeding Rupees 1,681 crores 49 lakhs 84 thousands under Demand No.34-Minor Irrigation.

"That the Government be granted a sum not exceeding Rupees 2,787 crores 22 lakhs 99 thousands under Demand No.35-Energy.

"That the Government be granted a sum not exceeding Rupees 2,106 crores 80 lakhs 14 thousands under Demand No.27-Agricutlrue.

"That the Government be granted sum not exceeding Rupees 829 crores 88 lakhs 72 thousands under Demand No.28-Animal Husbandry and Fisheries.

"That the Government be granted a sum not exceeding Rupees 358 crores 66 lakhs 8 thousands under Demand No.30-Cooperation.

"That the Government be granted a sum not exceeding Rupees 2,129 crores 2 lakhs 4 thousands under Demand No.38-Civil Supplies Administration.

"That the Government be granted a sum not exceeding Rupees 8,841 crores 23 lakhs 47 thousands under Demand No.12-School Education.

"That the Government be granted a sum not exceeding Rupees 1,605 crores 87 lakhs 25 thousands under Demand No.13-Higher Education.

"That the Government be granted a sum not exceeding Rupees 238 crores 54 lakhs 40 thousands under Demand No.14-Technical Education.

"That the Government be granted a sum not exceeding Rupees 152 crores 77 lakhs 13 thousands under Demand No.15-Sports and Youth Services.

"That the Government be granted a sum not exceeding Rupees 3,368 crores 94 lakhs 59 thousands under Demand No.16-Medical and Health.

"That the Government be granted a sum not exceeding Rupees 3,655 crores 1 lakh 19 thousands under Demand No.17-Municipal Administration and Urban Development.

"That the Government be granted a sum not exceeding Rupees 3,580 crores 45 lakhs 64 thousands under Demand No.31-Panchayat Raj.

"That the Government be granted a sum not exceeding Rupees 3,767 crores 93 lakhs 75 thousands under Demand No.32-Rural Development.

"That the Government be granted a sum not exceeding Rupees 1,319 crores 28 lakhs 48 thousands under Demand No.5-Revenue, Registration and Relief.

"That the Government be granted a sum not exceeding Rupees 223 crores 26 lakhs 65 thousands under Demand No.6-Excise Administration.

"That the Government be granted a sum not exceeding Rupees 292 crores 15 lakhs 64 thousands under Demand No.7-Commercial Taxes Administration.

"That the Government be granted a sum not exceeding Rupees 80 crores 54 lakhs 28 thousands under Demand No.8-Transport Administration.

"That the Government be granted a sum not exceeding Rupees 2,555 crores 49 lakhs 3 thousands under Demand No.10-Home Administration.

"That the Government be granted a sum not exceeding Rupees 370 crores 60 lakhs 3 thousands under Demand No.20-Labour and Employment.

"That the Government be granted a sum not exceeding Rupees 23 crores 94 lakhs 18 thousands under Demand No.26-Administration of Religious Endowments.

"That the Government be granted a sum not exceeding Rupees 372 crores 18 lakhs 76 thousands under Demand No.29-Forest, Science, Technology and Environment.

"That the Government be granted a sum not exceeding Rupees 644 crores 39 lakhs 82 thousands under Demand No.36-Industries and Commerce.

"That the Government be granted a sum not exceeding Rupees 112 crores 13 lakhs 79 thousands under Demand No.37-Tourism, Art and Culture.

"That the Government be granted a sum not exceeding Rupees 399 crores 51 lakhs 24 thousands under Demand No.39-Information Technology and Communications.

"That the Government be granted a sum not exceeding Rupees 11 crores 3 lakhs 90 thousands under Demand No.40-Public Enterprises.

"That the Government be granted a sum not exceeding Rupees 55 crores 4 lakhs 45 thousands under Demand No.1-State Legislature.

"That the Government be granted a sum not exceeding Rupees 7,881 crores 10 lakhs 82 thousands under Demand No.9-Fiscal Administration, Planning, Surveys and Statistics.

"That the Government be granted a sum not exceeding Rupees 11 crores 61 lakhs under Demand No.2-Governor and Council of Ministers.

"That the Government be granted a sum not exceeding Rupees 238 crores 74 lakhs 47 thousands under Demand No.4-General Administration and Elections.

"That the Government be granted a sum not exceeding Rupees 314 crores 4 lakhs 59 thousands under Demand No.3-Administration of Justice.

"That the Government be granted a sum not exceeding Rupees 120 crores 1 lakh 69 thousands under Demand No.19-Information and Public Relations."

(Pause)

The motions were adopted and the Demands were granted.

## 2007-2008 సంవత్సరానికి వ్యయ అనుబంధ అంచనాలు

SRI K.ROSAIAH: Speaker Sir, with your permission, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.7278,34,70,000/- for further expenditure in the year 2007-2008 as per the Heads of Demands shown in the Notice, dated 25th March, 2008."

MR.SPEAKER: Motion moved. The question is:

"That the Government be granted a sum not exceeding Rs.7278,34,70,000/- for further expenditure in the year 2007-2008 as per the Heads of Demands shown in the Notice, dated 25th March, 2008."

(Pause)

The motion was adopted and the Supplementary Estimates of expenditure for 2007-2008 were granted.

MR.SPEAKER: The House is adjourned to meet again at 8.30 a.m. tomorrow, the 28th March, 2008.

(The House adjourned at 1.48 p.m. to meet again at 8.30 a.m. on Friday, the 28th March, 2008)